పృథులగిరికి గరుడోత్సవ శోభ

మర్రిపూడి మండలంలోని పృథులగిరి నరసింహ నామస్మరణతో మార్మోగుతోంది. నాలుగు రోజులుగా శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రాత్రి హనుమంతోత్సవం నిర్వహించారు. ప్రధానమైన గరుడోత్సవం గురువారం జరగనుంది. దీనికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరుకానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను కూడా నడుపుతోంది.

7



విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న పృథులగిరి క్షేత్రం (ఇన్‌సెట్‌లో) ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహ స్వామి మూల విరాట్



ఒంగోలు రైల్వే స్టేషన్‌లో విద్యుదీకరణ పనులు చేస్తున్న సిబ్బంది

ఒంగోలు రైల్వేస్టేషన్‌కు అమృత్‌ఘడియలు!

- రూ.18 కోట్లతో శరవేగంగా పనులు
- మూడు నుంచి ఐదు ప్లాట్‌ఫాంలకు పెంపు
- రవాణా వ్యవస్థ కోసం మూడు అదనపు లైన్లు
- ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలు

7

దైవచింతన పేరుతో టోకరా

- 110 సవర్ల బంగారం, రూ.11.50 లక్షల నగదు కాజేసిన మహిళ
- పోలీసులకు ఫిర్యాదు

6

కొండపి మండలంలోని పెదకండ్లగుంట సర్పంచ్ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని 7వ వార్డు సభ్యుడు టి.చెంచయ్య ఇటీవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఈవోఆర్డీ, ఒంగోలు డీఎల్పీవోలు విచారించారు. నిధులు వ్యక్తిగత ఖాతాకు సర్పంచ్ జమ చేసుకోవడంతోపాటు, నిబంధనలకు విరుద్ధంగా రికార్డులు నిర్వహించారని తేల్చారు. దీంతో సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దుచేస్తూ ఉన్నతాధికారి ఉత్తర్వులు ఇచ్చారు.

సీఎస్‌పురం మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 3లక్షలు దుర్వినియోగం చేసినందుకు సర్పంచ్ షేక్ ఖాదర్‌బీ చెక్ పవర్‌ను రద్దు చేశారు. స్టాకు రిజిస్టర్ లేకుండా ఇన్‌వాయిస్ ద్వారా చెల్లించడం, ఎంబుక్ రికార్డు చేయకపోవడం తదితర ఆరోపణలపై విచారణ చేశారు. ఈవోపీఆర్డీకి చెక్‌పవర్ అప్పగిస్తూ జిల్లా కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి.



ఆ ప్రజాప్రతినిధులకు చెక్!

పంచాయతీల్లో ప్రక్షాళన

- గతంలో ఇష్టారీతిన నిధులను బొక్కేసిన వైనం
- ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న సర్పంచ్‌ల అక్రమాలు
- వారం వ్యవధిలో నలుగురి చెక్‌పవర్ తాత్కాలికంగా రద్దు
- నాలుగు చోట్లా మొత్తం రూ.52.64 లక్షలు స్వాహా చేసినట్లు విచారణల్లో వెల్లడి
- అనేక పంచాయతీలపై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు ఇష్టానుసారం నిధుల దోపిడీకి పాల్పడ్డారు. పంచాయతీ పాలకవర్గాలు వారి చేతుల్లోనే ఉండటంతో పనులు చేయకుండానే చేసినట్లు చూపి నిధులు స్వాహా చేశారు. ప్రధానంగా సర్పంచ్‌లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయా పనులపై ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో అధికారులు విచారణ చేస్తున్నారు. దీంతో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో బాధ్యులపై డీపీవో చర్యలు తీసుకుంటున్నారు.



ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అనేక గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు నిధులను బొక్కేశారు. నిబంధనలకు అనుగుణంగా పంచాయతీ తీర్మానాలు చేసి ఖర్చుచేయాల్సి ఉన్నా తమదే పెత్తనం అన్న రీతిలో వ్యవహరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాలో 90శాతానికిపైగా పంచాయతీ పాలకవర్గాలు ఆ పార్టీ సానుభూతిపరుల చేతుల్లోకే వెళ్లాయి. అప్పటి నుంచి నేటి వరకూ పంచాయతీల్లో పనులు చేయకుండా చేసినట్లుగా తప్పుడు రికార్డులు సృష్టించి నిధులు స్వాహా చేశారు. ఆయా పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు పంచాయతీల్లో అక్రమాలపై ఎక్కువగా ఫిర్యాదులు రావడంతో జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు ఆదేశాల

మిగతా 6వ పేజీలో

రెండు హాస్టళ్ల భవనాలకు రూ.12 కోట్లు

- మంత్రి స్వామి చొరవతో మంజూరు
- ఒంగోలు, ఎర్రగొండపాలెంలో నిర్మాణం



(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలో కాలేజీ బాలికల వసతి గృహాల నిర్మాణానికి రూ.12కోట్లు మంజూరయ్యాయి. ఒంగోలు, ఎర్రగొండపాలెంలలో ఒక్కో చోట రూ.6కోట్లు వెచ్చించి సొంత భవనాలు నిర్మించనున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చొరవతో జిల్లాకు ఈ నిధులు మంజూరయ్యాయి. రాష్ట్రం మొత్తం 25 వసతి గృహ భవనాల నిర్మాణాలకు నిధులు విడుదల కాగా అందులో రెండు జిల్లాకు వచ్చాయి. ఒంగోలులో పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో ఈ హాస్టల్ భవనాన్ని నిర్మించనున్నారు. ఎర్రగొండపాలెంలో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి దశాబ్దకాలం నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు మంత్రికి ప్రత్యేక విజ్ఞప్తి చేయడంతో ఆయన ఇక్కడ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆ మేరకు బుధవారం సాయంత్రం సచివాలయంలో మంత్రి స్వామిని కలిసి ఎరిక్షన్‌బాబు ధన్యవాదాలు తెలిపారు.

చెవిరెడ్డీ అవాస్తవాలు మానుకో

- ఎన్నికల కమిషన్ ఫిర్యాదు మేరకే కేసు నమోదు
- టీడీపీ ఎర్రగొండపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'ఎన్నికల అధికారిపై దౌర్జన్యం నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకే వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంలో అతను చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదు' అని టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో పుల్లలచెరువు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుండగా చెవిరెడ్డి వచ్చి ఓటమి భయంతో హడావుడి చేశారని తెలిపారు. ఆయన దౌర్జన్యానికి పాల్పడినందునే పోలీసులు కూడా గాలిలోకి కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల అధికారిగా ఉన్న మహిళపై దాడికి పాల్పడినందునే రాష్ట్ర ఎన్నికల సంఘం అప్పట్లోనే చెవిరెడ్డిపై కేసు పెట్టిందని తెలిపారు. నిజంగా రాష్ట్రప్రభుత్వం తప్పుడు కేసు పెట్టి ఇరికించాలనుకుంటే చెవిరెడ్డి ఎప్పుడో జైలులో ఉండేవారని వ్యాఖ్యానించారు. చేసిన తప్పునకు శిక్ష అనుభవించాల్సింది పోయి తప్పుడు ప్రచారాలు చేయడం చెవిరెడ్డి మానుకుంటే మంచిదని హెచ్చరించారు.



కలెక్టరేట్‌లోకి వెళ్తున్న వైసీపీ నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లారు!

- గేట్లు వేసినా నెట్టుకొని వెళ్లిన వైసీపీ నాయకులు
- అదుపు చేయలేకపోయిన పోలీసులు
- స్వల్ప ఉద్రిక్తత
- లోపల అడ్డుకొని కొద్దిమందికే వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతి

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిపాలన భవన్(కలెక్టరేట్)కు రెండు గేట్లు మూసివేసినా వైసీపీ నాయకులు, కార్యకర్తలు దూసుకొని లోపలికి వెళ్లారు. ఊహించని ఈ ఘటనతో పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. యువత పోరు పేరుతో వైసీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మునిసిపల్ పాఠశాల నుంచి నెల్లూరు బస్టాండు మీదుగా చర్చిసెంటర్, అక్కడి నుంచి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అయితే పోలీసులు ముందుగానే బయటి నుంచి కలెక్టరేట్‌లోకి వెళ్లే రెండు గేట్లను మూసివేశారు. వాటి వద్ద పోలీసులు తక్కువ మంది ఉన్నారు. దీంతో ఒక్కసారిగా గేట్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలు తోసివేసి లోపలికి వెళ్లారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినా

మిగతా 6వ పేజీలో



విద్యుత్ దీపాల వెలుగులో శింగరకొండ

శింగరకొండకు తిరునాళ్ల వెలుగులు

- వైభవంగా ధ్వజారోహణం
- 108 మంది విద్యార్థులతో వేద పఠనం
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి రవికుమార్
- రేపు ప్రధాన తిరునాళ్ల
- భారీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు

మిగతా 7వ పేజీలో

కనిగిరిలో తగ్గని కాపీయింగ్ జోరు

- ఒకే రోజు 8మంది డీబార్
- ఇన్విజిలేటర్లు రిలీవ్
- ఆ సెంటర్ల అధికారులకు నోటీసులు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో కాపీయింగ్ జోరు తగ్గలేదు. బుధవారం ఒకేరోజు మూడు కేంద్రాల్లో ఎనిమిది మంది విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారంటే అక్కడ పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 'జోరుగా కాపీయింగ్' శీర్షికన కనిగిరిలో ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో జరుగుతున్న వ్యవహారంపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించి ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర కార్యాలయం నుంచి కోఆర్డినేటర్ అక్బర్ ఆలీఖాన్ బుధవారం కనిగిరిలోని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కనిగిరిలోని ఏపీ మోడల్ స్కూలు పరీక్షా కేంద్రంలో కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఐదుగురిని, సెయింట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు కేంద్రంలో ఇద్దరిని, కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకరిని పట్టుకుని రాష్ట్ర కోఆర్డినేటర్ అక్బర్ ఆలీఖాన్ డీబార్ చేశారు. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడుతూ పట్టుబడ్డ పరీక్ష హాలులో ఇన్విజిలేటర్లుగా పనిచేస్తున్న టీచర్లందరినీ పరీక్షల విధుల నుంచి సస్పెండ్ చేశారు.

పలువురికి తాఖీదులు

కనిగిరిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో ఎనిమిది మంది విద్యార్థులు డీబార్ కావడం జిల్లాలో సంచలనం సృష్టించింది. రాష్ట్ర అధికారి పట్టుకోవడం, ఇక్కడి అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం పరీక్షల నిర్వహణలో డొల్లతనాన్ని ఎత్తిచూపింది. ఈ మూడు పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్‌లు, పర్యవేక్షక అధికారులందరికీ సంజాయిషీ నోటీసులు జారీ చేస్తున్నట్లు డీఈవో కిరణ్‌కుమార్ తెలిపారు. కనిగిరిలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో మూడింటిలో విద్యార్థులు డీబార్ అయ్యారు. గణితం, హిస్టరీ పరీక్షకు 663 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. గణితంలో 1,927 మందికి 1,319 మంది, హిస్టరీలో 235 మందికి 180 మంది, అకౌంటెన్సీ పరీక్షకు ఒక్కరు హాజరయ్యారని కిరణ్‌కుమార్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 21, ఒంగోలు, మార్కాపురం ఉప విద్యాధికారులు ఐదేసి కేంద్రాలను సందర్శించారు.

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- సమస్యాత్మక కేంద్రాలపై నిఘా
- సీసీ కెమెరాలు ఏర్పాటు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 17 నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్షా కేంద్రాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. జిల్లాలో 183 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిల్లో ఆరు సున్నితమైన, సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. వాటిలో బేస్తవారపేట మండలం పిటికాయగుళ్ల, పెద్దారవీడు మండలం వైడిపాడు, అర్ధవీడు మండలం మాచవరం, రాచర్ల, సీఎస్‌పురం జడ్పీ హైస్కూళ్లు, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని

మిగతా 6వ పేజీలో

ఉసురు తీసిన ఈత సరదా

- సాగర్ కాలువలోకి దిగి జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థుల మృతి
- నరసరావుపేటలో ఘటన

6

ఆ ప్రజాప్రతి'నిధులకు చెక్'!

(5వ పేజీ తరువాయి)

మేరకు విచారణ చేయడంతో నిధులు నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు చేసినట్లు తేలింది.

నిబంధనలకు విరుద్ధంగా..

నాలుగు పంచాయతీల్లో సుమారు రూ.52.64లక్షల నిధులను అక్రమంగా ఖర్చుచేయడంతో ఆయా సర్పంచ్‌ల చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దుచేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీచేశారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలకు వచ్చే సాధారణ నిధులను కూడా ఇష్టారీతిన ఖర్చుచేశారు. ఏదైనా పంచాయతీల్లో పనులు చేయాలంటే పాలకవర్గ సమావేశంలో చర్చించి తీర్మానం చేయాలి. కానీ అందుకు భిన్నంగా ఆయా పంచాయతీల్లో నిధులను వాడేసుకున్నారు. సీఎస్‌పురం మండలం కోవిలంపాడు పంచాయతీలో రూ.4.80లక్షలు, హనుమంతునిపాడు మండలం లింగంగుంటలో రూ.5.14లక్షలు, కొండపి మండలం పెద్దకండ్లగుంటలో రూ.31.45 లక్షలు, పామూరు మండలం మోపాడు పంచాయతీలో రూ.11.27లక్షల నిధులు దుర్వినియోగమయ్యాయి.

సమగ్ర విచారణకు ఆదేశం

నిధుల దుర్వినియోగం ఆరోపణలు నిజమని ప్రాథమికంగా వెల్లడవుతుండటంతో ఆయా పంచాయతీ సర్పంచ్‌ల చెక్‌పవర్‌ను తాత్కాలికంగా రద్దుచేశారు. అక్కడ ఈవోఆర్‌డీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జాయింట్ సిగ్నేచర్‌తో అవసరమైతే పంచాయతీ నిధులు వినియోగించుకునే విధంగా జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీచేశారు. ఆయా పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇచ్చారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే సర్పంచ్‌లకు ఉద్వాసన పలికే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలా జిల్లాలోని పలు పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై నిత్యం జిల్లా అధికారులకు అర్జీలు అందుతునే ఉన్నాయి. ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్‌సెల్‌లో కూడా పలు పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది.

సింగరాయకొండలోనూ అదే పరిస్థితి

సింగరాయకొండ గ్రామపంచాయతీలో గత రెండేళ్ల నుంచి సర్పంచ్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాటిపై విచారణ జరిపారు. నిధుల దుర్వినియోగం వాస్తవమే అని తేలింది. అయినా ప్రతిరోజు ఏదో ఒక ఆరోపణ పంచాయతీపై వస్తూనే ఉంది. ఇటీవల ప్రైవేటు వ్యక్తుల ద్వారా ఇంటి పన్నులు వసూలు చేయిస్తున్నారన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయంలో పంచాయతీలకు నిధులు అంతంతమాత్రంగానే రాగా వచ్చిన వాటిని కూడా ఆ పార్టీ సానుభూతిపరులు అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని బొక్కేశారనే విమర్శలున్నాయి. ఆయా పంచాయతీల్లో జరిగిన అవినీతి, అక్రమాలను వెలికితీసి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజానీకం కోరుతున్నారు.

పామూరు మండలం మోపాడు పంచాయతీకి చెందిన రూ.2.82లక్షలను సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. పంచాయతీ కార్యదర్శి సంతకాలు లేకుండానే మోటార్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేసినట్లు చూపి ఆ మొత్తాన్ని సర్పంచ్ స్వాహా చేసినట్లు అధికారుల విచారణలో తేలింది. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద చేపట్టిన పనులకు సంబంధించిన రూ.9లక్షల బిల్లులు కూడా వైసీపీ హయాంలో వచ్చాయి. వాటిని పనులు చేసిన దేవరపు మాల్యాద్రికి చెల్లించకుండా అక్రమంగా డ్రా చేసుకున్నట్లు సర్పంచ్‌పై ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో విచారణ చేసి చెక్‌పవర్‌ను రద్దుచేశారు.

హనుమంతునిపాడు మండలం లింగంగుంట్ల గ్రామ సర్పంచ్ రూ.5లక్షల మేర నిధులు దుర్వినియోగం చేసినట్లు అభియోగాలు వచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వంలో పనులు చేయకుండానే నిధులు గోల్‌మాల్ చేశారని ఆ గ్రామానికి చెందిన వారు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన అధికారులు సర్పంచ్ చెక్‌పవర్ రద్దు చేశారు. సమగ్ర విచారణకు ఎంపీడీవోను ఆదేశించారు.

కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లారు!

(5వ పేజీ తరువాయి)

ప్రయోజనం లేకుండాపోయింది. వెంటనే టూటౌన్, వన్‌టౌన్ సీఐలు వచ్చి ప్రకాశం భవన్ లోపల వారందరినీ అడ్డుకున్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, వైపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌తోపాటు మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలకు మాత్రమే కలెక్టర్‌ను కలిసేందుకు అవకాశం కల్పించారు. మిగిలిన వారందరినీ బయటకు పంపి రెండు ప్రధాన గేట్లను మూసివేశారు. కాగా ఒక దశలో కలెక్టరేట్ వద్ద స్వల్ప ఉద్రిక్తత నెలకొంది.

పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(5వ పేజీ తరువాయి)

కేంద్రాలు ఉన్నాయి. ఇంటర్ పరీక్షల తరహాలోనే ఈ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని ఒంగోలులోని డీఈవో కార్యాలయం, విజయవాడలోని పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. ఈ రెండు చోట్ల నుంచి అధికారులు పరీక్ష జరుగుతున్న తీరును నేరుగా సమీక్షించవచ్చు. అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, అధికారుల బృందాలు ఈ కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు.

ప్రతి రైతూ.. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. శ్రీనివాసరావు కోరారు. మండలంలోని బొట్లగూడూరు, కంభాలదిన్నె గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఈ పంట నమోదు, వ్యవసాయ యాంత్రీకరణ, పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యత గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం బొట్లగూడూరు గ్రామ రైతు చుంచు మాల్యాద్రి కంది పంటలో పంట కోత ప్రయోగాన్ని తనిఖీ చేసి దిగుబడి వివరాలు నమోదు చేశారు. కరువు ప్రాంతమైన పామూరు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ఆదుకోవాలని టీడీపీ విభిన్న ప్రతిభావంతుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి డీఏవో దృష్టికి తెచ్చారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రబీ 2024 - 25 సీజన్‌లో పంట నమోదు చేసిన రైతు జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 15 తేదీ లోపు అర్జీలు ఇవ్వాలని తెలిపారు.

నరసరావుపేటలో ఈతకెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

కురిచేడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఈత సరదా ఇద్దరి ప్రాణాలు తీసింది. రెండు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఈ ఘటన పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో బుధవారం చోటుచేసుకుంది. కురిచేడు మండలం పడమర వీరాయపాలెం గ్రామానికి చెందిన బొరిగొర్ల ఏడుకొండలు కుమారుడు వెంకట గోపి (22) నరసరావుపేటలోని ఎన్ఈసీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 3వ సంవత్సరం చదువుతున్నాడు. రాచర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన చెన్నపాలెం తేజ్ కుమార్ (19) ఏఎం రెడ్డి కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్నాడు. బుధవారం ఇద్దరూ పెట్టూరివారిపాలెం వద్ద ఉన్న చిలకలూరిపేట మేజర్ కాలువలో ఈతకు వెళ్లి గల్లంతయ్యారు. కాలువ కట్టమీద ఉన్న బట్టలను బట్టి కాలువలో ఎవరో గల్లంతు అయ్యారని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పోలీసులు ఈతగాళ్లను పిలిపించి గాలించగా ఇద్దరు విద్యార్థుల మృతదేహాలు లభ్యమయ్యాయి. కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విద్యార్థుల మృతితో వారి కుటుంబాలు తల్లడిల్లుతున్నాయి. ఇరువురి కుటుంబ సభ్యులు బుధవారం రాత్రికి నరసరావుపేటకు వెళ్లారు.

దైవచింతన పేరుతో టోకరా

● 110 సవర్ల బంగారం, రూ.11.50 లక్షల నగదు కాజేసిన మహిళ

మద్దిపాడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): దైవచింతన పేరుతో భారీగా చీటింగ్ జరిగిన సంఘటన బుధవారం మద్దిపాడులో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. మద్దిపాడుకు చెందిన పురాలశెట్టి ఆంజనేయులు గ్రామంలో సిటీకేబుల్ నిర్వహిస్తుంటారు. ఆయన ఇంట్లో శుద్దపల్లి రాజేశ్వరి అనే మహిళ గత రెండేళ్ల నుంచి అద్దెకు ఉంటుంది. ఈక్రమంలో ఆంజనేయులు భార్య లక్ష్మితో రాజేశ్వరి సన్నిహితంగా మెలుగుతోంది. తనకు సుమిత్ర అనే దైవాంశసంభూతిరాలితో పరిచయం ఉన్నట్లు లక్ష్మికి మాయమాటలు చెప్పింది. ఇంట్లో బంగారం ఉంటే అశుభం కలుగుతుందని చెప్పి లక్ష్మి వద్దనున్న 110 సవర్ల బంగారాన్ని రాజేశ్వరి తీసుకుని పలుబ్యాంకుల్లో రూ.35లక్షలకు తాకట్టుపెట్టింది. ఈ బంగారం విలువ సుమారుగా రూ.కోటి ఉంటుంది. దీనితోపాటుటు ఆమె వద్ద ఉన్న రూ.11.50 లక్షలను తీసుకుని రాజేశ్వరి తన ఇంట్లో దాచుకుంది. ఈ విషయం తెలిసిన ఆంజనేయులు తన భార్య వద్ద తీసుకున్న డబ్బులు, నగదు ఇవ్వాలని రాజేశ్వరిని కోరగా ఆమె నిర్లక్ష్యంగా సమాధానం చెప్పింది. దీంతో ఆంజనేయులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

స్కూలు కాంప్లెక్స్ పేరుతో టీచర్లపై జులుం

● మూడుసార్లు హాజరుకు ఆదేశం

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): స్కూలు కాంప్లెక్స్ సమావేశాల పేరుతో విద్యాశాఖ ఉన్నతాధికారులు టీచర్లపై జులుం ప్రదర్శిస్తున్నారు. ఇతర విధుల్లో ఉన్న ఉపాధ్యాయులను కూడా ఆ సమావేశాలకు హాజరు కావాల్సిందేనని ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆదేశాలు జారీచేశారు. కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యే టీచర్లు మూడుసార్లు ఆన్‌లైన్‌లో హాజరు నమోదు చేయాల్సిందేనని హుకుం జారీ చేయడంతో అందరూ ఆందోళన చెందుతున్నారు. బుధవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షల సెట్-1 ప్రశ్నపత్రాలు వచ్చాయి. వాటిని పోలీస్ స్టేషన్లలో భద్రపర్చిన అనంతరం అదే మండలంలో అయితే స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరు కావాల్సిందేనని డైరెక్టర్ హెచ్‌ఎంలు, టీచర్లను ఆదేశించారు. ఇతర మండలాల్లో కేంద్రాలకు నియమితులైన వారికి మాత్రం మినహాయింపు ఇచ్చారు. కొందరు టీచర్లు, ఇంటర్ రెగ్యులర్, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా నియమితులయ్యారు. వీరిని కూడా ఉదయం పరీక్షలు నిర్వహించి మధ్యాహ్నం స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాల్సిందేనని ఆదేశాలు రావడంతో ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. స్కూల్ కాంప్లెక్స్‌కు హాజరయ్యే ఉపాధ్యాయులు మూడుసార్లు ఆన్‌లైన్‌లో హాజరు నమోదుపైనా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు పాఠశాలలో మొదటి హాజరు నమోదు చేయాలి. తర్వాత స్కూలు కాంప్లెక్స్‌కు వెళ్లి అక్కడ 12.30 నుంచి 1.30లోపు, సాయంత్రం ఐదు గంటలకు సమావేశం ముగిసిన అనంతరం 5 నుంచి 6గంటల లోపు మళ్లీ హాజరు నమోదు చేయాలని ఆదేశాలు ఇవ్వడంపై టీచర్లు ఆందోళన వ్యక్తంచేశారు.

వారు అనుకున్నవారే.. అర్హులు!

● గందరగోళంగా జిల్లా మహిళా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక
● వెలుగు అధికారుల పెత్తనంపై మండల సమాఖ్య మహిళల నిరసన
● కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అంటూ ప్రకటించిన వైనం

ఒంగోలు నగరం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): జిల్లా మహిళా సమాఖ్య ఎన్నికలు వెలుగు అధికారుల బెదిరింపులపర్వం మధ్య బుధవారం ఒంగోలులోని వెలుగు టీటీడీసీ భవనంలో జరిగాయి. వారు అనుకున్న వారినే.. తమ చెప్పుచేతల్లో ఉండే మహిళలనే జిల్లా మహిళా సమాఖ్య ఎన్నికల్లో ఎన్నిక అయ్యేలా చక్రం తిప్పారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్ష పదవికి ఎన్నిక పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో జరపాల్సిన ఆ శాఖ అధికారులు తాము అనుకున్న వారినే ఎన్నుకునేలా చేశారు. రాచర్ల ఏపీఎం రమేష్‌బాబు ఎన్నికల అధికారిగా, లీగల్ కోఆర్డినేటర్‌గా వెంకటసుబ్బయ్య చక్రం తిప్పారు. సమాఖ్య జిల్లా అధ్యక్షురాలిగా పోటీ చేసేందుకు కొనకనమిట్ల, వెలిగండ్ల, పొదిలి, కంభం, పొన్నలూరు తదితర మండలాలకు చెందిన మహిళా సమాఖ్య అధ్యక్షులు పోటీకి సిద్ధంగా కాగా పోటీ చేసేందుకు వీలు లేదంటూ ఆయన హుకుం జారీ చేశారు. ఒక్క టంగుటూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవిత మాత్రమే జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలంటూ బెదిరించే ధోరణితో వ్యవహరించారు. అయితే ఈ ఎన్నికల్లో పాల్గొనేందుకు జిల్లాలోని 38 మండలాల సమాఖ్య అధ్యక్షులు సమావేశానికి హాజరయ్యారు. వీరిలో కొందరు పోటీ చేసేందుకు సిద్ధమవగా వారికి అర్హత లేదంటూ పలు కారణాలు చూపుతూ వెనక్కి పంపించేశారు. దీంతో కొంతమంది అధికారుల తీరును నిరశిస్తూ ప్రశ్నల పరంపర కొనసాగించారు. దీంతో ఎన్నికల ప్రక్రియలో కొంత సేపు గందరగోళం ఏర్పడింది. మహిళలు ఎంతకూ శాంతించకపోవటంతో ఎట్టకేలకు వరకు ఎన్నికలు జరపాల్సి వచ్చింది. టంగుటూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు కవితకు 21 ఓట్లు, కంభం మండల సమాఖ్య అధ్యక్షురాలికి 16 ఓట్లు వచ్చాయి. చివరకు కవిత ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఇంకా పలువురు పోటీకి ఆసక్తి చూపినా ఏవో కారణాలు చూపుతూ అవకాశం ఇవ్వలేదు. వెలుగు అధికారుల వైఖరితో ఎక్కువ మంది ఎన్నికల ప్రక్రియను బహిష్కరించి బయటకు వెళ్లిపోయారు. జిల్లా సమాఖ్య అధ్యక్షురాలి ఎన్నికల అనంతరం మెజార్టీ ఓటర్లు వెళ్లి పోగా ఉన్న కొద్దిమందితో కమిటీని ఎన్నుకుని ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగినట్లుగా అధికారులు ప్రకటించారు. ఇంతా జరుగుతున్నా ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ ఆ వైపు కన్నెత్తి చూడక పోవటం విమర్శలకు తావిస్తోంది. మొత్తం మీదు వెలుగు అదికారులు చివరకు నూతన కమిటీని తాము అనుకున్న వారినే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించటం పట్ల పొదుపు సంఘాల మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



జిల్లా మహిళా సమాఖ్య నూతన కమిటీ

కేజీబీవీ పాఠశాలకు రూ.2.15 కోట్లు మంజూరు

ముండ్లమూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి అదనపు గదులతో పాటు విద్యార్థులు నిద్రించటానికి హాల్ కోసం సర్వశిక్షా అబియాన్ నిధుల నుంచి రూ. 2.15 కోట్లు నిధులు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలిచిన వెంటనే పనులు ప్రారంభిస్తారు. నిధులు మంజూరు చేయించిన టీడీపీదర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి కేజీబీవీ ప్రత్యేక అధికారి ఆవుల సునీత కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచండి

అద్దంకిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు తరగతుల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి చర్యలు తీసుకోవాలని చీరాల డివిజన్ డిప్యూటీ ఈవో డి.గంగాధరరావు సూచించారు. బుధవారం శంఖవరప్పాడు జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి విద్యార్థుల పురోగతిని, ఉపాధ్యాయుల సన్నద్ధత వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్, ధర్మవరం, బొమ్మనంపాడు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంలు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి లక్ష్యాలపై నివేదికలు స్పష్టంగా ఉండాలి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా



ఒంగోలు (రూరల్), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, లక్ష్యాలకు సంబంధించిన అంశాలతో నివేదికలు రూపొందించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు నుంచి పలు శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. ఈ నెల 24, 25 తేదీల్లో జిల్లా కలెక్టర్‌లతో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికారులు నివేదకలు తయారు చేయాలన్నారు. అలాగే ఈ నెల 17వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉన్నందున పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అనంతరం పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, సీపీవో డి.వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, డీఎంహెచ్‌వో టి.వెంకటేశ్వర్లు, డీసీహెచ్‌ఎస్ సూరిబాబు, డీపీవో వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అసమర్థ పాలన వల్లే ట్రూఅప్ చార్జీల భారం

● అసెంబ్లీలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ధ్వజం



గిద్దలూరు టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం అసెంబ్లీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన విద్యుత్ సంస్కరణలపై ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడారు. గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని నష్టాల బాట పట్టించారని, సాంప్రదాయ విద్యుత్‌ను ప్రోత్సహించకుండా థర్మల్ విద్యుత్‌ను కొనుగోలు చేసి ట్రుఅప్ చార్జీల పేరుతో రూ.15వేల కోట్లు డిస్కంల మీద అదనంగా మరో రూ.9వేల కోట్ల ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపాడని ఆయన ఆరోపించారు. గడిచిన ఐదేళ్ల పాలనలో జగన్‌మోహన్‌రెడ్డి 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై ఆర్థిక భారం మోపాడని ఆరోపించారు. రైతుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి వారికి వెన్నుపోటు పొడిచాడని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ప్రజలపై ఎటువంటి విద్యుత్ చార్జీల భారం మోపలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలపై ఎటువంటి ఆర్థిక ఇబ్బందులున్నా ఎస్సీ, ఎస్టీలకు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ అందించే విధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీకారం చుట్టారని ఆయన అన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్, మిగులు విద్యుత్ లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గ్రామస్థాయిలో లైన్‌మెన్ల కొరతను భర్తీ చేయాలని సభాపతి దృష్టికి తీసుకువచ్చారు. గ్రీన్ ఎనర్జీ సోలార్ ద్వారా మిగులు విద్యుత్ సాధ్యమవుతుందని సూచించారు.

క్లస్టర్ విధానాన్ని పునఃపరిశీలించాలి

● కలెక్టర్‌కు వీఆర్వోల సంఘం విజ్ఞప్తి



కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న వీఆర్వోల సంఘం నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సచివాలయాలను క్లస్టర్లుగా మార్చడం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, అందువల్ల ఈ విధానాన్ని పునః పరిశీలన చేయాలని వీఆర్వోల సంఘం నాయకులు కోరారు. బుధవారం ఒంగోలులో కలెక్టర్ తమీమ్ అన్సారియాను సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వైసీ.రంగయ్య, ఏసీ.ఆదిరెడ్డిల ఆధ్వర్యంలో వీఆర్వోలు కలిసి తమ సమస్యలను వివరించారు. ఒక రెవెన్యూ గ్రామంలో ఉన్న సచివాలయాన్ని, మరొక రెవెన్యూ గ్రామంలో ఉన్న సచివాలయాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఒక సచివాలయం నుంచి మరో సచివాలయానికి 6నుంచి 8 కిలోమీటర్లు ఉండగా, ఏజెన్సీ ప్రాంతాల్లో 10నుంచి 15 కిలో మీటర్లు ఉంటుందన్నారు. ఈ క్లస్టర్ విధానం చేసేటప్పుడు రెవెన్యూశాఖ అధికారులను పరిగణలోకి తీసుకోకుండా జీఎస్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్ మండలాల్లో ఏపీడీవోలు, అర్బన్, మునిసిపాలిటీల్లో కమిషనర్ల ద్వారా ఏపీ పోర్టర్‌లో ఈ-క్లస్టర్ మ్యాపింగ్ చేశారన్నారు. ఈవిధానం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయని, అందువల్ల క్లస్టర్ విధానంపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణను కూడా కలిసి క్లస్టర్ సమస్యను వివరించారు. కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

సముద్ర తాబేళ్లను సంరక్షించుకోవాలి

● అటవీశాఖ జిల్లా అధికారి వినోద్‌కుమార్



తాబేళ్లను సముద్రంలోకి విడిచిపెడుతున్న అటవీశాఖ అధికారి వినోద్‌కుమార్

నాగులుప్పలపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): సముద్రంలోని సకల జీవరాసులకు ఆక్సిజన్‌ను అందిం చేందుకు దోహదపడే సముద్ర తాబేళ్లను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అటవీశాఖ జిల్లా అధికారి కె.వినోద్‌కుమార్ పేర్కొన్నారు. తీర ప్రాంత గ్రామమైన చిన్నంగారి పట్టపుపాలెంలో ఏపీ అటవీశాఖ, ట్రీఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న తాబేళ్ల సంరక్షణ కేంద్రంలోని 66 తాబేళ్ల పిల్లలను బుధవారం ఆయన సురక్షతంగా సముద్రంలోకి వదిలారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ చిన్నంగారిపట్టపుపాలెంలోని సముద్ర తాబేళ్ల రక్షక దళ సభ్యులు 32 తల్లి తాబేళ్లను సంరక్షించి 3,705 గుడ్లు సేకరించి పొదిగించినట్లు చెప్పారు. వాటిలో తల్లి తాబేలు నుంచి జన్మించిన 66 తాబేళ్ల పిల్లలను వదలడం ద్వారా సముద్రం ఉనికి మెరుగుపడుతుందని పేర్కొన్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు సహకరించాలని, సముద్ర తాబేళ్ల సమాచారం రక్షక దళ సభ్యులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త శవనం చంద్ర, ఎఫ్ఆర్‌వో బి.నరసింహారావు, ఎఫ్‌బీవో మహమ్మద్‌బాషా, కె.మోహనరావు, శశియాదవ్, దళ సభ్యులు అర్జునరావు, చిట్టిబాబు, గ్రామ కాపులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

● టీడీపీ మండల అధ్యక్షుడు మనోజ్‌కుమార్



కనపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మనోజ్‌కుమార్

నాగులుప్పలపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కనపర్తిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్‌కుమార్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అన్నారు. అందులో భాగంగానే రైతుల పండించిన పంటలు అమ్ముకొనేందుకు వీలుగా మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. గత వైసీపీ హయాంలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల పంట ఉత్పత్తులు కొనుగోలు చేసి నెలల తరబడి నగదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారన్నారు. కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తుందని చెప్పారు. ఏవో వెంకట్రావు మాట్లాడుతూ ఈ-పంటలో నమోదు చేసుకొన్న రైతులు ఒక ఎకరానికి గరిష్ఠంగా 29 క్వింటాలు కొనుగోలు కేంద్రం ద్వారా అమ్ముకోవచ్చని తెలిపారు. సాధారణ రకం క్వింటాకు రూ.2,300, ఫైన్ రకం రూ.2,320 చొప్పున మద్దతు ధర అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ టుబాకో గ్రోయర్ కోఆపరేటివ్ సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ బి.శ్రీనివాసరావు, సొసైటీ ఇన్‌చార్జ్ హరినాథ్‌బాబు, ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు, కనపర్తి ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ఈదర వెంకటలక్ష్మారావు, నడిపినేని శేషగిరి, వెంకట్రావు పాల్గొన్నారు.

ఒంగోలు రైల్వేస్టేషన్‌కు 'అమృత్' ఘడియలు!

రూ.18 కోట్లతో శరవేగంగా పనులు

- మూడు నుంచి ఐదు ప్లాట్‌ఫారమ్‌లకు పెంపు
- రవాణా వ్యవస్థ కోసం మూడు అదనపు లైన్లు
- ప్రయాణికుల కోసం అధునాతన సౌకర్యాలు



ఒంగోలు రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టింది. అమృత్ రైల్వే స్టేషన్‌ల ఎంపికలో ఒంగోలుకు స్థానం దక్కింది. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఒంగోలు రైల్వేస్టేషన్ ఆధునిక హంగులు అద్దుకుంటోంది. అదనపు ప్లాట్‌ఫాంలు దక్కాయి. రవాణా వ్యవస్థ కోసం అదనపు రైల్వేలైన్లతో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రూ.18 కోట్ల వ్యయంతో డిసెంబరు నుంచి మొదలైన పనులు జూన్ నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు రైల్వేస్టేషన్‌లో మూడు ప్లాట్‌ఫాంలు మాత్రమే ఉన్నాయి. ఇటీవల చేపట్టిన పనుల్లో భాగంగా 4, 5 ప్లాట్‌ఫాంలు నిర్మించారు. సరకు రవాణ కోసం రెండు లైన్లు ఉండగా, తాజాగా మరో ప్లాట్‌ఫాం, రవాణ ఉత్పత్తుల నిల్వ కోసం గిడ్డంగులు నిర్మిస్తున్నారు.

ఆధునిక హంగులు..

రైల్వే అభివృద్ధిలో భాగంగా భారత రైల్వే శాఖ ఈ ఏడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌లో రైల్వే రంగానికి పెద్దపీట వేసింది. దేశ వ్యాప్తంగా 56 రైల్వేస్టేషన్‌లను అమృత్ భారత్ పథకం కింద ఎంపిక చేసింది. అందులో ఒంగోలు రైల్వేస్టేషన్‌కు స్థానం లభించింది. ఆధునిక ప్లాట్‌ఫాం, ఏసీ వెయిటింగ్ హాల్, మొదలు నుంచి చివరి వరకు స్టేషన్ బిల్డింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అధునిక తరహాలో పార్కింగ్ సౌకర్యంతోపాటు, క్యాంటిన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ తరహా స్టేషన్‌లు ప్రయాగ, అయోధ్య, షిరిడీ ప్రాంతాల్లో ఈ పథకం కింద అభివృద్ధి చేశారు. అదే తరహాలో ఒంగోలు రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.

- ఒంగోలు, కార్పొరేషన్, (ఆంధ్రజ్యోతి)



శరవేగంగా సాగుతున్న పనులు



4, 5 ప్లాట్‌ఫాంపై కొత్తగా వేసిన షెడ్

13 జిల్లాల్లో అగ్నివీర్ నియామకాలకు నోటిఫికేషన్

గుంటూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): 2025-26 సంవత్సరానికి 13 జిల్లాల్లో అగ్నివీర్ నియామకాలకు నోటిఫికేషన్ వెలువడిందని ఆర్మీ రిక్రూటింగ్ గుంటూరు బ్రాంచ్ కార్యాలయం డైరెక్టర్ కల్నల్ పునీత్‌కుమార్ తెలిపారు. గుంటూరు, కర్నూలు, నెల్లూరు, అనంతపురం, కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఆసక్తిగల అభ్యర్థులు అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, కార్యాలయ సహాయకులు/స్టోర్ కీపర్ టెక్నికల్, వృత్తి నిపుణుల పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జేవోఐఎన్‌ఐఎన్‌డీఐఎన్‌ఏఆర్‌ఎంవై.ఎన్‌ఐసీ.ఐఎన్ వెబ్‌సైట్‌లో ఏప్రిల్ 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక అభ్యర్థి రెండు వేర్వేరు అగ్నివీర్ విభాగాలకు దరఖాస్తు చేసుకోవచ్చని.. ఆన్‌లైన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సీఈఈ) తొలిసారిగా తెలుగు సహా 13 వేర్వేరు భాషల్లో జరుగుతుందని వెల్లడించారు. అన్ని కేటగిరీలకు ఎన్‌సీసీ ఏ, బీ, సీ సర్టిఫికెట్ కలిగిన, ప్రతిభావంతులైన క్రీడాకారులు, టెక్నికల్ కేటగిరీ పోస్టుల కోసం ఐటీఐ/డిప్లొమా అర్హత కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఇస్తారని తెలిపారు.

దేవస్థాన భూముల్లో రెవెన్యూ సిబ్బంది సర్వే

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించి కందుకూరు రోడ్ లోని సర్వే నెంబర్ 164/1 లో గల మండల సర్వేయర్ స్వప్న, వీఆర్వో జక్కా సరస్వతి లు బుధవారం సర్వే చేపట్టారు.ఆ సర్వేనెంబర్‌లో దేవస్థానానికి సంబంధించి మొత్తం 13 ఎకరాలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 11 ఎకరాలే ఉన్నది. అవకతవకలను వెలికితీయాలని దేవస్థాన ఈవో నరశింహబాబు అర్జీమేరకు రెవెన్యూ సిబ్బంది సర్వే చేపట్టారు. దేవస్థానానికి సంబంధించి రెండు ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు.

రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దర్శి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ అమలు చేస్తున్న రాయితీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్ట్రికల్ దర్శి ఈఈ పి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. మార్చి 1వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఈ రాయితీ పథకం అమల్లో ఉంటుందని తెలిపారు. గృహ వినియోగదారులు పెరిగిన వినియోగానికి అనుగుణంగా ప్రస్తుతం కనెక్టు చేయబడిన లోడ్ ప్రకారం క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. అనంతరం వారికి 50శాతం సబ్సిడీ అందుతుందన్నారు. కిలోవాట్ విద్యుత్ వాడుకున్న వినియోగదారులు రూ.2,250 రుసుం చెల్లించాల్సి ఉండగా సబ్సిడీ పోను రూ. 1,250 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ పరిశీలనలో తప్పులు లేకుండా చూడాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూముల పునఃపరిశీలన ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా గడువులోపు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో నిషేధిత జాబితా నుంచి తొలగించిన భూముల పునఃపరిశీలన ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తి స్థాయిలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పునఃపరిశీలన చేయాలన్నారు. ఈ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకటత్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, సత్యనారాయణ, తహసీల్దార్లు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

శింగరకొండ తిరునాళ్ల ఉత్సవాలు ప్రారంభం

- హాజరైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఉష్ట్ర వాహన సేవను ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్

అద్దంకి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ లక్ష్మీ నరసింహస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్, ధ్వజ స్తంభ నిర్మాణ దాత మేదరమెట్ల శంకరారెడ్డి, ఈవో తిమ్మానాయుడు ఆధ్వర్యంలో జీవ ధ్వజ పూజ, ఉష్ట్రపతాక పూజ, ధ్వజారోహణ నిర్వహించారు. 108 మంది వేద విద్యార్థులచే వేద పఠనం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. రాత్రి జరిగిన కార్యక్రమంలో స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాల్లో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. గజవాహన సేవలో మంత్రి పాల్గొని ఉత్సవ విగ్రహాల రథాన్ని లాగారు. గజవాహన సేవ కనులపండుగగా సాగింది. గురువారం నిత్య పూజలతో పాటు ఉదయం 6 గంటలకు స్వామివారికి విశేష అభిషేకం జరగనుంది. రాత్రి 7 గంటలకు ఉష్ట్ర వాహన సేవ జరుగుతుందని ఈవో తిమ్మానాయుడు తెలిపారు. 14వ తేదీ శుక్రవారం ప్రధాన తిరునాళ్ల కనులపండువగా జరగనుంది.

ప్రజాప్రతినిధుల భద్రతలో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ దామోదర్
- పోలీస్ కంట్రోల్ రూమ్ పరిశీలన

ఒంగోలు క్రైం, మార్చి12(ఆంధ్రజ్యోతి): ప్రజాప్రతినిధుల భద్రతలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశించారు. బుధవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పర్సనల్ సెక్యూరిటీ అధికారులకు ఆయన పలు సూచనలు ఇచ్చారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద సెక్యూరిటీ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అదేవిధంగా పీఎస్‌వోలు స్థానిక పోలీసులతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు.

పోలీస్ సిబ్బందికి చెక్కు అందజేత

జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో గత ఏడాది ఒ.సత్యం మృతి చెందాడు. దీంతో పోలీసు శాలరీ పథకం కింద రూ.5లక్షల చెక్కును ఎస్పీ దామోదర్ మృతుడు భార్య రజినిప్రియకు బుధవారం అందజేశారు. పోలీస్‌శాఖ నుంచి బెనిఫిట్స్‌ను త్వరగా అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పోలీస్ వాహన పరిశీలన

పోలీస్‌మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగాన్ని ఎస్పీ పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వాహనాలు ముఖ్యమైనవని, వాటి పర్యవేక్షణ బాధ్యత డ్రైవర్లదేని చెప్పారు. అందువల్ల వాటిని ఎప్పటిప్పుడు కండిషన్‌లో ఉంచాలని ఆదేశించారు.

పోలీస్ కంట్రోల్ రూమ్ తనిఖీ

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఎస్పీ దామోదర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ తన ఫోన్ నుంచి ఎస్‌వోఎస్‌కు కాల్ చేశారు. సిబ్బంది కాల్ రిసీవ్ చేసుకుని సంబంధిత పోలీస్‌స్టేషన్‌ను అప్రమత్తం చేసి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు ఇచ్చారు. శక్తియాప్ ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ కె.నాగేశ్వరరావు, సీఐలు సూర్యనారయణ, రాఘవేంద్రరావు, ఎస్‌ఐ ప్రభాకరరెడ్డి ఉన్నారు.

రైలు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

ఆపరేషన్‌కోసం దాతల సహాయాన్ని కోరుతున్న బాధిత కుటుంబం



రైలు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న షైనీ

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) :మూడు రోజుల క్రితం కావలిలో జరిగిన రైలు ప్రమాదంలో పామూరు మండలం మోపాడుకు చెందిన విద్యార్థిని ముప్పవరపు షైనీ తీవ్రంగా గాయపడింది. ఈ ప్రమాదంలో ఆమె కాలు నుజ్జునుజ్జు అయ్యింది. ఆమెకు అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉంది. సుమారు రూ.10 లక్షలు అవుతాయని డాక్టర్లు తెలపడంతో ఆమె కుటుంబం బోరున విలపిస్తోంది. దాతలు ఆదుకోవాలని విద్యార్థిని తల్లి కోరుతోంది. పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన ముప్పవరపు షైనీ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. తల్లి సునీత కూలి పనులు చేసుకొంటూ చదివిస్తోంది. నెల్లూరులోని డీకేడబ్ల్యూ కాలేజీలో డిగ్రీ విద్యను అభ్యసిస్తోంది. ఈనెల 9వ తేదీ ఒంగోలులో జరిగే రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షల కోసం నెల్లూరు నుంచి ఒంగోలుకు బయలు దేరింది. మధ్యలో వాటర్ బాటిల్ కోసం కావలి రైల్వేస్టేషన్‌లో దిగే క్రమంలో కాలు జారి ట్రైన్‌కింద పడింది. కుడికాలుపై ట్రైన్‌చక్రం ఎక్కడంతో కాలు నుజ్జునుజ్జు అయింది. క్షతగాత్రురాలిని నెల్లూరు నారాయణ వైద్యశాలలో చేర్పించగా ఆపరేషన్‌కు సుమారు రూ.10లక్షల వరకు అవుతాయని వైద్యులు తెలిపారని బాధితురాలి తల్లి సునీత కన్నీరు పెడుతోంది. కూలి పనులకు వెళ్లి కుమార్తెను ఉన్నత చదువులు చదివించుకుంటున్నానని, రైల్వేలో ఉద్యోగం సాధించి కుటుంబానికి ఆసరగా ఉంటానని చెప్పి రైలు ప్రయాణంలోని ప్రమాదానికి గురై కాలును పోగొట్టుకోవాల్సి వచ్చిందని విలపించింది. కుమార్తె ఆపరేషన్ కోసం తనకు ఆర్థిక స్థోమత లేదని, మనసున్న దాతలు 93471 74294కు ఫోన్‌పే చేసి సాయపడాలని ఆమె కోరింది.



హనుమంత వాహనంపై విహరిస్తున్న లక్ష్మీనరసింహుడు

పృథులగిరికి గరుడోత్సవ శోభ

- వైభవంగా లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలు
- కన్నుల పండువగా హనుమంతోత్సవం
- నేడు గరుడ సేవ
- అధికారుల ఏర్పాట్లు

మర్రిపూడి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పృథులగిరి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. జయ జయ నరసింహ, జయ నారసింహ అన్న భక్తుల ధ్వానాలతో మార్మోగుతోంది. లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాల్గోరోజైన బుధవారం హనుమంతోత్సవం కన్నులపండువలా సాగింది. తొలుత ఉత్సవమూర్తులను అన్నసత్ర సముదాయాల నుంచి కొండపైన ఉన్న దేవాలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం హనుమంత వాహనంపై స్వామివారు మాడవీధుల్లో విహరించారు.

నేటి గరుడ సేవకు భారీ ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన గరుడ సేవ గురువారం జరగనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలిరానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. పొదిలి నుంచి పృథులగిరి వరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో అన్నదానాలు జరగనున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొండపి సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో మర్రిపూడి ఎస్సై రమేష్‌బాబు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. వివిధ సేవా సంఘాల ఆధ్వర్యంలో తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నారు.

ఓటీపీ అంటే వణుకు!

- నకిలీలేమోనని ప్రజల అనుమానం
- సర్వేలకు కీలక ఆధారంగా మారిన సాంకేతికత



నేను సచివాలయ ఉద్యోగినండీ. సర్వే చేయడానికి మీఇంటికి వస్తే, మీరేమో బయటకువెళ్లారని చెప్పారు. ఇంతకీ వర్క్‌ఫ్రంహోమ్ చేస్తున్నారా? ఈసర్వే మీకు ఇష్టమో కాదో చెప్పండి? ఇష్టంలేదా అయితే ఓటీపీ చెప్పండి' అని అడగటంతో నేనెందుకు చెబుతానంటూ సదరు వ్యక్తి బదులివ్వడంతో ఉద్యోగులు కంగుతింటున్నారు. డిజిటల్ అరెస్టు, ఫేక్ కాల్స్ లాంటి వాటితో జనం బెంబేలెత్తుతుండటతో నిజంగా ప్రభుత్వ ఉద్యోగులు ఫోన్ చేసినా ప్రజలు భయపడే పరిస్థితులున్నాయి.

సంతనూతలపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం వివిధ రకాల సర్వేలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. సచివాలయ ఉద్యోగులు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట్లో వారితో మాట్లాడి నివాశితుల వివరాలను సేకరిస్తోంది. నివాశితులు ఇళ్లలో లేకుంటే ఫోన్‌చేసి వివరాలను తీసుకుంటున్నారు. ఇందుకు కొందరు సహకరిస్తుంటే మరికొందరు మాత్రం మీకెందుకు చెప్పాలని, ఇంకొందరు ఓటీపీ వచ్చినా మాకు ఓటీపీ రాలేదని, ఓటీడీపీ చెప్పితే ఇబ్బంది కదా అని సమాధానాలు చెబుతుండటంతో ఈసర్వే ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

సర్వేల పరంపర

కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి సచివాలయ ఉద్యోగులతో వివిధ సర్వేలు చేయిస్తున్నారు. నిన్నటి వరకు హౌస్‌హోల్డ్ (గృహ జాబితా) సర్వే, పీ4 సర్వే చేయిస్తే ఇప్పుడు వర్క్ ఫ్రం హోం సర్వే జరుగుతోంది. వీటన్నింటికీ ప్రభుత్వం ఓటీపీ (ఒన్‌టైం పాస్‌వర్డ్) తప్పనిసరి చేసింది. సంబంధిత యాప్‌లలో వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటీపీని నమోదు చేయాల్సి ఉంది. దీనికి కొందరు సహకరించని పరిస్థితి ఉండటంతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో 10వేల900 ఇళ్లు ఉన్నాయి. 24వేల మంది జనాభా ఉండగా 17వేల 800 మందిని సర్వే చేశారు.

పథకాల కోసం గతంలో మ్యాపింగ్

గత ప్రభుత్వంలో పథకాల కోసం సొంతూరులో ఉన్నట్లు మ్యాపింగ్ చేయించుకుని, కుటుంబపోషణ కోసం పనులు చేసేందుకు హైదరాబాద్, బెంగుళూరు తదితర ప్రాంతాలకు కొందరు వలస వెళ్లారు. వారికి సచివాలయ సిబ్బంది ఫోన్ చేస్తుంటే ఓటీపీలకు కనీసం స్పందించడంలేదు. దీంతో సర్వే ఆలస్యమవుతోంది.



సర్వే యాప్‌లో ఓటీపీ అంశాలతో నిర్ధారించవలసిన పేజీ

ప్రజలు సహకరించాలి

ప్రస్తుతం జరుగుతున్న సర్వేలకు ప్రజల సహకారం అవసరం. విజన్ 2047లో భాగంగా ప్రభుత్వం వివరాలను సేకరిస్తోంది. మీకు వస్తున్న ఫోన్‌లు సచివాలయ సిబ్బంది చేస్తున్నారా..? ఇతర వ్యక్తులా..? అనే అనుమానం ఉంటే మండలస్థాయి అధికారులను సంప్రదించవచ్చు.

- సురేష్‌బాబు, ఎంపీడీవో


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శాలివాహన సంఘ నాయకులు

కొండపి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రచయిత్రి మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పై శాలివాహన సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీఎం చంద్రబాబునాయుడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ కొండపి గ్రామ అధ్యక్షుడు బూదవాటి సోమయ్య, శాలివాహన సాధికార కమిటీ కొండపి నియోజక వర్గ ఉపాధ్యక్షుడు ఆముదాలపల్లి గంగాధర్, ఆర్ఎంపీ సుబ్బయ్య, శాలివాహన సంఘ నాయకులు రాజారపు బ్రహ్మానందం, ఇజ్జగిరి కాశయ్య, పారెళ్ల రాము, గుగ్గిళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ శిక్షణకు క్విస్ విద్యార్థినులు



శిక్షణకు హాజరైన విద్యార్థినులు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ ఇన్ఫోసిస్ నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్ ఫ్యూచర్ కోహర్ట్-3 కార్యక్రమానికి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు ఆరుగురు హాజరయ్యారు. కళాశాలలో సీఎస్ఈ తృతీయ సంవత్సరం చదువుతున్న కొండా శ్రీకావ్య, కొణిజేటి శ్రీవైష్ణవి, బొగ్గరపు ప్రణవి, మేడిశెట్టి వెంకటమన్విత, మద్దిరాల ప్రణీత, కాట్రగడ్డ సుప్రియలు ఈ కోర్సుకు ఎంపికై శిక్షణ పొందారు. ఇన్ఫోసిస్ హైదరాబాద్ క్యాంపస్‌లో దేశ వ్యాప్తంగా ఎంపికైన 450 మంది విద్యార్థులతో వీరు మూడు నెలల పాటు శిక్షణ పొందారు. 18 ఏళ్లు పూర్తయిన బాలికలకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు వీరిని ఎంపిక చేశారు. ఆన్‌లైన్‌లో రెండున్నర నెలల పాటు వివిధ టాస్కులు, అసైన్‌మెంట్లు పెట్టి వీటిని పూర్తి చేసిన వారికి వారం రోజుల పాటు ఇంటర్వ్యూ స్కిల్స్, రీసెర్చ్‌కు ఉపయోగపడేలా గ్రేడింగ్ కోచ్‌లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన విద్యార్థులను బుధవారం స్థానిక క్విస్ విద్యాసంస్థలో అధినేత నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ శ్రీగాయత్రి, ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, హెచ్‌వోడీ బుజ్జిబాబు తదితరులు అభినందించారు.

గాయత్రీ హోమానికి విరాళం



శ్రీనివాసరావుకు నగదును అందజేస్తున్న మహిళా నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఎర్రగొండపాలెం మండలం కొలుకల గ్రామంలోని రామాలయంలో 108 హోమ గుండాలతో కూడిన గాయత్రీ హోమానికి బీజేపీ మహిళా నాయకులు పూజా ద్రవ్యాలకు విరాళాలు అందజేశారు. బుధవారం ఒంగోలులోని బీజేపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆనం ఆశారావు అనే మహిళా నాయకురాలు రూ.50వేలు నగదును పార్టీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావుకు అందజేశారు. అలాగే జి.రమాదేవి 10 క్వింటాళ్ల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కొలుకల గ్రామంలో జరిగే హోమాలకు పూజా ద్రవ్యాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాయపాటి అజయ్‌కుమార్, మాకినేని అమరసింహం, బొద్దులూరి ఆంజనేయులు, దండు శ్రీనివాసరావు, కాటా రాధాకృష్ణ, ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ దీపాల కొనుగోళ్లపై విచారణ

మద్దిపాడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎల్ఈడీ దీపాలు అధిక ధరలకు కొనుగోలు చేశారనే ఆరోపణలపై బుధవారం కనిగిరి డీఎల్‌పీవో హనుమంతరావు విచారణ చేపట్టారు. 2021 నుంచి ఇప్పటివరకు ఎల్ఈడీ దీపాలను అధికధరలకు కొనుగోలు చేసి ప్రజాధనం దుర్వినియోగం చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు సీహెచ్.వెంకటరమణ లోకాయుక్తాలో ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. ఈక్రమంలో మద్దిపాడు పంచాయతీ కార్యాలయంలో ఈ మేరకు రికార్డులను పరిశీలించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

● ఎస్పీ దామోదర్





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్, పాల్గొన్న పోలీసు అధికారులు

ఒంగోలు క్రైం, మార్చి12(ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశించారు. బుధవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో గల గెలాక్సీభవన్‌లో నెలవారీ నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు తమ పరిధిలో ఉన్న ఉన్న గ్రామాలను సందర్శించి శాంతిభద్రతల సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రతి సబ్‌డివిజన్‌లో శక్తి టీమ్‌లను ఏర్పాటు చేయాలని, వారి ద్వారా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేయించడంతో పాటు మహిళలకు అహగాన కల్పించాలని చెప్పారు. ముఖ్యమైన ప్రాంతాలలో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గుర్తు తెలియని మృతదేహాలు, అనుమానాస్పద మృతి కేసులపై అన్ని కోణాలలో దర్యాప్తు చేయాలని కోరారు. సమావేశంలో ఏఎస్పీ కె.నాగేశ్వరావు, డీఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సాయిఈశ్వర్‌యశ్వంత్, నాగరాజు, సీఐలు రాఘవేంద్రరావు, దేవప్రభాకర్, సూర్యనారాయణలతోపాటు జిల్లాలో ఉన్న సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే వ్యాధులను గుర్తించాలి

● డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేసే వైద్యాధికారులు ప్రాథమిక దశలోనే వ్యాధులు గుర్తించేలా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు ఆదేశించారు. స్థానిక పశుసంవర్ధక శాఖ సమావేశపు హాలులో బుధవారం వైద్యాధికారులు, స్టాఫ్ నర్సుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఓరల్ కన్ను, చెవి, ముక్కు, నాలుక అత్యవసర చికిత్స, వృద్ధాప్య రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆ వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తించి సకాలంలో వైద్యచికిత్స అందించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని తెలిపారు. శిక్షణ సమయంలో నిపుణులు ఇచ్చే సూచనలు, సలహాలను విధిగా పాటించి తమ పరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు నిర్వహించి ఆ వివరాలను డాక్టర్ ఎన్‌టీఆర్ వైద్యసేవ పోర్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. డీపీఎంవో డాక్టర్ టి.వాణిశ్రీ మాట్లాడుతూ ప్రతి విడతలో 60 మంది వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులకు శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో టీవోటీ డాక్టర్ సువర్ణరాజు, డాక్టర్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథల ఆకలి తీర్చడం అభినందనీయం

● టీడీపీ ఎన్ఆర్ఐ కన్వీనర్ జయరాం



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న జయరాం తదితరులు

ఒంగోలు కల్చరల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): అనాథల ఆకలి తీర్చడం అభినందనీయమని తానా మాజీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కన్వీనర్ కోమటి జయరాం పేర్కొన్నారు. బుధవారం ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక అన్నవరప్పాడులోని శివం ఫౌండేషన్ శరణాలయాన్ని సందర్శించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శరణాలయంలోని అనాథలు, వృద్ధులకు పండ్లు, వస్త్రాలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వందలాది మంది అనాథల ఆకలి తీరుస్తున్న శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి కృషిని కొనియాడారు. తానా, ఎన్ఆర్ఐల తరపున తమ సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ల వివేకానంద, నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, ఎన్ఆర్ఐ అడుసుమల్లి వెంకట్రావు, మాదాల కోటేశ్వరరావు, అనిత, వద్దినేని రామాంజనేయులు, మండవ రమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ కోసం వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ అనే నిరుపేదలకు రూ.20 వేలను జయరాం చేతులమీదుగా అందజేశారు.

15న విజయవాడలో దీక్ష : ఎస్ఎఫ్ఐ

ఒంగోలు కలెక్టరేట్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్ ఫీజు రీఎంబర్స్‌మెంట్, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ ఈనెల 15న విజయవాడలో జరిగే దీక్షలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్.వినోద్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం కార్యదర్శి వీరస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దారుణంగా ఉన్నాయన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో చాలో విజయవాడ నిర్వహించే క్రమంలో ప్రభుత్వం చర్చలకు పిలిచి నెల రోజులు గడిచినా ఇంత వరకు ఏ సమస్య పరిష్కారం చేయలేదన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల కాకపోవడంతో కళాశాలల నుంచి విద్యార్థులపై వత్తిడిలు పెరిగి అప్పులు చేసి ఫీజులు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈనేపథ్యంలో ఆయా సమస్యల పరిష్కారం కోసం జరిగే దీక్షలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దేవ, విజయ్, ఆనంద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లోని సమస్యలను పరిష్కరించాలి

● సీపీఎం నాయకులు డిమాండ్

ఒంగోలు(రూరల్), మార్చి12(ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులోని పలు శివారు కాలనీల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివారు కాలనీల్లో పేద ప్రజలకు కలుషిత నీరు వస్తుండడంతో ఇబ్బందిపడుతున్నారని చెప్పారు. డ్రైనేజీలో ప్రవాహం లేక దోమలు ఉధృతమై రోగాలను వ్యాపింజేస్తున్నాయని, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి.రమేష్ తంబి శ్రీనివాసరావు, హుసేన్, టి.మహేష్, వినోద్, కేఎస్.బాబు, సురేష్, దామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు పొగాకు వేలంకేంద్రం-2 నిర్వహణాధికారిగా తులసి

ఒంగోలు(రూరల్), మార్చి12(ఆంధ్రజ్యోతి): ఒంగోలు పొగాకు వేలం కేంద్రం రెండు నిర్వహణాధికారిగా జె.తులసి బుధవారం బాధ్యతలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైతు నాయకులు వడ్డెళ్ల ప్రసాద్, పెనుబోతు సునీల్‌బాబు, వై.వెంకటశేషయ్య, బండారు రామాంజనేయులు, రాంబాబు, రాజారావు, దేవబత్తిన వెంకన్న పాల్గొన్నారు.

బడ్డీ కొట్టు, మోటార్‌సైకిల్ దహనం

ఒంగోలు క్రైం, మార్చి12(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం విజయనగర్‌కాలనీలో బడ్డీ కొట్టు నడుపుకొంటూ జీవనం సాగిస్తున్న వల్లేపు తిరపతమ్మకు చెందిన బడ్డీ కొట్టును, మోటార్‌సైకిల్‌ను గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. బుధవారం రాత్రి ఒంటి గంట సమయంలో బడ్డీకొట్టు దహనం కావడంతో గుర్తించి అగ్నిమాపక దళం మంటలను అదుపులోకి తెచ్చింది. తమపై కక్ష పెంచుకున్న వారు కావాలని తగులబెట్టారని కొంతమంది అనుమానితులపై తిరుపతమ్మ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ నాగరాజు తెలిపారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

టంగుటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పొగాకులో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై మండలంలోని ఆలకూరపాడులో బుధవారం అవగాహన కల్పించారు. బోర్డు అధికారులు, కంపెనీల ప్రతినిధులతో కలిసి గ్రామంలో పర్యటించారు. పొగాకు తోటలు, బ్యారన్‌లు, క్యూరింగ్, గ్రేడింగ్‌ను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు, వేలం కేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

సంతనూతలపాడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులో జరుగుతున్న వర్క్ ఫ్రం హోం, ఎంఎస్ఎంఈ సర్వేలను బుధవారం ఎంపీడీవో డి.సురేష్‌బాబు పరిశీలించారు.

- నాయీబ్రాహ్మణ, క్షవరవృత్తి నిర్వహణకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని బుధవారం ఎంపీడీవో డి.సురేష్‌బాబుకు నాయీబ్రాహ్మణ సాధికారక కమిటీ కన్వీనర్ కె.నరసింహారావు వినతిపత్రాన్ని అందజేశారు. పాల్గొన్నారు.

గ్రేడింగ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి

● వేలం కేంద్రం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

కొండపి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): పొగాకు గ్రేడింగ్‌లో అవసరమైన జాగ్రత్తలు తీసుకొని అన్యపదార్థాలు లేకుండా చూడాలని వేలం కేంద్రం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ సూచించారు. మండలంలోని ముప్పరాజువారిపాలెంలో రైతులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. పొగాకు గ్రేడింగ్, నాణ్యత తదితర విషయాలపై పలు సూచనలు చేశారు. గ్రామానికి చెందిన జరుబుల చంద్రశేఖర్ పొలంలో నూతన వంగడం ఎఫ్‌సీఆర్ 15ను మోడల్‌గా ఈ ఏడాది బోర్డు తరపున సాగు చేయించగా.. దిగుబడి, నాణ్యతను పరిశీలించారు. సమావేశంలో ఐటీసీ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, జీపీఐ మేనేజర్ బత్తుల రవి, వేలం కేంద్రం క్షేత్రఅధికారి ఆర్.సాగర్‌బాబు, క్షేత్ర సహాయకుడు మోతీలాల్ పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో అవగాహన సదస్సు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం గణితశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితం అధ్యాపకుడుగా పనిచేస్తున్న డాక్టర్ సీహెచ్.మాణిక్యరావు ఇంట్రడక్షన్ టు క్రిప్టోగ్రఫీ అనే అంశంపై ఉపన్యాసం చేశారు. గణిత శాస్త్ర అనువర్తనంలో క్రిప్టోగ్రఫీలో ఏ అంశాల్లో విస్తరించి ఉన్నాయో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.కళ్యాణి, గణితశాస్త్ర విభాగాధిపతి కె.కెజియా, బి.శ్రావణి, జేఎన్ సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

● రూ.6.18లక్షల ఆదాయం

సింగరాయకొండ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన మండలంలోని పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 8 నెలల 17 రోజులకు రూ.6,18,429 ఆదాయం సమకూరింది. హుండీ లెక్కింపులో కందుకూరు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో పి. కృష్ణవేణి, ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకటశేషాలక్ష్మీనరసింహాచార్యులు, నరసింహాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 833 మంది గైర్హాజరు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 67 పరీక్షా కేంద్రాల్లో బుధవారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన పబ్లిక్ పరీక్షలకు 833 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 19,540 మందికి 18,677 మంది పరీక్షకు హాజరు కాగా అందులో ఒకేషనల్ 1,772, జనరల్ 16,905 మంది విద్యార్థులు ఉన్నారు. ఆర్ఐవో ఐదు, డీఐఈవో, డీఈసీ 12, స్కాడ్ అధికారులు 31 మొత్తం 48 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఫిజిక్స్-2, ఎకనామిక్స్2 పరీక్షలు జరిగినట్లు ఆర్ఐవో సైమన్‌విక్టర్ తెలిపారు.

సీజ్ చేసిన వాహనాల వేలం

ఒంగోలు క్రైం, మార్చి12(ఆంధ్రజ్యోతి): రవాణాశాఖ అధికారుల తనిఖీలల్లో పట్టుబడి పన్నులు చెల్లించకుండా నిలిచిపోయిన వాహనాలను వేలం ద్వారా విక్రయించినట్లు డీటీసీ ఆర్.సుశీల తెలిపారు. బుధవారం ఒంగోలులోని రవాణాశాఖ కార్యాలయంలో 34 వాహనాలను వేలం వేయగా అందుకు సంబంధించి రూ.30,35,000 ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు కిరణ్‌ప్రభాకర్, కె.రామచంద్రరావు, ఏవోలు డి.సుధాకర్, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలిగా కవిత



కవితను అభినందిస్తున్న వెలుగు ఏపీఎం రమేష్‌బాబు

టంగుటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలుగా టంగుటూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు గడ్డం కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోలులో బుధవారం సమాఖ్య ఎన్నిక నిర్వహించారు. జిల్లాలో ఉన్న 38 మండలాల సమాఖ్య అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, పర్యవేక్షించారు. ఎన్నికల అధికారిగా రాచర్ల ఏపీఎం రమేష్‌బాబు, లీగల్ కోఆర్డినేటర్‌గా వెంకటసుబ్బయ్య వ్యవహరించారు. సమాఖ్య జిల్లా మాజీ అధ్యక్షురాలు గోవిందమ్మ అధ్యక్షతన మహాసభ జరిగింది. అనంతరం నూతన కమిటీని ఘనంగా సత్కరించారు.

విద్యుత్‌శాఖ అధికారుల దాడులు

నాగులుప్పలపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ విజిలెన్స్ డీపీఈ ఎస్ఈ బి.విజయకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం దాడులు నిర్వహించారు. విద్యుత్‌శాఖ సిబ్బంది 34 బృందాలుగా ఏర్పడి అదనపు లోడు వినియోగిస్తున్న 106 సర్వీసులకు రూ.5,31,600, అక్రమంగా విద్యుత్ వినియోగానికి రూ.10వేలు జరిమానా విధించినట్లు ఇన్‌చార్జ్ ఏఈ రమేష్‌బాబు తెలిపారు. దాడుల్లో డీపీఈ హైమావతి, ఎం.హరిబాబు, టి.శ్రీకాంత్, కేవీపీ.రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు చలో పిఠాపురం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన పార్టీ నాయకులు

చీమకుర్తి, మార్చి12(ఆంధ్రజ్యోతి) : పిఠాపురంలో ఈనెల 14న జరగనున్న జనసేన ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. గురువారం చీమకుర్తిలోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో సభకు సంబంధించిన పోస్టర్‌ని నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పల్లపు శివప్రసాద్, తాతినేని శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న నాగార్జున, నాయకులు

మద్దిపాడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మద్దిపాడులో బుధవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఘడియపూడి కాలనీలోని పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి మేరుగ నాగార్జున పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, మద్దిపాడు పార్టీ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యపై విచారణ

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాచర్ల మండలం అనుమలపల్లికి చెందిన రంగనాయకులు అనే రైతు అప్పుల బాధతో మూడేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి వ్యవసాయాధికారులు పంపిన నివేదిక ఆధారంగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా సబ్‌కలెక్టర్ వెంకట త్రివినాగ్ బుధవారం విచారణ చేపట్టారు. సబ్‌కలెక్టర్ మృతుడి ఇంటికి వెళ్లి ఎలా మృతి చెందాడనే వివరాలు తెలుసుకుని ఏయే పంటలు సాగు చేశారు, ఇతరత్రా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రేపు ఏపీటీఎఫ్ సదస్సు

బేస్తవారపేట, మార్చి12(ఆంధ్రజ్యోతి) : గిద్దలూరులో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే ప్రాంతీయ సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల శాఖ అధ్యక్షులు ఎం.హరిబాబుల్ రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎస్వీ ప్రసాద్ కోరారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

ఆర్థిక సహాయం అందజేత

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాచర్లకు చెందిన జనసైనికుడు షేక్ సలీమ్ (46)అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబాన్ని జనసైనికులు పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయుడు, అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకటరావు పాల్గొన్నారు.

57 మంది విద్యార్థులు గైర్హాజరు

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరులో ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయి. బుధవారం ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిజిక్స్, అర్థశాస్త్రంతోపాటు ఒకేషనల్ కోర్సుల పరీక్షలు జరిగాయి. 692 మందికి 57 మంది గైర్హాజరు అయినట్లు ఆయా పరీక్ష కేంద్రాల డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు శిరీషకుమారి, క్రిష్ణయ్య, పూర్ణచంద్రుడు తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

పొదిలి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : కుట్టుమిషన్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నగరపంచాయతీ కమిషనర్ వి. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నగరపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నగరపంచాయతీ పరిధిలో బీసీ 20, ఓసీ 30, కాపులకు 3 కేటాయించారని తెలిపారు. 18 నుంచి 50 ఏళ్లలోపు ఉన్న వారికి 45 రోజులపాటు కుట్టుమిషన్‌లో ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. ట్రైనింగ్ అనంతరం కుట్టుమిషన్లు ఉచితంగా అందజేస్తారన్నారు. ఆసక్తి కలిగిన వారు ఓబీఎంఎంఎస్ యాప్‌లోనైనా ఆన్‌లైన్‌లోనైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

నేడు మునగపాడు చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల


అమ్మవారి మూలవిరాట్

కొనకనమిట్ల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మునగపాడు గ్రామంలో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్లకు అమ్మవారి గుడి ముస్తాబైంది. గురువారం జరిగే తిరునాళ్లకు వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కుబడులు తీర్చుకుంటారు. 7విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

రేపటి నుంచి కందులు కొనుగోలు

తర్లుపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : తర్లుపాడు రైతు సేవా కేంద్రంలో మార్కెట్ ఫెడ్ ద్వారా ఈనెల 14వ తేదీన కందులు కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు మార్కాపురం వ్యవసాయ ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు. క్వింటా రూ.7550లకు కొనుగోలు చేస్తామన్నారు.

21న ఉపాధి హామీ పథకం పనులపై ప్రజావేదిక

ఎర్రగొండపాలెం రూరల్ మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 21వ తేదీన ఉపాధి హామీ పథకం ద్వారా 2023-24 ఏడాదికి సంబంధించి జరిగిన పనులపై ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఏపీవో శైలజ బుధవారం తెలిపారు. ఇప్పటికే మండలంలోని పాలుట్ల, కాశికుంటతాండ, బోయలపల్లి, అమానిగుడిపాడు, కొలుకుల, వాదంపల్లి గ్రామాలలో సామాజిక తనిఖీలు, గ్రామసభలు పూర్తయినట్లు పేర్కొన్నారు. 13న తమ్మడపల్లి, నరసాయపాలెం, వీరభద్రాపురం, 16నగంగాపాలెం, వెంకటాద్రిపాలెం, 17న గంజివారిపల్లి, గుర్రపుశాల, 20న ఎర్రగొండపాలెం, మొగుళ్లపల్లి, మిల్లంపల్లి, గోళ్లవిడిపి, గురిజేపల్లి గ్రామాలలో పూర్తి చేసుకుని 21న ప్రజావేదిక ఉంటుందని వివరించారు.

సామాజిక తనిఖీలపై నీలినీడలు

2023-24లో చేపట్టిన ఉపాధి పనుల్లో భారీ అక్రమాలు

పరిశీలనకు వచ్చిన సిబ్బంది క్షేత్రస్థాయిలో లాలూచీ?

తప్పుడు నివేదికల సమర్పణ

పేరుకు మాత్రమే ప్రజావేదిక

పెద్దారవీడు మండలంలో రూ.2 కోట్ల మేర అవినీతి : పీడీ


నివేదికలను పరిశీలిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

పెద్దారవీడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలులో వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు అధికారులు సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. ఆ పనుల్లో అవినీతి జరిగిందా, లేదా అని నిర్ధారిస్తారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పెద్దారవీడు మండలంలో జరిగిన పనుల పరిశీలనకు సంబంధించిన సామాజిక తనిఖీలపై అనుమానాలు ముసురుకున్నాయి. తనిఖీలలో వెల్లడైన అంశాలను చర్చించేందుకు బుధవారం పెద్దారవీడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక సైతం వెలవెలబోయింది. అధికారులు రాక, ప్రజలు లేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నీరుగారిపోయిందని కొందరు విమర్శిస్తున్నారు.

పేరుకే సామాజిక తనిఖీలు

మండలంలో 2023-24కు సంబంధించిన సామాజిక తనిఖీలు పేరుకు మాత్రమే చేసి మ.మ అనిపించుకున్నారు. మొత్తం 19 పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద 519 పనులకు రూ.17 కోట్ల మేర చెల్లించినట్లు రికార్డులు చేశారు. వాస్తవానికి అంతమొత్తంలో ఎక్కడా పనులు జరిగినట్లు ఆనవాళ్లు లేవు. సామాజిక తనిఖీలో కొన్నిచోట్ల పనులు చేయనట్లు, చేసిన పనులకు సైతం దొంగ మస్టర్లు వేసినట్లు గుర్తించారు. ఎక్కువచోట్ల తనిఖీలు చేయడానికి వచ్చిన సిబ్బంది, ఆ పనులు జరిగిన సమయంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన సిబ్బందితో లాలూచీ పడి తప్పుడు నివేదికలను సమర్పించినట్లు సమాచారం. అసలు కొన్ని గ్రామపంచాయతీలలో సామాజిక తనిఖీ చేస్తున్నట్లు లబ్ధిదారులకు కూడా తెలియకపోవడం గమనార్హం.

రూ.2 కోట్ల మేర అవినీతి

మండలంలోని 19 పంచాయతీలలో జరిగిన ఉపాధి పనుల్లో సుమారు రూ.2 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో వెలుగుచూసిందని పీడీ జోసఫ్‌కుమార్ చెప్పారు. పూర్తి స్థాయిలో విచారణ చేసిన అనంతరం అక్రమాలకు బాధ్యుల నుంచి నగదును రికవరీ చేయడంతోపాటు, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాన్ సుందరం, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు భూఆధార్ తప్పనిసరి

త్రిపురాంతకం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రైతులందరూ భూఆధార్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారిణి కె.నీరజ చెప్పారు. మండలంలోని రాజుపాలెం, సోమేపల్లి గ్రామాలలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ధనూష, డి.లక్ష్మానాయక్, రైతులు పాల్గొన్నారు.

మార్కాపురం మండలంలో...

మార్కాపురం రూరల్, మార్చి12 (ఆంధ్రజ్యోతి) : మిరప పంటలో సస్యరక్షణ చర్యలపై రైతులకు మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అవగాహన కల్పించారు. మండలంలోని మాల్యవంతునిపాడు, కోలభీమునిపాడు గ్రామలలోపొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది నాగవేణి, సంధ్య గ్రామాల రైతులు పాల్గొన్నారు.


మాల్యవంతునిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

తర్లుపాడులో...

తర్లుపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగుచేస్తున్న పంటలకు సేంద్రియ ఎరువులను వాడటం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని మార్కాపురం వ్యవసాయ శాఖ సంచాలకులు బాలాజీ నాయక్ చెప్పారు. ఏప్రిల్ నెలలో పచ్చిరొట్టె, జనుము, జీలుగు, పిల్లిపెసర్లు 50 శాతం సబ్సిడీపై అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చెన్నారెడ్డిపల్లెలో సాగుచేసిన మామిడి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు ఇచ్చారు. వ్యవసాయాధికారి పి.వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి బి.రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ నందన, వ్యవసాయ సహాయకులు దేవేంద్ర, విష్ణు, సావిత్రి పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో...

పెద్ద దోర్నాల, మార్చి 12(ఆంధ్రజ్యోతి) : రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్ చెప్పారు. మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ నీలానాయక్, వీఏఏ హరిజన నాయక్ రైతులు పాల్గొన్నారు.

గిద్దలూరులో....

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబవరం, వెల్లుపల్లి గ్రామాలలో ఉద్యనవన శాఖాధికారిణి విష్ణుప్రియ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పంట మార్పిడి - ప్రయోజనాలు అనే అంశంపై అవగాహన కల్పించారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరించిన టీడీపీ నేత

మార్కాపురంరూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోడపాడు గ్రామంలో మురుగు నిల్వ సమస్యను బుధవారం గ్రామ టీడీపీ నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి నాయకులతో కలిసి పరిష్కరించారు. ఏళ్ల తరబడి మురుగునిల్వ ఉండడంతో దుర్వాసనతో పాటు దోమల వ్యాప్తి చెందుతుండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇటీవల కాలంలో రెవెన్యూ సదస్సుకు హాజరైనపుడు ప్రజలు ఆమె దృష్టికి మురుగు నీటి నిల్వ కుంట సమస్యను వివరించారు. స్పందించిన కలెక్టర్ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ లోపే గ్రామ టీడీపీ నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి తన సొంత నిధులతో ఎక్స్‌కవేటర్ ద్వారా మురుగునీటిని ఇతన ప్రాంతానికి మళ్లించి సమస్యను పరిష్కరించారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేసేందుకు పనులను సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల పరమేశ్వరరెడ్డి, జి. రామక్రిష్ణారెడ్డి, కనక శ్రీను పాల్గొన్నారు.


మురుగు నీటి నిల్వ సమస్యను ఎక్స్‌కవేటర్‌తో శుభ్రం చేయిస్తున్న బొగ్గు శేఖర్‌రెడ్డి, నాయకులు

ఎస్సీ బాలికల వసతి భవన నిర్మాణానికి అనుమతులు

రూ.6 కోట్లతో ప్రతిపాదనలు

మొదటి విడతగా రూ.3కోట్లు మంజూరు

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు

ఫలించిన ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు ప్రయత్నం

ఎర్రగొండపాలెం రూరల్, మార్చి12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో విద్యతో పాటు వారి వసతుల కోసం నిరంతరం కృషి చేస్తుంది.. అందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కృషితో ఎస్సీ బాలికల వసతి గృహానికి నూతన శాశ్వత భవనం కోసం రూ.6 కోట్లు నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇటీవల ఎరిక్షన్‌బాబు వసతి భవనాలను వారి సంక్షేమ వసతులను ఆయన పరిశీలించారు. ఎక్కడ చూసినా అద్దెభవనాలు, సరైన వసతులు, భద్రత లేదని గుర్తించారు. దీనిపై ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్, సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. వారు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల ఆధునీకీకరణకు నిధులు మంజూరు చేసింది. అందులో భాగంగా ఎర్రగొండపాలెం ఎస్సీ బాలకల వసతి గృహానికి మొదట విడతగా రూ.3కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు బుధవారం తెలిపారు. దీంతో బాలికలు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాల్మీకులను ఎస్టీల్లో చేర్పించాలి

మార్కాపురం/మార్కాపురం వన్ టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వాల్మీక బోయలను ఎస్టీల్లో చేర్పించాలని ఎంవీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బోయ పత్తి కొండన్న కోరారు. స్థానిక వాల్మీకి భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో సంఘ నాయకులు బి.కాశయ్య, బి.కాటంరాజు, ఎస్.అచ్చయ్య, మల్లికార్జున, ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ పార్లమెంటు, అసెంబ్లీలలో వాల్మీకుల గళం వినిపించిన ప్రజా ప్రతినిధులకు స్థానిక వాల్మీకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని ప్రాంతాల్లోని బోయలందరినీ ఎస్టీలుగా గుర్తించాలని, రిజర్వేషన్ వర్తింపజేయాలని లోక్‌సభలో గళమెత్తిన మహమూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిలకు రుణపడి ఉంటామన్నారు. వాల్మీకి, బోయలకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రిజర్వేషన్ ఉందని చెప్పారు. అందరిని ఎస్టీలుగా గుర్తించాలన్నారు.


మాట్లాడుతున్న వాల్మీకి సంఘం నాయకులు

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం


పార్టీ జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాంబాబు

మార్కాపురం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలో బుధవారం ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, సీహెచ్ అంజమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ సభ్యుడు నారు బాపనరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, కంది ప్రమీలారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెంలో...

ఎర్రగొండపాలెం రూరల్ మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్‌తో పాటు ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల నాయకులు పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్‌కు సన్మానం

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరు రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న షేక్ నాయబ్‌రసూల్ జేబీ క్రిష్ణాపురం రైల్వే స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బదిలీ అయిన నాయబ్‌రసూల్‌ను బుధవారం రైల్వే ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.

ఎంపీడీవో కార్యాలయానికి ఫొటోల పంపిణీ

కంభం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కంభం మండల ఎంపీడీవో కార్యాలయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఫొటోలను ఎంపీడీవో వీరభద్రాచారికి అందచేసినట్లు టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి సయ్యద్ నూరుల్లాఖాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గుర్రం రాజు, జె.డి. బాబు, కాకర్ల పిచ్చయ్య, దండూరి క్రిష్ణ పాల్గొన్నారు.

అవీఇవీ

పారిశుధ్య కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వేతనాలు పెంచాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ నాయకులు ఆవులయ్య, నరసింహులు ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ పదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న శానిటేషన్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. తహసీల్దార్ ఆంజనేయరెడ్డిని కలిసి వినతి పత్రం అందచేశారు. ఈకార్యక్రమంలో కార్మికుల సంఘం ప్రతినిధులు షబీరా, రాధ, మేరి పాల్గొన్నారు.

15న గిద్దలూరులో జాబ్‌మేళా

గిద్దలూరు టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాక్ సంయుక్తంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 10గంటలకు తమ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సాయిచైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.రంగస్వామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఆపైన చదివిన నిరుద్యోగ యువతీయువకులకు మిషన్ ఆపరేటర్స్, ఫార్మసిస్టు, ఫార్మసీ ట్రైనీ, జూనియర్ ఆఫీసర్, జూనియర్ కెమిస్ట్ తదితర ఉద్యోగాలు భర్తీ చేసేందుకు వీలుగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్హత సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలు పొందాలని, 19 నుంచి 30ఏళ్లలోపు వయస్సు గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జాబ్‌మేళ కోఆర్డినేటర్లు జమీలున్‌బీ, నందన్‌నాయుడు పేర్కొన్నారు.

నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలి

పెద్దారవీడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు కోరారు. మండలంలోని నిర్వాసితల గ్రామమైన సుంకేసులలో బుధవారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు దగ్గుపాటి సోమయ్య, నిర్వాసితుల సంఘం నాయకులు పాపిరెడ్డి, కాశిరెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష అట్టల పంపిణీ

గిద్దలూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంజీవరాయునిపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వాసవీ క్లబ్ ప్రతినిధులు పరీక్ష అట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షులు సూరె రామచంద్రుడు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు మాగులూరు శ్రీకాంత్, కందగట్ల వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీ 4 సర్వేను పరిశీలించిన అధికారులు


సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌డీవో శ్రీనివాసులరెడ్డి


తర్లుపాడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047లో భాగంగా ప్రతి ఇంటికీ అభివృద్ధి, ప్రతి జీవితానికి ప్రగతి అనే నినాదంతో నిర్వహిస్తున్న పీ-4 సర్వేను డీఎల్‌డీవో శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్ పరిశీలించారు. పలు గ్రామాల్లో జరుగుతున్న పీ-4 సర్వేను ఎలా జరుగుతుందని పరిశీలించి సిబ్బందికి కీలక సూచనలు చేశారు. సర్వేలోని ప్రశ్నలను నమోదు చేయటంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇన్‌చార్జ్ ఈఓపీఆర్‌డీ సుధాకర్‌బాబు ఉన్నారు.

రూ.2లక్షల విలువచేసే వరిగడ్డి దగ్ధం


దగ్ధమవుతున్న గడ్డి వాములు

కొమరోలు, మార్చి12(ఆంధ్రజ్యోతి) : మండలంలోని బాదినేనిపల్లిలోని నలుగురు రైతులు నిల్వ ఉంచిన గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన సంఘటన బుధవారం జరిగింది. అందిన వివరాల మేరకు... బాదినేనిపల్లికి చెందిన ఇర్రి మద్దిలేటికి చెందిన ట్రాక్టర్ గడ్డి, దండె పోలిరెడ్డికి చెందిన 6 ట్రాక్టర్ల గడ్డి, వేమారెడ్డి రాజారెడ్డికి చెందిన 4 ట్రాక్టర్ల గడ్డి, ముత్తుముల జంగంరెడ్డికి చెందిన 2 ట్రాక్టర్ల గడ్డి పూర్తిగా దగ్ధమైంది. మంటలు ఆర్పేందుకు గ్రామస్థులు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. గిద్దలూరు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వటంతో వాహనం వచ్చేసరికి గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి. ఈసంఘటనలో నష్టం సుమారు రూ.2 లక్షలు వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

మసీదులో సీసీ కెమెరాల ధ్వంసంపై ఫిర్యాదు


ఫిర్యాదు చేస్తున్న మసీదు కమిటీ సభ్యులు

కంభం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కందులాపురంలోని హజరత్ బిలాల్ మసీదులో ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అదే మసీదులో కమిటీ సభ్యులమని చెప్పుకుంటున్న కొంత మంది ధ్వంసం చేశారని బుధవారం మసీదు కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మసీదులో ఎవరూ లేని మధ్యాహ్న సమయంలో సీసీ కెమెరాలు, హార్డ్ డిస్క్, మానిటర్, కేబుల్స్‌ను ధ్వంసం చేసి పక్కనే ఉన్న ప్రభుత్వ వైద్యశాల వెనుక పడవేశారని తెలిపారు. మసీదులో ప్రార్థనలు చేస్తూ ఉపవాస దీక్షలు చేస్తున్న వారిపై దాడులు చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అవీ..ఇవీ


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏడీఏ, ఏవో తదితరులు

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

పీసీపల్లి,మార్చి12(ఆంధ్రజ్యోతి): స్థానిక రైతుసేవాకేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఏడీఏ వెంకటరమణ కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు పండించిన కందులను క్వింటా 7,550 రూపాయల మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. అమ్మిన రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో 4నుంచి 6రోజుల్లోపు ప్రభుత్వం నగదు జమచేస్తుందని ఆయన చెప్పారు. సహకార సంఘం ద్వారా కందులను అమ్ముకోదలచిన రైతులు ముందుగా రైతుసేవాకేంద్రంలో కందిపంటను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ప్రకాశరావు, ఏఈవో పుల్లయ్య, సహకార సంఘం సిబ్బంది, స్టాఫ్ అసిస్టెంట్ పాశ్వా, నరేంద్ర, వీఏఏ మనోహర్, రైతులు తదితరులు ఉన్నారు.


ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ సిబ్బంది

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో రోజురోజుకు దోమల బెడద తీవ్రమైంది. దాంతో ప్రజలు సాయంత్రం 6 దాటితే బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా పంచాయతీ కార్యదర్శి జీవీ అరవిందరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణంలోని పలు ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. దాంతో కొంతమేర దోమల ఉధృతి తగ్గినా మళ్లీ షరా మామూలుగానే పరిస్థితి నెలకొంటున్నది. మురుగు కాలువల్లో చెత్తచెదారం వేయకుండా పంచాయతీ చెత్త రిక్షాల్లోనే వేయాలని కార్యదర్శి కోరారు. పట్టణంలో వరుసగా వారం రోజుల పాటు ఫాగింగ్ చర్యలు చేపట్టి, కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


సచివాలయానికి వాటర్ ఫ్రిజ్‌ను అందిస్తున్న ముత్తిరెడ్డి, తదితరులు

సచివాలయానికి ఫ్రిజ్ బహూకరణ

వెలిగండ్ల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సచివాలయంలో తాగటానికి నీటి వసతి లేక ఉద్యోగులు, కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను నియోజకవర్గ టీడీపీ నాయకులు శ్యామల కాశిరెడ్డికి సచివాలయ సిబ్బంది తెలపగా శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో ఫ్రిజ్‌ను బుధవారం సచివాలయానికి టీడీపీ మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్. మహబూబ్ బాషా మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు వేసవిలో మంచినీటి కోసం ఫ్రిజ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రాజశేఖర్, సంధ్య, ఖాజ, శివ, మునయ్య పాల్గొన్నారు.


పదోతరగతి విద్యార్థులకు
పరీక్ష సామగ్రిని అందజేస్తున్న టీడీపీ నాయకుడు ఆంజనేయులు

'పది'లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

● టీడీపీ నాయకుడు ఆంజనేయులు

దొనకొండ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తల్లితండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తేవాలని టీడీపీ మండల నాయకుడు మోడి ఆంజనేయులు కోరారు. దొనకొండలోని జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన దాదాపు 200 మంది పదవ తరగతి విద్యార్థులకు టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు పర్యవేక్షణలో స్వంత నిధులతో సమకూర్చిన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీబాక్సులు, పెన్సిల్స్ తదితర వస్తువులను బుధవారం అందజేశారు. విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ అందించిన టీడీపీ నాయకుడు మోడి ఆంజనేయులును పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్మతోటి సుబ్బారావు, షేక్ తోహీద్, కోటపాటి రామారావు,చెంచయ్య, పి.అనంతరాములు, షేక్ సద్దాం, నక్కా నారాయణ , పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణానికి అదనపు ఆర్థిక సహాయం

కురిచేడు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణశాఖ తరపున గృహాలు నిర్మించుకుంటూ ఆర్థిక సమస్యలతో మధ్యలో ఆగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు గృహనిర్మాణ శాఖ ఏఈ మనోహర్ బాబు తెలిపారు. మండలంలో ఎస్సీ లబ్ధిదారులు 199 మందికి రూ.50 వేలు లెక్కన, ఎస్టీ లబ్ధిదారులకు రూ. 75 వేల లెక్కన, బీసీ సామాజిక వర్గానికి చెందిన 107 మంది రూ. 50 వేలు చొప్పున అందించనున్నట్లు ఏఈ తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని గృహాలు పూర్తి చేసుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఆయన కోరారు.

ఎన్‌ఎస్పీ నీటి పథకం నిర్వీర్యం


నిల్వ సామర్థ్యం కోల్పోయిన చెరువు

పనిచేయని ఫిల్టర్ బెడ్లు

వైసీపీ పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం

దర్శి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): దర్శి ఎన్ఏపీ రక్షిత మంచినీటి పథకం అస్తవ్యస్తంగా మారింది. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక పథకం నిర్వీర్యం అయిపోయింది. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి నిధులు కూడా విడుదల చేయలేదు. దీంతో 122 గ్రామాలకు మంచినీరు అందించే రక్షిత మంచినీటి పథకం నిర్వీర్యమైంది. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఎన్ఏపీ చెరువు పూడిక తీయకపోవటంతో నిల్వ సామర్థ్యం కోల్పోయింది. ఫిల్టర్ బెడ్లు ఎంతోకాలంగా పని చేయటం లేదు. వైసీపీ పాలకులు ఫిల్టర్ బెడ్ల మరమ్మతుల గురించి పట్టించుకోకుండా ఐదేళ్లు ప్రజలకు రా వాటర్ అందించారు. పైపులైన్లు తరచూ పగిలిపోతున్నాయి. ఓవర్ హెడ్ ట్యాంకులు కూలే దశకు చేరాయి. ప్రస్తుతం కూడా ఫిల్టర్‌బెడ్లు పనిచేయకపోవటంతో స్వచ్ఛమైన నీరు సరఫరా చేయలేక పోతున్నారు. దీంతో స్కీమ్ పరిధిలోని అనేక గ్రామాలకు మంచినీరు సక్రమంగా అందటం లేదు. వేసవిలో శివారు గ్రామాలకు మంచినీరు అందక ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంటుంది.


ఏళ్ల తరబడి పూడిక తీయక నిల్వ సామర్థ్యం తగ్గిన ఎన్ఏపీ చెరువు


కూలే దశకు చేరిన దర్శి ఓవర్‌హెడ్ ట్యాంక్

పలు గ్రామాలకు అందని మంచినీరు

పథకం నిర్వీర్యం కావటంతో పలు గ్రామాలకు మంచినీరు అందటం లేదు. మండలంలోని తూర్పుచౌటపాలెం, సామంతపూడి, నిమ్మారెడ్డిపాలెం గ్రామాలతో పాటు దర్శి పట్టణంలోని అనేక ప్రాంతాలకు నీరందటం లేదు. అదేవిధంగా స్కీమ్ పరిధిలోని శివారు ప్రాంతాలకు సక్రమంగా నీరు చేరటం లేదు. అధికారులు అప్రమత్తమై పటిష్ట చర్యలు తీసుకోకపోతే ఈ వేసవిలో తీవ్ర తాగునీటి సమస్య ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుంది. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున రక్షిత నీటి పథకంపై స్పందించి వీలైనంత త్వరగా ఫిల్టర్ బెడ్లు, పైపులైన్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

రేపు కనకదుర్గమ్మ తిరునాళ్ల

ఆ రోజు ప్రత్యేక పూజలు, అన్నదానం



తిరునాళ్లకు ముస్తాబైన అమ్మవారి ఆలయం (ఇన్‌సెట్లో) కనకదుర్గమ్మ

దొనకొండ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): దొనకొండలోని కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో తిరునాళ్ల వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించేందుకు ధర్మకర్త ధనివేలు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోరిన వారికి వరాలిచ్చే కొంగు బంగారంలా దొనకొండ కనకదుర్గమ్మ అమ్మవారుగా ప్రజల్లో ప్రగాఢ నమ్మకం. రెండేళ్లుగా ప్రతి శుక్రవారం ఉదయం నుంచి నిర్వహించే ప్రత్యేక పూజల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటారు. దాతల సహకారంతో నిర్వాహకులు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిరంతరం కొనసాగిస్తున్నారు. వేడుకల సందర్భంగా ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకాలు, అర్చన హారతి కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. 9 గంటల నుంచి సామూహిక కుంకుమ పూజలు, మధ్యాహ్నం 12 గంటల నుంచి దాతల సహకారంతో భారీ అన్నదానం, ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. తిరునాళ్ల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయంను సర్వాంగసుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఆరోజు సాయంత్రం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాటకచేరీలు, కోలాటాలు, భజనలు తదితర పలు సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు చేయనున్నారు.

మిరప తోటల పరిశీలన


నాయుడుపాలెంలో మిరప తోటను పరిశీలిస్తున్న ఏవోలు ఫరూక్, శేషమ్మ తదితరులు

ముండ్లమూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం, నాయుడుపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతులు సాగు చేసిన మిరప పంటను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి ఫరూక్, జిల్లా వనరుల కేంద్రం డీఆర్‌సీ ఏవో శేషమ్మ పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వేసవిలో లోతు దుక్కులు దున్నుకోవటం వలన అనేక చీడ పీడలను నివారించ వచ్చన్నారు. ఖరీఫ్ పంట కాలంకు ముందే పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసి భూమిలో కలియ దున్నటం వల్ల భూసారాన్ని సహజంగా పెంచు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు వీ రాము, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బిందు సేద్యంతో నీటి ఆదా

తాళ్లూరు : బిందు సేద్యంతో నీటిని పొదుపు చేయవచ్చని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు తెలిపారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. బిందు సేద్యం వల్ల నీటిఆదాతో పాటు ఎరువుల వాడకం కూడా తగ్గుతుందన్నారు. మిరప పంటకు ఇన్‌లైన్ డ్రిప్ చాలా అనువుగా ఉంటుందన్నారు. డ్రిప్‌తోపాటు మల్చింగ్ కూడా అనుసరించినట్లయితే కలుపునివారణ, రసంపీల్చే పురుగుల తీవ్రత తగ్గుతుందన్నారు. మిరపలో నాణ్యమైన కాయ ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ అశోక్ , రైతులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

కనిగిరి : ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం రాయితీతో పరికరాలు, మిషన్లు అందిస్తామని ఉద్యాన, వ్యవసాయశాఖ ఏవో జ్యోష్ణాదేవి, అంజలీభాయిలు అన్నారు. మండలంలోని చీర్లదిన్నె, బల్లిపల్లి గ్రామాల్లో బుధవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగం రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యానపంటలు వేసే రైతులకు 50శాతం రాయితీతో స్ప్రేయర్‌లు, మినీ ట్రాక్టర్‌లు, ఇతర పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు వెంకటసుబ్బయ్య, హబీబ్, జిలాని, రైతులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి చేరిన నరసరావుపేట వృద్ధుడు

కురిచేడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని లింగంగుంట కాలనీ రామాలయం వద్ద గత కొద్దిరోజులుగా అనాథలా జీవిస్తున్న ఓ వ్యక్తిని కురిచేడు మండలం పడమర వీరాయపాలెం కరుణా వృద్ధాశ్రమం డైరెక్టర్ కాశయ్య అక్కున చేర్చుకున్నారు. రామాలయం వద్ద ఉన్న వ్యక్తిని గమనించిన పల్నాడు కలెక్టరేట్ ఉద్యోగి నారాయణ స్వామి కాశయ్యకు సమాచారం ఇచ్చారు. కాశయ్య నరసరావుపేట వెళ్ళి వృద్ధుడిని కలసి అతడి వివరాలు తెలుసుకున్నాడు. అప్పపురం గ్రామానికి చెందిన వెంకయ్యగా తెలిపాడు. అతడిని తన ఆశ్రమానికి తీసుకు వచ్చి సపర్యలు చేసి ఆశ్రమంలో ఉంచాడు. వృద్ధుడి విషయం చెప్పగానే స్పందించి తీసుకెళ్లిన కాశయ్యకు నారాయణ స్వామి ధన్యవాదాలు తెలియజేశారు.

12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలి

కనిగిరి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : 12వ పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేసి ఐఆర్ చెల్లించాలని ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దిరెడ్డి, ఆర్‌వీఎల్ నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెన్షనర్‌లకు తగిన న్యాయం చేయకపోతే ఈనెల 17న రెవిన్యూ అధికారులకు నిరసన వినతి పత్రాల అందజేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

సమన్వయ కమిటీ మెంబర్‌గా మాదాసు

పీసీపల్లి,మార్చి12(ఆంధ్రజ్యోతి):జనసేన పార్టీ పిఠాపురంలో నిర్వహించనున్న ఆవిర్భావ సభకు కనిగిరి నియోజకవర్గానికి సంబంధించి సమన్వయ కమిటీ మెంబర్‌గా మాదాసు రమేష్‌ను ఆ పార్టీ నియమించింది. మొత్తం ముగ్గురు సభ్యులను ఎంపిక చేసిన పార్టీ అందులో రహీముల్లా, సుబ్బరాయుడితో పాటు రమేష్‌ను నియమించారు. ఆ మేరకు పార్టీ కార్యాలయం నుంచి సమాచారం అందిందని రమేష్ తెలిపారు.

వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ విడుదల

కురిచేడు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మండలంలో వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ విడుదల అయినట్లు మండల వ్యవసాయాధికారి మధుబాబు తెలిపారు. కురిచేడు మండలానికి రూ. 461 లక్షలు విడుదల అయినట్లు తెలిపారు. మొత్తం 29 మందికి ,13 ట్రాక్టర్ సామాన్లు, 16 మంది పంపులకు సబ్సిడీ ఉన్నందున రైతులు వీఏఏలను కలసి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

వైసీపీ అవిర్భావ వేడుకలు

దొనకొండ, మార్చి 12(ఆంధ్రజ్యోతి): స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని దివంగత వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి నేతృత్వంలో ఆపార్టీ 15వ అవిర్భావ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కృష్ణారెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కేకు కట్ చేసి అభిమానులకు, ప్రజలకు పంపిణీ చేశారు.

తాళ్లూరులో..

తాళ్లూరు, : మండల కేంద్రమైన తాళ్లూరులో వైసీపీ ఆవిర్భావేడుకలు బుధవారం జరిగాయి. ముందుగా వెల్లంపల్లిరోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, శ్రేణులు పాల్గొన్నారు.

కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులను ఆదుకోవాలి

తాళ్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వంట తయారు చేసే కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులకు పెరిగిన నిత్యావసర వస్తువులకు అనుగుణంగా గౌరవ వేతనం పెంచి ఆదుకోవాలని ఏపీటీఎఫ్ మండల గౌరవాధ్యక్షులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి,అధ్యక్షుడు జి.నాగరాజు,ప్రధానకార్యదర్శి ఎన్.శ్రీనివాసరావులు బుధవారం ఒకప్రకటనలో కోరారు.

కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించాలి

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వివిధ రకాల సచివాలయాల సర్వేలు, గ్రామ పంచాయతీకి సంబంధించిన పనుల టార్గెట్‌లతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర పని ఒత్తిడికి గురౌతున్నారని, పని భారాలను తగ్గించాలని కోరుతూ ఎంపీడీవో ఎల్. బ్రహ్మయ్యకు పంచాయతీ కార్యదర్శులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీ అరవిందారెడ్డి, కృష్ణమూర్తి, రాజగోపాల్, నాగేశ్వరరావు, హరినారాయణ, జానీ, రాం బ్రహ్మం ఆదాంబీ, మనోజ్, లక్ష్మీ, బేబిలు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎస్టీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం మండల కారదర్శి షేక్ ఖాదర్‌బాష డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై ప్రజాచైతన్యయాత్రలో భాగంగా స్థానిక గణేష్‌నగర్, ఎస్టీ కాలనీలలో బుధవారం పర్యటించి వారి సమస్యలను తెలుసుకొన్నారు. తక్షణమే కాలనీల్లో సైడ్ కాలువలు, వీధిలైట్లు, నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వెంకటేశ్వర్లు, వై .వీరనారాయణ, కే శంకర్, మాలకొండయ్య, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జేవీవీ నాయకుడు గయాజ్

ఏకాగ్రతతో ఉత్తమ ఫలితాలు సాధ్యం

● జేవీవీ నాయకుడు గయాజ్

కనిగిరి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఏకాగ్రతతోనే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జేవీవీ నాయకులు గయాజ్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజులో 24గంటలు ఉంటే 17గంటల పాటు చదువుకోవటానికి సమయాన్ని కేటాయించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉజ్వలమైన భవిష్యత్తుతో రాబోయే తరాలకు రోల్‌మోడల్‌గా నిలవాలని సూచించారు. తల్లితండ్రులు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, అలా మీ భవిష్యత్తు కాకూడదనే లక్ష్యంతో విద్యనభ్యసించాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించటం వలన మంచి ఉద్యోగాలు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. పరీక్షల్లో ప్రశ్నాపత్రాన్ని చూసిన వెంటనే సమాధానాలు రాసేందుకు ప్రయత్నించకుండా ముందుగా పూర్తి సమాధానాలు వచ్చిన ప్రశ్నలను రాయాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన మెలకువలతో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ శోభారాణి, ఎస్ఎంసీ సభ్యులు నాగరాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

● అసైన్డ్ ల్యాండ్‌లో అక్రమార్కుడు ఫెన్సింగ్


ఆక్రమిత ప్రభుత్వ భూమిలో కూలీలతో వేయిస్తున్న ఫెన్సింగ్

పామూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోట్రావులపాడు రెవెన్యూ పరిధిలో 91 సెంట్ల ప్రభుత్వ ఏడబ్యూ ల్యాండ్‌ను ప్రయివేట్ వ్యక్తి ఆక్రమించుకొనేందుకు కూలీలతో ఫెన్సింగ్ కార్యక్రమాలు చేపడుతున్నాడు. అడ్డుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది చోద్యం చూస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. సర్వేనెంబర్ 167/3లో 91 సెంట్ల ప్రభుత్వ అనాధీన భూమి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడి ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నా అధికారులు అలసత్వాన్ని వీడటం లేదు. దీంతో ఆక్రమణదారుడు ఫెన్సింగ్‌పనులు చేపడుతున్నాడు, సర్వేనెంబర్‌లో మొత్తం 4ఎకరాల భూమి ఉండగా 3ఎకరాల పది సెంట్లు కోర్టు వ్యవహారంలో ఉన్నది. మిగిలిన 90 సెంట్ల ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ వేస్తున్నాడని గ్రామస్థులు రెవిన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడం, గ్రామ వీఆర్వో అనారోగ్యంతో సెలవులో ఉండటాన్ని అనువుగా మార్చుకొని ఫెన్సింగ్ పనులు చేపట్టాడని గ్రామస్థులు తెలుపుతున్నారు.

యువత పోరు కాదు - వైసీపీ ఉనికికి పోరు

● టీడీపీ దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి విమర్శ

దర్శి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ మనుగడ కోసం ఫీజు రియింబర్స్‌మెంట్ పేరుతో డ్రామాలాడుతున్నదని టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ అమలు చేయకుండా, ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా ఐదేళ్లు గడిపిన నేతలకు ఇప్పుడు ఆందోళన చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం విద్యార్థుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. వారికి చెల్లించాల్సిన రూ.4,271 కోట్లు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా వైసీపీ పాలకులు నిర్లక్ష్యం చేసి ఇప్పుడు ఆందోళనకు దిగటం సిగ్గుచేటన్నారు. యువత, విద్యార్థులు అన్నీ విషయాలు గమనిస్తున్నారని, వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. చిన్నారులకు గుడ్లు పేరుతో రూ. 200 కోట్లు, చిక్కీలకు రూ.60 కోట్లు బకాయిలు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.788 కోట్లు ఫీజు బకాయిలు మంజూరు చేసిన విషయం వైసీపీ నాయకులు గుర్తించే లేదా అని ఆమె ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో పెను మార్పులు తెచ్చి మెరుగైన విద్యను అందించేందుకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే డీఎస్సీ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. వైసీపీ నాయకులు చెబుతున్న అబద్ధాల ప్రచారాన్ని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆమె స్పష్టం చేశారు.

తహసీల్దార్ కార్యాలయంలో నిఘా నేత్రాలు


తహసీల్దార్ కార్యాలయం ముందు, (ఇన్‌సెట్లో) లోన ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలు

ముండ్లమూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం సీసీ కెమెరాలు(నిఘా నేత్రాలు) ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయాలకు సీసీ కెమెరాలు మంజూరు చేసింది. అందులో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఎల్. లక్ష్మీనారాయణ తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం వల్ల కార్యాలయంలో జరిగే సంఘటనలు, ఉద్యోగ విధులు జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. మొత్తం కార్యాలయంలో నాలుగు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

డీలర్ మృతికి ఎమ్మెల్యే ఉగ్ర సంతాపం

పీసీపల్లి,మార్చి12(ఆంధ్రజ్యోతి):లక్ష్మక్కపల్లి డీలర్ హఠాన్మరణం తీవ్ర బాధాకరమని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లి రేషన్‌షాపు డీలర్ అయిన బద్దెల మాలకొండారెడ్డి(85) అనారోగ్యంతో మృతి చెందాడు.మాలకొండారెడ్డి మృతి వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే ఉగ్ర మాలకొండారెడ్డి తనయుడికి ఫోన్ చేసి మృతికి గల కారణాలు తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. మాలకొండారెడ్డి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మండలంలోని పలువురు డీలర్లు, ఎమ్మెల్యే పీఏ ప్రసాద్ రెడ్డి తదితరులు మాలకొండారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
బాపట్ల జిల్లా వార్తలు
గురువారం 13 మార్చి 2025



మామూళ్ల... కిక్



మత్తులో పల్లెలు..

బాపట్ల జిల్లాలో 700, ఉమ్మడి గుంటూరు జిల్లాలో పదివేలకు పైగా బెల్టు షాపులు ఉన్నట్లు తెలుస్తుంది. పల్నాడు జిల్లా పరిధిలోని ఓ ప్రజా ప్రతినిధి గ్రామంలో ఆరు మద్యం బెల్ట్ షాపులు ఉన్నాయి. అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే మంచినీటి సరఫరా లేని ప్రాంతాల్లో కూడా మద్యం అందుబాటులో ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

రోడ్లపైనే మద్యపానం.. ఎక్కడంటే అక్కడ బెల్ట్ దుకాణాలు.. కావాల్సిన మద్యం ఎనిటైం డోర్ డెలవరీ.. యథేచ్ఛగా ఎమ్మార్పీ ఉల్లంఘనలు.. వేళలు పాటించని దుకాణదారులు.. శృతి మించిపోతోన్న మందు బాబుల ఆగడాలు.. అయినా అటు పోలీసు.. ఇటు ఎక్సైజ్ అధికారులకు పట్టడంలేదు. ప్రజలు మద్యం ఇబ్బందులపై ఫిర్యాదులు చేస్తున్నా ఆయా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటంలేదు. మద్యం దుకాణదారుల నుంచి వసూలు చేసే మామూళ్లే ఇందుకు కారణమని తెలుస్తోంది. మామూళ్లు దండుకోవడంలో బిజిబిజీగా ఉన్న ఎక్సైజ్, పోలీసు శాఖలు మద్యం అక్రమాలపై దృష్టి సారించడంలేదన్న ఆరోపణలు వస్తున్నాయి. అడిగినంత ఇవ్వండి.. అమ్ముకోండని అధికారులు అభయం ఇస్తుండటంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మద్యం వ్యాపారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కేస్తున్నారు. ఆయా శాఖలు దుకాణానికి నగదు ఫిక్స్ చేసి మరీ నెలవారీగా వసూలు చేస్తున్నారు. మద్యం వ్యాపారులు మామూళ్లు ఇవ్వడం సర్వసాధా రణమైనా ప్రస్తుతం ఆ మొత్తాన్ని అమాంతం పెంచేశారు. దీంతో ఆ భారాన్ని వ్యాపారులు మద్యం విక్రయాలు, ఎమ్మార్పీ పెంచి అమ్ముకోవడంతో సరిపెట్టుకుంటున్నారు. ఈ కారణంగానే మూడు జిల్లాల్లో మద్యం అక్రమాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని తెలుస్తోంది.

- అడిగినంత ఇవ్వండి.. అమ్ముకోండి
- వ్యాపారులను పిండేసేలా అధికారుల దందా
- పల్నాడు జిల్లాలో దుకాణానికి రూ.50 వేలు ఫిక్స్
- బాపట్ల జిల్లాలో రూ.25 వేలుగా నిర్ణయించి వసూలు
- గుంటూరులో రూ.20 వేలు వసూలు చేస్తున్న పోలీసులు
- చెప్పినంత ఇవ్వకుంటే కేసులు.. దాడులని బెదిరింపులు
- మామూళ్ల వసూళ్లలో ఎక్సైజ్, పోలీసు శాఖలు బిజీబిజీ
- నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

మద్యం అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్, పోలీసు శాఖలది. అయితే జిల్లాలో ఎక్కడా ఆ పరిస్థితి లేదు. ఒకవిధంగా చూస్తే మద్యం వ్యాపారుల అక్రమాలకు అధికారులే అండగా ఉన్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే జిల్లా కేంద్రం, మారుమూల పల్లె అన్న తేడా లేకుండా మద్యం విక్రయాలు.. మందు బాబుల ఆగడాలు శృతి మించుతున్నాయి. మద్యం వ్యాపారులను పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు పిండేస్తున్నారు. దుకాణాలను దక్కించుకునేందుకు ఇప్పటికే తడిసిమోపెడైన ఫీజులతో వ్యాపారులు అల్లాడిపోతున్నారు. ఈ పరిస్థితుల్లోనూ వసూళ్ల దందాతో అధికారులు వ్యాపారులను పిండేస్తున్నారు. అడిగినంత చెల్లిస్తే మీరు ఏం చేసుకున్నా పట్టించుకోం.. లేకపోతే కేసులు పెడతామని పోలీసులు, దాడులు చేస్తామని ఎక్సైజ్ అధికారులు వ్యాపారులను బెదిరించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో చేసేదేమీ లేక మద్యం వ్యాపారులంతా సిండికేట్‌గా మారి అధికారులకు నెలవారీగా మామూళ్లు సమర్పించుకుంటున్నారు. మామూళ్ల మత్తులో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తూగుతుండగా వ్యాపారులు యథేచ్ఛగా బెల్ట్ షాపులను నిర్వహించుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 337 మద్యం దుకాణాలు, 159 బార్లు ఉండగా వసూళ్ల మొత్తం నెలకు సుమారు కోటి రూపాయలపైనే ఉన్నట్లు తెలుస్తోంది. నెలకు రూ.20 వేలు చెల్లించాల్సిందేనని పట్టుబడుతూ అలా చెల్లించని వారిని లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఇబ్బంది పెడుతున్నట్లు వ్యాపారులు వాపోతున్నారు. అమాంతం పెంచగా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అధికారులు పంచుకుంటున్నట్లు సమాచారం. పల్నాడు జిల్లా పరిధిలోని వ్యాపారుల నుంచి ఎక్సైజ్ శాఖలో ఉన్న మూడు విభాగాలతోపాటు పోలీస్ శాఖ కూడా మామూలు వసూలు చేస్తున్నట్లు (మిగతా 6వ పేజీలో)

* గుంటూరు ప్రతి మద్యం దుకాణం నుంచి నెలకు రూ.20 వేలుగా మామూళ్లను పోలీసు శాఖ ఫిక్స్ చేసినట్లు సమాచారం. గతంలో ప్రతి షాపు నుంచి నెలకు రూ.10 వేలను అందజేసే వారు. అయితే తాజాగా కొంత మంది పోలీసు అధికారులు ఈ మామూళ్ల మొత్తాన్ని అమాంతం పెంచేశారు. నెలకు రూ.20 వేలు చెల్లించాల్సిందేనని పట్టుబట్టారు.
* పల్నాడు జిల్లాలో మద్యం షాపుల మామూళ్ల దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది ఒక్కొక్క షాపు నుంచి నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేలు వసూలు చేస్తున్నారు ఎక్సైజ్, పోలీస్ శాఖలు నెలవారీగా మామూళ్ల వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.
* బాపట్ల జిల్లాలో మద్యం దుకాణదారులకు నెల వారీగా ఎక్సైజ్‌శాఖ మామూళ్లను ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఒక్కో దుకాణం నుంచి రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బెల్ట్ దుకాణాల నుంచి కూడా ప్రత్యేకంగా నగదు సూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేసిన మొత్తం నెలకు దాదాపు రూ.30 లక్షల వరకు ఉన్నట్లు మద్యం షాపుల యజమానులే చెబుతున్నారు.

బరితెగింపు

గ్రామాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే బెల్టుతీస్తాం.. ఎమ్మార్పీ నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం.. మద్యం విషయంలో నేతల జోక్యాన్ని సహించేది లేదు.. అని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరికలు చేసినా క్షేత్రస్థాయిలో ఎక్కడా వాటిని పట్టించుకున్న నాయకులు కానీ, అధికారులు కానీ లేరు. పైగా దాదాపు ప్రతి గ్రామంలో ఒకటికి మించి బెల్ట్ షాపులను ఏర్పాటు చేయడం ఒక ఎత్తయితే, లైసెన్సు మద్యం షాపుల యజమానలే నేరుగా మద్యాన్ని గ్రామాల్లో డెలివరీ చేయడం బరితెగింపునకు నిదర్శనంగా కనబడుతోంది.

వేంకటేశ్వరుని కల్యాణం చూతము రారండి...




టీటీడీ ఆధ్వర్యంలో రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శనివారం జరగనున్న వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ కల్యాణానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్న దృష్టా ఏర్పాట్లను బుధవారం టీటీడీ ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు.



వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో వేస్తున్న భారీ గుడి సెట్టింగ్స్

వసూలు.. 37.06 శాతమే

- 19 రోజుల్లో రూ.399.71 కోట్లు సాధ్యమేనా?
- మున్సిపాల్టీల్లో మందకొడిగా పన్నుల వసూళ్లు
- మొండి బకాయి దారుల కుళాయిల తొలగింపు
- ఆస్తుల జప్తునకు నోటీసులు జారీ చేస్తున్న అధికారులు



మునిసిపాలిటీల వారీగా ఆస్తి పన్ను వసూలు ఇలా

మునిసిపాలిటీ	వసూలు లక్ష్యం (కోట్లలో)	పన్ను వసూలు (కోట్లలో)	వసూలు శాతం (కోట్లలో)
పల్నాడు జిల్లా :			
నరసరావుపేట	20.59	8.68	42.14
చిలకలూరిపేట	22.40	6.54	29.21
వినుకొండ	6.30	4.86	77.17
సత్తెనపల్లి	8.75	3.97	45.35
మాచర్ల	7.63	3.19	41.84
పిడుగురాళ్ళ	6.97	4.09	58.59
దాచేపల్లి	2.49	1.38	55.51
గురజాల	1.90	1.04	54.82
గుంటూరు జిల్లా :			
గుంటూరు	320.52	104.18	32.50
తెనాలి	30.07	15.45	51.37
మంగళగిరి, తాడేపల్లి	48.98	32.21	65.76
పొన్నూరు	7.40	4.31	58.24
బాపట్ల జిల్లా :			
రేపల్లె	6.57	3.78	57.51
బాపట్ల	12.90	5.41	41.91
చీరాల	13.69	7.43	54.31
అద్దంకి	5.12	3.67	71.80

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆర్థిక సంవత్సరం గడువు సమీపిస్తోంది. లక్ష్యం భారీగా ఉంది. అయినా మున్సిపాల్టీల్లో పన్నుల వసూలు మందకొడిగా సాగుతోంది. ఈ నెల 31తో ముగియనున్న ఆర్థిక సంవత్సరానికి ఇంకా రూ.399.71 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటికి 37.06 శాతమే వసూలైంది. గడువు 19 రోజులు మాత్రమే ఉన్నా ఆస్తి, నీటి పన్నుల వసూల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. మున్సిపాల్టీల్లో లక్ష్యాల మేర పన్నుల వసూలు జరగడం లేదు. గుంటూరు కార్పొరేషన్ సహా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని మున్సిపాల్టీలలో రూ.635.16 కోట్ల పన్నుకు ఇప్పటి వరకు రూ.235.45 కోట్లు వసూలైంది. ఆస్తి పన్ను రూ.522.23 కోట్లుకు రూ.210.13 కోట్లు, నీటి పన్ను రూ.112.93 కోట్లకు రూ.25.32 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఆస్తి పన్ను వసూలు 40.23, నీటి పన్ను 22.42 శాతాలుగా నమోదయ్యాయి. మొండి బకాయిదారుల కుళాయి కనెక్షన్లను గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులు తొలగిస్తున్నారు. అయినా వారిలో చలనం అంతగా ఉండటంలేదు. ఆస్తుల జప్తునకు నోటీసులను జారీ చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మొండిబకాయిదారుల్లో మార్పు వచ్చి పన్నులు చెల్లించేందుకు ముందుకు వస్తారని అధికారులు ఎదురుచూస్తున్నారు. గడువు సమీపిస్తున్న తరుణంలో పన్నులు చెల్లించేందుకు ఇళ్ల యజమానులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సెలవు రోజుల్లోనూ పన్ను చెల్లింపు కేంద్రాలు పని చేసేలా అధికారులు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశారు. మొండి బకాయిలతో పాటు ప్రభుత్వ సంస్థల పన్ను రూ.కోట్లలో పేరుకుపోయి ఉంది. పన్నుల వసూళ్లపై పర్యవేక్షణ కొరవడటంతో అధికారులు, సిబ్బంది అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో కొన్ని మున్సిపాల్టీలు చతికిల పడుతున్నాయి. మార్చి నెలాఖరు కల్లా నూరు శాతం పన్ను వసూలు చేయాలని ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నా అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. ఖాళీ స్థలాలు, ప్రకటనల పన్ను వసూళ్లలో కూడా జాప్యం జరుగుతున్నది. తాత్కాలిక ఆక్రమణలు, ప్రకటనలకు సంబంధించిన ప న్ను పక్కదారి పడుతున్నది. రాజకీయ పైర వీలతో ఈ పన్ను చెల్లించడం లేదు.

- పల్నాడు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి రూ.10.38 కోట్లు బకాయి ఉంది. ప్రైవేటు ఆస్తులకు సంబంధించి రూ.5.05 కోట్లు బకాయి ఉంది. సత్తెనపల్లిలో ఎఫ్‌సీఐకి సంబంధించి రూ.5.20 కోట్లు బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని చిలకలూరిపేట, నరసరావుపేట, మాచర్ల మున్సిపాల్టీలు పన్ను వసూళ్లలో వెనుకబడి ఉన్నాయి. చిలకలూరి పేటలో 29.21 శాతం లోపే వసూలైంది. వినుకొండ మున్సిపాల్టీ 77.17 శాతం పన్ను వసూలుతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.
- గుంటూరు జిల్లాలో ఆస్తి పన్ను 4.6.97 కోట్లు, నీటి పన్ను రూ.85.65 కోట్లు వసూలు లక్ష్యం కాగా ఆస్తి పన్ను రూ.144.52 కోట్లు, నీటి పన్ను రూ.17.84 కోట్లు వసూలు చేశారు. గుంటూరు కార్పొరేషన్, తెనాలి మున్సిపాల్టీలో పన్నుల వసూలు దారుణంగా ఉంది. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం (మిగతా 6వ పేజీలో)

శింగరకొండ

తిరునాళ్లు ప్రారంభం

- ఆంజనేయస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి గొట్టిపాటి
- అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానన్న రవికుమార్

అద్దంకి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. భక్తుల జయజయధ్వానాల మధ్య మంత్రి గొట్టిపాటి రవికుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి తిరునాళ్ల ఉత్సవాలను, గజవాహనసేవను ప్రారంభించారు. తొలుత మంత్రి, ఈవో తిమ్మానాయుడితో కలిసి ఆంజనేయస్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శింగరకొండ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత శింగరకొండలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా సమీక్షిస్తానని



ఆంజనేయస్వామికి పట్టువస్త్రాలు తీసుకువెళ్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

చెప్పారు. నామ్ రోడ్డులో 99 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహం నుంచి గుడి ముందుగా భవనాసి చెరువు కట్ట వరకు రోడ్డు విస్తరణ, దేవాలయానికి కొండపై భూమి కేటాయింపు తదితర అంశాలపై ప్రతిపాదనలు తయారు చేసి అందజేస్తే సంబంధిత శాఖల మంత్రులతో మాట్లాడి మంజూరుకు కృషి చేస్తానన్నారు. సుమారు రూ.7 కోట్లతో చేపట్టిన రాతి ముఖ మండపం ప్రారంభం, కుంభాభిషేకం మే 19న శృంగేరి పీఠాధిపతుల ఆధ్వర్యంలో జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రధాన తిరునాళ్ల ఈ నెల 14 శుక్రవారం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి, వేదపండితులు, పూజారులు, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



- ఏటా రూ.కోట్లలో నష్టపోతున్న రైతులు
- ఆగని బిల్-టూ-బిల్, మచ్చు, దొడ్డికాపలా దొంగతనాలు
- ఎన్ని ప్రభుత్వాలు, అధికారులు మారినా అరికట్టలేని దుస్థితి

యార్డులో దోపిడీ

గుంటూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిని ఎదిరించి.. తెగుళ్లను అధిగమించి.. ఆరుగాలం రెక్క ల కష్టంతో రైతులు మిర్చి సాగు చేస్తుండగా.. యార్డుకు వచ్చిన వారు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వాలు, పాలకవర్గాలు మారినా... అధికారులు ఎంతమంది వచ్చినా గుంటూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులను దోపిడీ చేసే విధానాలకు అడ్డుకట్ట పడటంలేదు. యార్డులో వేళ్లూనుకొనిపోయి ఉన్న విధానాలను రూపుమాపడం ఎవరి తరం కావడం లేదు. బిల్-టూ-బిల్, మచ్చుకాయలు తీసుకోవడం, దొడ్డి కాపలాదారులు టిక్కీలను కోసి కాయలను దొంగలించడం వంటి విధానాలు యథాతథంగానే కొనసాగుతున్నాయి. గతంలో చైర్మన్‌లుగా విధులు నిర్వహించిన మన్నవ సుబ్బారావు, నిమ్మకాయల రాజనారాయణ, మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు హ యాంలో కొన్ని రోజుల పాటు మచ్చు కా యలు తీయనీయకుండా, యార్డులోకి ఇతరులు ప్రవేశించకుండా అడ్డుకున్నారు. దొంగతనంగా తీసుకొచ్చిన మిరపకాయలను యార్డు వెలుపల కొనుగోలు చేస్తున్న దుకాణాలను కూడా మూసేయించారు. దాంతో కొంతమంది నేతలు హమాలీలను ఎగదోసి యార్డులో ధర్నాలు, ఆందోళనలు, ఆఫీసులపై దాడులు చేయించారు.

- యార్డులో ఆర్థిక స్తోమత తక్కువగా ఉన్న వ్యాపారుల వద్దకు వచ్చే బడా వ్యాపారులు పరం పేరుతో బిల్ చేస్తున్నారు. రైతు వద్ద అధికారికంగా 2 శాతం, అనధికారికంగా మరో 2 నుంచి 3 శాతం కమీషన్ వసూలు చేసి ఇద్దరు పంచుకుంటున్నారు. ఈ బిల్-టూ-బిల్ వ్యాపారం నిత్యం జరుగుతూనే ఉంటుంది.
- రైతులు తీసుకొచ్చిన మిర్చిని ఎగు మతిదారులకు చూపించేందుకు టిక్కీలు కోసి ప్లాట్‌ఫాంపై హమాలీలు కుప్ప పోస్తారు. కొనుగోళ్ల తర్వాత ఒక్కో లాట్ నుంచి కేజీలకు కేజీల మచ్చుకాయలు తీసుకుంటున్నారు. మచ్చుకాయలు తీసిన తర్వాతనే కాటాలు జరుగుతాయి. దీంతో ఇటు కమీషన్ వ్యాపారి, అటుఎగుమతి దారుడికి ఎలాంటి నష్టం ఉండదు. రైతే నష్టపోతున్నాడు.
- రైతులు తీసుకొచ్చిన మిర్చి విక్రయం జరగకపోతే మరుసటి రోజు కోసం దొడ్డి కాపలాదారులకు కాపలాగా పెట్టుకోవాలి. ఇందుకు టిక్కీకి నిర్ణయించిన కాపలా ఫీజుని వారికి రైతులు చెల్లించాలి. దొడ్డికాపలాదారులు రాత్రివేళ టిక్కీలు కోసి దొంగతనంగా కాయలు బయటకు తరలిస్తున్నారు.

ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

నరసరావుపేట రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఈతకు వెళ్లిన ఇద్దరి యువకులు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన నరసరావుపేట మండలం పెట్లూరు వారి పాలెం వద్ద చిలకలూరి పేట మేజర్ కాల్వలో బుధవారం చోటుచేసుకుంది. చెన్నైపాలెం తేజ్ కుమార్(19), బొరుగొర్ల వెంకటగోపి(22) అనే యువకులు మృతి చెందా రు. ఇందుకు సంబంధించిన వివరాలు.. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం మాచవరం గ్రామానికి చెందిన ఏఎంరెడ్డి కళాశాలలో తేజ్‌కుమార్ పాలిటెక్నిక్ చదువుతున్నాడు. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం వీరయ్యపాలెం గ్రామానికి చెందిన వెంకటగోపి స్థానిక ఎస్ఈసీ ఇంజ నీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుకుంటున్నాడు. స్నేహితులైన వీరిద్దరూ కోటప్ప కొండ రోడ్డులోని ఓ హాస్టల్ ఉంటున్నారు. స్నేహితులైన మరో ఇద్దరితో కలిసి వీరు చిలకలూరిపేట మేజర్ కాల్వలో ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో తేజ్ కుమార్, వెంకటగోపి లోతుగా ఉన్న కాల్వ దిగారు. ఎంతసేపటికీ పైకి రాక పోవడంతో స్నేహితులు సమీపంలోని రైతులకు సమాచారం ఇచ్చారు. వారంతా కలిసి కాల్వలో గాలించినా ఆచూకీ లభించలేదు. సమాచారం అందుకున్న నరసరావుపేట రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం నరసరావు పేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





మృతి చెందిన తేజ్‌కుమార్, వెంకటగోపి



45 కిలోల పులిహోరతో వేంకటేశ్వరుని ప్రతిమ

ఘనంగా వీరరాఘవస్వామి బ్రహ్మోత్సవాలు

చీరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వేదవల్లి, కనకవల్లి తాయార్ల సమేత శ్రీ వీరరాఘవస్వామి దేవస్థానంలో బుధవారం ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో మూల విరాట్‌కు ఎదురుగా 45 కిలోల పులిహోరతో వేంకటేశ్వరుని ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై పూజలు నిర్వహించారు. పులిహోర ప్రతిమను చూసేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి

నల్లమడ రైతు సంఘం నిరసన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు రాజమోహన్‌రావు, రైతులు

పర్చూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వైట్‌బర్లీ పొగాకు సాగుచేసుకున్న రైతులను ఆదుకోవాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు కొల్లా రాజమోహన్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో నల్లమడ రైతు సంఘం ఆధ్వర్యంలో మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాది పొగాకు పంట ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు వేల ఎకరాల్లో అధిక పెట్టుబడులు వెచ్చించి వైట్‌బర్లీ పొగాకును వేశారన్నారు. కూలీల కొతరతో సగం పంట పొలాల్లోని నష్టపోవాల్సి వచ్చిందన్నారు. చేతికి వచ్చిన అరకొర పంటకు సరైన ధరలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి బర్లీ పొగాకును టుబాకో బోర్డు పరిధిలోకి చేర్చి మద్దతు ధరను ప్రకటించాలని కోరారు. అలాగే మిర్చి రైతులకు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ పి.బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ విజయ్ కుమార్, చుండూరి రంగారావు, కోటా హరిప్రసాద్, ఒగ్గిశెట్టి నరసింహం, కాకానీ వీరయ్య చౌదరి, వెంకటేశ్వర్లు, షేక్ మహ్మద్‌బాషా, మస్తానరావు, జాలాది సుధీర్, మల్లా శ్రీనివాసరావు, నరసింహులు, నరిశెట్టి బాబు, సాంబయ్య, ఆదియ్య పాల్గొన్నారు.

త్వరలో పరిపాలనలో మార్పులు

జనసేన పార్టీ నేత స్వాములు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్వాములు, ఇతర నాయకులు

చీరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : త్వరలో జనసేన పార్టీకి సంబంధించి నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమాలు, పరిపాలనలో మార్పులు ఉంటాయని జనసేన పార్టీ నేత ఆమంచి స్వాములు అన్నారు. బుధవారం రోటరీ సమావేశం హాలులో చలో పిఠాపురం పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానికంగా టీడీపీ కూటమితో స్నేహభావంతో సాగుతామన్నారు. ఎమ్మెల్యే కొండయ్య ప్రజల కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురంలో 14న జరిగే పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తనతో పాటు ఆవిర్భావ సభకు నియోజకవర్గ సమన్వయకర్తలుగా గూడూరు శివరామప్రసాద్, లక్కాకుల లక్ష్మిని అధిష్ఠానం నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్, మామిడాల శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, నాగలక్ష్మీ, కోటేశ్వరి, భాగ్యలక్ష్మీ తదితర నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యత మెరుగునకు బోధన



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వేటపాలెం(చీరాల), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు విద్యార్థుల నైపుణ్యత మెరుగుపడేలా బోధన చేయాలని ఎంఈవో పురుషోత్తం అన్నారు. బుధవారం మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో కాంప్లెక్సు స్థాయి క్లస్టర్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా డి గ్రేడ్లు దశలో ఉన్నవారిని ఏ గ్రేడ్లు అందుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీఎంవో శ్రీనివాసరెడ్డి, శేఖరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

పంగులూరు : కష్టపడి ఇష్టంతో చదివి మంచి మార్కులను సాధించాలని ఎంపీడీవో స్వరూపారాణి విద్యార్థులను కోరారు. బుధవారం స్థానిక హైస్కూల్లో 10 వతరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు సీకేఎస్ ఆశ్రమం వారు పరీక్షల మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ షడక్ బాబు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని కారు ఢీకొని వ్యక్తికి గాయాలు

బల్లికురవ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సంతమాగులూరు రోడ్డు సోమవరప్పాడు గ్రామ రోడ్డు ఎదురుగా గుర్తు తెలియని కారు మోటార్ బైకిస్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకుపై ఉన్న తంగిరాల చిన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి. సోమవరప్పాడు నుంచి బైకుపై బల్లికురవ వస్తుండగా సంతమాగులూరు రోడ్డు నుంచి వస్తున్న కారు ఢీకొట్టి వెళ్లిపోయింది. గాయాలైన చిన్నను వెంటనే వారి బంధువులు నర్సారావుపేట వైద్యశాలకు తరలించారు.

పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం

- ఆ దిశగా సీఎం చంద్రబాబు అడుగులు
- ఎమ్మెల్యే ఏలూరి
- 12 ఎస్సీకుటుంబాలకు సబ్సిడీతో 14 లక్షల రుణాల పంపిణీ
- 37 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

మార్టూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో ఏళ్ల తరబడి పేదరికంతో బాధపడుతున్న కుటుంబాలను ఆదుకోవాలని, వారు ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మండలంలోని ఇసుకదర్శి ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘంలోని ఎస్సీ కుటుంబాలకు చెందిన 12 మంది మహిళలకు, ఒక్కొక్కరికి రూ.50వేల సబ్సిడీతో, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ.14లక్షల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న 37 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.26 లక్షల 84వేల594 చెక్కులను బాధితులకు స్వయంగా ఏలూరి అందచేశారు. ఇప్పటికి నియోజకవర్గంలో బాధితులకు రూ.3కోట్ల 26 లక్షలు సీఎం సహాయనిధి నుంచి చెక్కులను పంపిణీ చేసినట్లు చెప్పారు.



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రూ.14లక్షల రుణాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్ ఏర్పాటుచేయాలి

నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాలయాలు ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా పిల్లలకు విద్యను అందించాలని నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఎంఈవోలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. ఆయన బుధవారం సాయంత్రం అన్ని మండలాలోని ఎంఈవో, ఎంపీడీవోలు, వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖకు చెందిన అధికారులతో ప్రత్యేకంగా క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మొదటి ఎంపిక ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న లక్ష్యంతో మంత్రి లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. 1 వతరగతి నుంచి 5 వతరగతి వరకు ప్రతి గ్రామంలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేసే విధంగా టీడీపీ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. అదేవిధంగా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే విధంగా వారికి సహకారం అందించాలని, ఆధునిక యంత్ర పరికరాలను సబ్సిడీపై ప్రభుత్వం రైతులకు అందిస్తుందని తెలిపారు.

నేరుగా పొలాలు దగ్గరకు వెళ్లాలని, వారు వేసిన పంటలను పరిశీలించాలని, వ్యవసాయం సాగులో వారికి సూచనలు, సలహాలను అందించాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవలో ఏలూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో మహిళలకు ఆర్థికంగా భద్రతను కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తున్నదని, వారికి టైలరింగ్‌లో శిక్షణనిచ్చే కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత వారికి ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు శాఖలకు చెందిన అధికారులతోపాటు, స్థానిక నాయకులు నాయుడు హనుమంతరావు, కనపర్తి నాగేశ్వరరావు, మిన్నెకంటి రవికుమార్, కామేపల్లి హరిబాబు, గుదే తారకరామారావు, నల్లపనేని రంగయ్య చౌదరి, పొదవీరయ్య, కంభంపాటి హనుమంతరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర లేక వైట్‌బర్లీ రైతుల దిగాలు

పర్చూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : భారీ పెట్టుబడులు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక వైట్ బర్లీ రైతులు దిగాలు చెందుతున్నారు. మరో పక్క చేతికి అందివచ్చిన పంటను అమ్ముకుందామన్నా అరకొర ధరను చూచి రైతులు ఆందోళన చెందుతున్నారు. వైట్ బర్లీ సాగుకు రాష్ట్రంలోనే పర్చూరు ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సాగు చేయడంతోపాటు పరిసర జిల్లాలకు వెళ్లి భూములను కౌలుకు తీసుకొని మరీ సాగు చేస్తూంటారు. బాపట్ల జిల్లా పరిధిలో 60వేల ఎకరాల్లో వైట్‌బర్లీ పొగాకును రైతులు సాగుచేస్తే అందులో అధిక భాగం పర్చూరు నియోజకవర్గం కావడం విశేషం. ఎకరానికి రూ.40వేల వరకు కౌలు చెల్లించి వైట్‌బర్లీ పొగాకును రైతులు సాగు చేస్తున్నారు. వీరిలో అత్యధికులు కౌలుదారులే. వాతావరణ పరిస్థితులు అనుకూలించి దిగుబులు ఆశాజనకంగా ఉన్నా వైట్ బర్లీ సాగు చేసిన రైతులకు నిరాశే మిగిలింది. పంట చేతికి అందివచ్చిన తరుణంలో కూలీల కొరతతో కొంత పంట చేతిలోనే ఎండిపోయింది. దీంతో అధిక శాతం రైతులు అరకొర దిగుబడులకే పరిమితం అయ్యారు. గతేడాది దిగుబడితోపాటు ధర ఆశాజనకంగా ఉండడంతో అధిక విస్తీర్ణంలో వేల ఎకరాల్లో రైతులు వైట్‌బర్లీ పొగాకును సాగు చేసుకున్నారు. గత ఏడాది తక్కువ రకం (లోగ్రేడ్) పొగాకు క్వింటా రూ.14వేల పైచిలుకు అమ్మకాలు సాగాయి. నాణ్యమైన పొగాకు గరిష్ఠంగా క్వింటా రూ.19వేలు పలికింది. ప్రస్తుతం పంట చేతికి వచ్చిన తరుణంలో లోగ్రేడ్ ధర రూ.4వేలకు మించి లేకపోవడం, నాణ్యమైన పొగాకు క్వింటా రూ.9వేలకు మించి లేకపోవడంతో అన్నదాతల గుండెల్లో గుబులు రేకెత్తిస్తుంది. దీంతో వ్యవసాయ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. ఎకరానికి రూ.150 మేర ఖర్చు అయినట్లు రైతులు చెప్తున్నారు. ప్రస్తుతం ఉన్న ధర దిగుబడులను చూస్తుంటే పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించేలా అవసరమైన చర్యలు తీసుకోకపోతే అప్పుల ఊబిలో చిక్కుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఉప్పుటూరులో ధర లేక మండెలుగా ఉంచిన వైట్‌బర్లీ పొగాకు

పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు



ప్రస్తుతం ఉన్న ధరలు చూస్తుంటే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఏమిచేయాలో పాలుపోవడం లేదు. ఎకరం రూ.30వేలు చెల్లించి నాలుగు ఎకరాల్లో వైట్‌బర్లీ పొగాకును సాగు చేశాను. గత ఏడాది లోగ్రేడ్ పొగాకు క్వింటా రూ.14వేలు ఉంటే, ప్రస్తుతం రూ.4వేలకు దిగజారింది. నాణ్యమైన పొగాకును ధరకూడా అంతంత మాత్రంగానే ఉంది.

- కే నాగేశ్వరరావు, తిమ్మరాజుపాలెం

గణనీయంగా పెరిగిన పెట్టుబడులు



గతంలో ఉన్నదూలేని విధంగా ఈసారి కూలీల కొరత తీవ్రంగా వేధించింది. పంట చేతికి అందివచ్చిన తరుణంలో కూలీలు దొరక్క సగం పంట చేలోనే ఎండిపోయింది. దీంతో దిగుబడులు తగ్గాయి. ప్రస్తుతం ఉన్న ధరను చూస్తుంటే ఎకరానికి లక్షలకు పైగా నష్టపోవాల్సి వస్తుంది.

- బైరుశెట్టి మల్లికార్జునరావు, పర్చూరు



మాట్లాడుతున్న ఏవో వెంకటకృష్ణ

మద్దతు ధరకే శనగల కొనుగోలు

అద్దంకిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : శనగలను ప్రభుత్వం పకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాలల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ శనగలుకు మద్దతు ధర రూ.5,650గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. బహిరంగ మార్కెట్‌లో అంతకన్నా తక్కువ ఉంటే ప్రభుత్వం మద్దతు ధర కల్పింస్తుందన్నారు. రబీలో సాగు చేసిన మొక్కజొన్నకు రూ.2225, కందులుకు రూ.7550 క్వింటా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గోనె సంచులను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. పీఎం కిసాన్ పొందుతున్న రైతులు ఇంకా 3 వేల మంది విశిష్ట సంఖ్య కోసం రిజిస్టేషన్ చేయించుకోవాలని, వీరందరూ గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి ఎస్.దీప్తి, ఏఈవో కోటేశ్వరరావు, వీఏఏ అనూష, రైతులు పాల్గొన్నారు.

కనిగిరిలో తగ్గని కాపీయింగ్ జోరు

- ఇన్విజిలేటర్లు రిలీవ్
- ఒకే రోజు 8 మంది డీబార్
- ఆ సెంటర్ల అధికారులకు నోటీసులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో కాపీయింగ్ జోరు తగ్గలేదు. బుధవారం ఒకే రోజు మూడు పరీక్షా కేంద్రాల్లో ఎనిమిది మంది విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారంటే అక్కడ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. 'జోరుగా కాపీయింగ్' శీర్షికన కనిగిరిలో ఓపెన్ ఇంటర్ పరీక్షల్లో జరుగుతున్న వ్యవహారంపై బుధవారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించి ఏపీ ఓపెన్ స్కూలు సొసైటీ రాష్ట్ర కార్యాలయం నుంచి కోఆర్డినేటర్ అక్బర్ ఆలీఖాన్ బుధవారం కనిగిరిలోని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కనిగిరిలోని ఏపీ మోడల్ స్కూలు పరీక్షా కేంద్రంలో కాపీయింగ్‌కు పాల్పడుతున్న ఐదుగురిని, సెయింట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు కేంద్రంలో ఇద్దరిని, కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకరిని పట్టుకుని రాష్ట్ర కోఆర్డినేటర్ అక్బర్ ఆలీఖాన్ డీబార్ చేశారు. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడుతూ పట్టుబడ్డ పరీక్ష హాలులో ఇన్విజిలేటర్లుగా పనిచేస్తున్న టీచర్లందరిని పరీక్షల విధుల నుంచి సస్పెండ్ చేశారు.

అధికారులకు సంజాయిషీ నోటీసులు

కనిగిరిలోని మూడు పరీక్షా కేంద్రాల్లో ఎనిమిది మంది విద్యార్థులు డీబార్ కావడం జిల్లాలో సంచలనం సృష్టించింది. రాష్ట్ర అధికారి పట్టుకోవడం, ఇక్కడి అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం, పరీక్షల నిర్వహణలో డొల్లతనాన్ని ఎత్తిచూపింది. ఈ మూడు పరీక్షా కేంద్రాల చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, సిట్టింగ్ స్క్వాడ్‌లు, పర్యవేక్షక అధికారందరికి సంజాయిషీ నోటీసులు జారీ చేస్తున్నట్లు డీఈవో కిరణ్‌కుమార్ తెలిపారు. కనిగిరిలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో మూడింటిలో విద్యార్థులు డీబార్ అయ్యారు. గణితం, హిస్టరీ పరీక్షకు 663 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. గణితంలో 1,927 మందికి 1,319 మంది, హిస్టరీలో 235 మందికి 180 మంది, అకౌంటెన్సీ పరీక్షకు ఒక్కరు హాజరయ్యారని కిరణ్‌కుమార్ తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 21, ఒంగోలు, మార్కాపురం ఉప విద్యాధికారులు ఐదేసి కేంద్రాలను సందర్శించారు.

చెవిరెడ్డీ అవాస్తవాలు మానుకో

- ఎన్నికల కమిషన్ ఫిర్యాదు మేరకే కేసు
- వైపాలెం టీడీపీ నేత ఎరిక్షన్‌బాబు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

ఎన్నికల అధికారిపై దౌర్జన్యం నేపథ్యంలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకే వైసీపీ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ విషయంలో అతను చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో పుల్లలచెరువు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుండగా చెవిరెడ్డి వచ్చి హడావుడి చేశారని తెలిపారు. ఆయన దౌర్జన్యానికి పాల్పడినందునే పోలీసులు కూడా గాలిలో కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు.

రెండు హాస్టల్ భవనాలకు రూ.12 కోట్లు

- ఒంగోలు, ఎర్రగొండపాలెంలకు మంజూరు
- మంత్రి చొరవతో జిల్లాకు వచ్చాయి

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

జిల్లాలో కాలేజీ బాలికల వసతిగృహాల నిర్మాణానికి రూ.12కోట్లు మంజూరయ్యాయి. ఒంగోలు, ఎర్రగొండపాలెంలలో ఒకొక్క చోట రూ.6కోట్లు వ్యయం చేసి వీటికి సొంత భవనాలు నిర్మిస్తారు. ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చొరవతో జిల్లాకు రెండు హాస్టళ్లు దక్కటం విశేషం. రాష్ట్రం మొత్తం 25 వసతిగృహ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా అందులో రెండు జిల్లాకు వచ్చాయి. ఒంగోలులో పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలో ఈ హాస్టల్ భవనాన్ని నిర్మించనున్నారు. ఎర్రగొండపాలెంలో బాలికల హాస్టల్ భవన నిర్మాణానికి దశాబ్దకాలం నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ నియోజకవర్గ టీడీపీ నాయకుడు ఎరిక్షన్‌బాబు మంత్రికి ప్రత్యేక విజ్ఞప్తి చేయటంతో ఆయన ఇక్కడ హాస్టల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆ మేరకు బుధవారం సాయంత్రం సచివాలయంలో మంత్రి స్వామిని కలిసి ఎరిక్షన్‌బాబు ధన్యవాదాలు తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా

సీసీ కెమెరాలు ఏర్పాటు

ఒంగోలు విద్య, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 17 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్షా కేంద్రాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. జిల్లాలో 183 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిల్లో ఆరు సునిత్నమైన, సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. పరీక్షల నిర్వహణలో గతంలో కాపీయింగ్, శాంతిభద్రతలు, బయటి వ్యక్తుల జోక్యం తదితర అంశాల ప్రాతిపదికన ఈ సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. బేస్తవారపేట మండలం పిటికాయగుళ్ల, పెద్దారవీడు మండలం వైడిపాడు, అర్ధవీడు మండలం మాచవరం, రాచర్ల, సీఎస్‌పురం జడ్పీ హైస్కూళ్లు, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఇంటర్ పరీక్షల తరహాలో ఈ కేంద్రాలకు సీసీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిఘా నేత్రాలను ఒంగోలులోని డీఈవో కార్యాలయం, విజయవాడలోని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. ఈ రెండు కార్యాలయాల నుంచి అధికారులు పరీక్ష జరుగుతున్న తీరును నేరుగా సమీక్షించవచ్చు. అదేవిధంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, అధికారుల బృందాలు ఈ కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు.



గోపాలపురంలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నామ్ హైవే అధికారులు

గోపాలపురంలో ఆర్వో ప్లాంట్

ప్రారంభించిన హైవే అధికారులు

అద్దంకి, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సేవా కార్యక్రమాల్లో భాగంగా నామ్ హైవే నిర్వహణ సంస్థ క్యూబ్ హైవేస్ ఆధ్వర్యంలో మండలంలోని గోపాలపురంలో బుధవారం ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యూబ్ హైవేస్ సీఎస్ఆర్ హెడ్ అశోక్ శర్మ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందించడం జరుగుతుందన్నారు. గోపాలపురం ప్రజలకు రక్షిత మంచి నీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఐఎఫ్‌సీ సోషల్ స్పెషలిస్ట్ భారతి, నామ్ హైవే ప్రాజెక్ట్ హెడ్ శ్రీకాంత్‌బాబు, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ గెల్లా వీరాంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా

సీసీ కెమెరాలు ఏర్పాటు

ఒంగోలు విద్య, మార్చి 12(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈనెల 17 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సమస్యాత్మకంగా గుర్తించిన పరీక్షా కేంద్రాలపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టారు. జిల్లాలో 183 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిల్లో ఆరు సుని త్నమైన, సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. పరీక్షల నిర్వహణలో గతంలో కాపీయింగ్, శాంతిభద్రతలు, బయటి వ్యక్తుల జోక్యం తదితర అంశాల ప్రాతి పదికన ఈ సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. బేస్తవారపేట మండలం పిటికాయగుళ్ల, పెద్దారవీడు మండలం వైడిపాడు, అర్ధవీడు మండలం మాచవరం, రాచర్ల, సీఎస్‌పురం హైస్కూళ్లు, కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఇంటర్ పరీక్షల తరహాలో ఈ కేంద్రాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిఘా నేత్రాలను ఒంగోలులోని డీఈవో కార్యాలయం, విజయవాడలోని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. ఈ రెండు కార్యాలయాల నుంచి అధికారులు పరీక్ష జరుగుతున్న తీరును నేరుగా సమీక్షించవచ్చు.

15న గిద్దలూరులో జాబ్‌మేళా

గిద్దలూరు టౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాక్ సంయుక్తంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 10గంటలకు తమ కళాశాల ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సాయిచైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.రంగస్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఆపైన చదివిన నిరుద్యోగ యువతీయువకులకు మిషన్ ఆపరేటర్స్, ఫార్మసిస్టు, ఫార్మసీ ట్రైనీ, జూనియర్ ఆఫీసర్, జూనియర్ కెమిస్ట్ తదితర ఉద్యోగాలు భర్తీ చేసేందుకు వీలుగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అడుగడుగునా ఆక్రమణలే!

- యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలపై కన్ను, ఆపై కబ్జా
- పలు వార్డుల్లో చోటుచేసుకుంటున్న వైనం
- చోద్యంచూస్తున్న అధికారులు



31వ వార్డులోని ప్రభుత్వ స్థలంలో ట్రాక్టర్లతో మట్టినింపుతున్న వైనం

చీరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డుల్లో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఆక్రమణలతో వీధి రోడ్లు, కాలువలు వంటివి కబ్జాకు గురయ్యాయి. కొందరు పలుకుబడిని ఉపయోగించుకుని, తాజాగా మరి కొందరు రోడ్డు మార్జిన్‌లు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు.

దండుబాట రోడ్డు, వైకుంఠపురం, శాంతినగర్, థామస్‌పేట తదితర వార్డుల్లో ఇప్పటికే ఆక్రమణలు జరగ్గా, తాజాగా 31వ వార్డు రోశయ్య కాలనీలో ఆక్రమణలకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో మట్టితో పూడ్చుకుని ఎంచక్కా ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. కొందరు ఇష్టారీతిగా ట్రాక్టర్లతో మట్టి, డస్ట్‌తో పూడ్చుకుని శాశ్వత నిర్మాణాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్నారు. దీనిపై అధికారులను వివరణ కోరగా.. సినిమాల్లో పోలీసుల్లా విషయంపై ఆరా తీసి చర్యలు తీసుకుంటామని తాపీగా చెప్పారు. అయితే అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు మాత్రం జోరుగా వారి పని వారు కానిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలకు రంగం సిద్ధం చేయకుంటే వార్డుల్లో ప్రభుత్వ స్థలాలు కనుమరుగు కావల్సిందే.

అసంపూర్తిగా సచివాలయ భవనాలు

- వైసీపీ పాలనలో బిల్లులు చెల్లించక నిర్మాణాలు పూర్తి చేయని కాంట్రాక్టర్‌లు
- కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని ప్రజల విజ్ఞప్తి

మేదరమెట్ల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా గ్రామ సచివాలయ భవనాల నిర్మాణం చేపట్టారు. ఒక్కొక్కటి రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. కొన్ని గ్రామాల్లో సచివాలయ భవనాల నిర్మాణానికి స్థలాలు అందుబాటులో లేక కట్టడాలు ప్రాంభించలేదు. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు ప్రాంభించి పూర్తి చేశారు. సచివాలయ కార్యకలాపాలు ఆ భవనాల్లోనే సాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు అర్థాంతరంగా ఆగిపోయాయి. పునాదుల దశలో కొన్ని, 50, 60శాతం పనులు జరిగి అసంపూర్తిగా ఉన్నాయి. సచివాలయ భవనాల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్లు కొంతమందికి వైసీపీ బిల్లులు కూడా చెల్లించలేదు. గ్రామాల్లో సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు మంజూరు చేశారు. వీటిలో కొన్ని పూర్తయ్యాయి. కొన్ని అసంపూర్తిగా ఉన్నాయి.


కొరిశపాడు మండలంలో మొత్తం 15 సచివాలయాలలో రెండు సచివాలయాల భవనాల నిర్మాణానికి నిధులు మం జూరు కాలేదు. మొత్తం 13 సచివాలయాల్లో 3 సచివాలయ భవానాలు నిర్మాణం పూర్తి చేసుకొని కార్యాలయాలు నడుస్తున్నాయి. 50 శాతం పూర్తయిన సచివాలయాల్లో పమిడిపాడు-1, 2 దైవాలరావూరు, తమ్మవరం సచివాలయాలు ఉన్నాయి. రాచపూడి, మేదరమెట్ల-2, పి గుడిపాడు, కుర్రవానిపాలెం సచివాలయాలకు ఒక్కొక్క భవనానికి సుమారు రూ.5 లక్షలు నిధులు అందిస్తే పూర్తి అవుతాయి. వినియోగంలోకి కూడా వస్తాయి. తిమ్మనపాలెం సచివాలయం పునాదుల స్థాయిలోనే ఆగిపోయింది. ఊరికి దూరంగా ఉందని గ్రామస్థులు కోర్టును ఆశ్రయించారు. రాచపూడిలో పాఠశాల ఆవరణలో సచివాలయం నిర్మించారని కోర్టులో కేసు వేశారు. పమిడిపాడు-1, 2 సచివాలయ భవన నిర్మాణ విషయంలో కోర్టుకు వెళ్లారు.



దైవాలరావూరులో అసంపూర్తిగా సచివాలయ భవనం

ఆరోగ్య కేంద్రాలు మండలంలో 9 మంజూరయ్యాయి. అందులో 3 అసలు పనులు ప్రారంభం కాలేదు. మూడు అసంపూర్తిగా ఉన్నాయి. 3 భవనాలు నిర్మాణం పూర్తి చేసుకొని కార్యాలయాలు పని చేస్తున్నాయి. రైతు భరోసా కేంద్రాలు 11 మంజూరయ్యాయి. అందులో 6 భవనాలు నిర్మాణం పూర్తయ్యాయి. 5 అసంపూర్తిగా ఉన్నాయి.

కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. రూ.5 లక్షలలోపు నిధులతో పూర్తయ్యే భవనాలను వెంటనే పూర్తి చేయించాలని ఆయా స్థానికులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, అధ్యాపకులు

ఉద్యోగాలకు శ్రీ హర్షిణి విద్యార్థుల ఎంపిక

అద్దంకిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : క్యాంపస్ ఎంపికలో అద్దంకిలోని శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజీలో డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కంపెనీ నుంచి వచ్చిన ఆఫర్ లెటర్‌ను విద్యార్థులకు అందించి అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పోపూరి నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన ఒంగోలులోని శ్రీ హర్షిణి కాలేజీ మెయిన్ బ్రాంచిలో జరిగిన క్యాంపస్ సెలక్షన్‌లో అద్దంకి బ్రాంచికు చెందిన 6 గురు విద్యార్థులకు ఇంటర్వ్యూలో పాల్గొని చెన్నైకు చెందిన కంపెనీలో ఉద్యోగాలు పొందారు. దానికి సంబంధించి ఆ కంపెనీ సీఈవో నుంచి ఆఫర్ లెటర్ వచ్చినట్లు తెలిపారు. ఆ ఆఫర్ లెటర్‌ను ఎంపికైన విద్యార్థులకు, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ఇంకొల్లు,మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : కన్యకాపరమేశ్వరి ఆర్య వైశ్య కల్యాణ మందిరంలో ఇంకొల్లు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహాన్ని ఉదయం 10.49 గంటకు ప్రతిష్ఠించారు. ఉదయం గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవచన, పంచగవ్యపూజ, వాస్తుపూజ, హోమం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి పంచలోహ విగ్రహానికి కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ వాసుదేవరావు,కొత్తశ్రీనివాసరావు దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్న కమిటీ సభ్యులు

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



కేక్‌ను కటింగ్ చేస్తున్న వైసీపీ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో బుధవారం వైసీపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ మునిసిపల్ ఇన్‌చార్జి చైర్మన్ బొనిగల జైసన్‌బాబుతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి అందరికి పంచిపెట్టారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పాటుపడటంతో పాటు, ప్రజల పక్షాన నిలుస్తామని చెప్పారు. కార్యక్రమంలో మేరిబాబు, వాసు, గవిని శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచండి

అద్దంకిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు తరగతుల్లో సీ, డీ గ్రేడ్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి చర్యలు తీసుకోవాలని చీరాల డివిజన్ డిప్యూటీ ఈవో డి.గంగాధరరావు సూచించారు. బుధవారం శంఖవరప్పాడు జడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ప్రతి పాఠశాలలో నెలకోసారి ఉపాధ్యాయ సమావేశం నిర్వహించి విద్యార్థుల పురోగతిని, ఉపాధ్యాయుల సన్నద్ధత వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్, ధర్మవరం, బొమ్మనంపాడు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంలు శ్రీనివాసరావు, శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదరణ-3తో ఉపాధి అవకాశాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం

చీరాల, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదలు ఆదరణ-3 ద్వారా అందించే పనిముట్ల సాయంతో ఉపాధిఅవకాశాలు మెరుగు పరచుకోవాలని ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో అధికారులు వివిధ కుల వృత్తుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గతంలో ఆదరణ2 ద్వారా 335 రకాల పరికరాలను అందజేసినట్లు చెప్పారు. వాటి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, కుల వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బల్లికురవ : ప్రభుత్వం ఆదరణ-3 ద్వారా గ్రామాల్లో అర్హత ఉన్న బీసీ కుల వృత్తిదారులకు స్వయం ఉపాధికి పరికరాలను అందజేస్తుందని ఎంపీడీవో కె.కుసుమకుమారి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బీసీ కుల వృత్తి దారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం అందించే పరికరాల నాణ్యతపై చర్చించారు. వారు తెలిపిన వివరాలను ఉన్నత అధికారులకు తెలియజేస్తామని ఎంపీడీవో తెలిపారు. సమావేశంలో ఈవోపీఆర్డీ సుమతి, సీనియర్ సహాయకులు సీహెచ్‌వై కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

మైలవరం ఉపాధ్యాయుల వినతి

అద్దంకిటౌన్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : పదవతరగతి పరీక్షల సమయంలో విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని మైలవరం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 17వ తేదీ నుంచి పదివ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మండలంలోని చివరి గ్రామం అయిన మైలవరం జడ్పీహెచ్‌ఎస్ నుంచి 45 మంది పదివ తరగతి విద్యార్థులు పరీక్ష రాసేందుకు బల్లికురవ మండలం వైదన జడ్పీహెచ్‌ఎస్ పరీక్ష కేంద్రానికి ఉదయం 9గంటలకే వెళ్లి పరీక్ష రాయాల్సి ఉందన్నారు. అందరూ పేద విద్యార్థులైనందున ఈ పాఠశాల నుంచి పరీక్ష సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.





వరిగడ్డి వామి దగ్ధం

మార్టూరు,మార్చి12(ఆంధ్రజ్యోతి) : మండలంలోని జొన్నతాళి గ్రామంలో ఎస్సీ కాలనీలో బుధవారం సాయంత్రం పెద్దబ్బాయికి చెందిన వరిగడ్డి వామి దగ్ధమైన సంఘటన జరిగింది. చిలకలూరిపేట నుంచి వచ్చిన ఫైరింజన్ మంటలను పూర్తిగా ఆర్పివేసింది.ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

బల్లికురవ, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వైదన ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన గాలం ప్రభాకరరావు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తన తండ్రి గాలం వెంకటేశ్వర్లు ట్రస్టు పేరున ఏటా విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్‌లు, ఇతర వస్తువులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతిలో 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు రూ.6వేల నగదు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని అయన తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజిమెంట్ కమిటీ చైర్మన్ ఏలూరి వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





నిరుత్సాహం.. నిరాశావాదం!

వైసీపీలో కనిపించని నాటి ఉత్సాహం

14వ ఆవిర్భావ దినోత్సవంలో కానరాని కేడర్

సామాజిక అవసరాలు, సిద్ధాంతాల ప్రమేయం లేకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రేరేపితమై సానుభూతి పునాదుల మీద ఆవిర్భవించిన పార్టీ వైసీపీ. చేసిన మేలు మరవడం, సామాన్య ప్రజలు కృతజ్ఞత పూర్వకంగా ఇచ్చిన అధికారాన్ని ఐదేళ్ల కాలానికే పరిసమాప్తం చేసుకున్న బలహీన పార్టీగా మిగిలిపోయినది వైసీపీ. బుధవారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రేణులు జరుపుకున్న తీరుకు, సరిగ్గా ఏడాది కిత్రం జరుపుకున్న తీరుకు ఎంతో తేడా కనిపించింది. 2011, మార్చి 12వ తేదీన ఆవిర్భవించిన వైసీపీ గడచిన 13 సంవత్సరాల్లో ఏదో ఒక ఆశతో, లక్ష్యంతో ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకుంది. ఎనిమిదేళ్లపాటు జగన్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా ఆ పార్టీ శ్రేణులు కృషి చేశాయి. ఆ తరువాత ఐదేళ్ల కాలం అధికార దర్పంతో ఆవిర్భావ దినోత్సవాలను జరుపుకుంది. ఈ సంవత్సరం మాత్రం అందుకు భిన్నంగా ఎలాంటి లక్ష్యం లేకుండా, భవిష్యత్తు మీద ఆశ లేకుండా నిస్సారంగా, నిరుత్సాహంగా జరుపుకున్నాయి.

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : అసలు ఎన్నికల ఫలితాలతోనే ఆ పార్టీ క్షీణ దశకు చేరుకుంది. ఎన్నికలకు ముందే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 30 శాతం మంది వైసీపీ ఎమ్మెల్యేలు జగన్ నాయకత్వంపై తిరుగుబాటు చేసి తెలుగుదేశం జెండా పట్టుకున్నారు. వీరివెంట వేలాది మంది వైసీపీ ముఖ్య కార్యకర్తలు పార్టీ ఫిరాయించారు. ఎన్నికల ఫలితాల తరువాత ఈ వలసలు మరింత పుంజుకున్నాయి. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరిపోయారు. ఒక్కమాటలో చెప్పాలంటే వైసీపీ తిరిగి ప్రాణం పోసుకోవాలంటే కొత్తగా మళ్లీ పార్టీ నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. ఈ ఏడాది పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగిన తీరే ఇందుకు నిదర్శనం. చాలా మంది నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. మెజారిటీ గ్రామాల్లో అసలు వైసీపీ జెండానే ఎగరలేదు.

నాయకుల్లోనూ నీరసం

ఐదేళ్లపాటు రాజరికం తరహా అధికారాన్ని అనుభవించిన ఎమ్మెల్యేలు, వారి ముఖ్య అనుచరులు ప్రస్తుతం జన బాహుళ్యంలో కనిపించడం లేదు. అంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. నాయకులు ఇంతలా డీలా పడిపోవడానికి ఒక విధంగా ఎన్నికల్లో వీరికి ఎదురైన ఘోర పరాజయం ఒక కారణం అయితే, ఆ కారణానికి వీరి ఐదేళ్ల ప్రవర్తన మరో కారణం. ఒక్క చాన్స్ ఇచ్చి చూద్దాం అని దయచూపిన ప్రజలపై వీరు దండయాత్ర చేశారు. గంపెడు మట్టి కావాలన్నా నేతల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే విధంగా పాలన సాగించారు. రాజకీయ కక్షలకు పాల్పడ్డారు. రాజకీయ కారణాలతో సామాన్యుల మీద తప్పుడు కేసులు పెట్టించారు. ప్రజలందరూ చూస్తుండగా బహిరంగంగా అవినీతి, అక్రమార్జనకు పూనుకున్నారు. ఐదేళ్లపాటు ప్రజలు తెలియని అభద్రతాభావంతో బతికేలా చేశారు. ఈ ప్రభావం ఎన్నికల ఫలితాలపై కనిపించింది. నెత్తిన పెట్టుకున్న ప్రజలే వీరిని చిత్తు చిత్తుగా ఓడించారు. భవిష్యత్తులో కూడా వీరికి క్షమాభిక్ష పెట్టాలంటే ప్రజలు ఆలోచించుకునే పరిస్థితి తీసుకొచ్చారు. ప్రజల్లో వ్యక్తమైన తీవ్ర వ్యతిరేకత కారణంగా వీరు జనం మధ్యకు రావడమే మానేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదాలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాత్రం జనంలో కనిపిస్తున్నారు. అయితే, ఈయన ఎక్కువగా సర్వేపల్లి రాజకీయాలకే పరిమితం అవుతున్నారనే వాదన వినిపిస్తోంది. ఇక మాజీ ఎమ్మెల్యేలు అందరూ జనానికి దూరంగానే ఉన్నారనే చెప్పాలి. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగి, ఒకటి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకులు సైతం జనం మధ్యకు రావడానికి మొహమాట పడుతున్నారంటే పార్టీ పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. 14ఏళ్ల వైసీపీ ఆవిర్భావంలో ఎప్పుడూ కనిపించనంత నిరుత్సాహం, నిరాశావాదం ఈ ఏడాది కనిపించడం చెప్పుకోదగ్గ రాజకీయ విశేషం.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు

నెల్లూరు(వెంకటేశ్వరపురం, ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను రోడ్డుమీదకు లాగేసిందని, రీయింబర్స్ మెంట్ విడుదల చేసేంత వరకు పోరాడుతామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. వైసీపీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులో యువత పోరు కార్యక్రమం నిర్వహించారు. వీఆర్‌సీ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, నాయకులు పాల్గొన్నారు. కాగా, వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లూరులోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి జెండాఎగురవేసి, కేక్ కట్ చేశారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నాయకులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్టీ నగర కార్యాలయంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం జరిగింది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (గురువారం) : 6.24
సహరి (శుక్రవారం) : 5.02

నేల పరీక్షలుండవు!

- విద్యార్థులందరికీ బెంచీలు
- సకల సౌకర్యాలతో 'టెన్త్ పబ్లిక్'
- 17 నుంచి 31 వరకు నిర్వహణ
- 174 కేంద్రాలు.. 33,434 మంది విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ బాలాజీ రావు

జిల్లాలో పదో తరగతి పబిలక్ పరీక్షలకు దాదాపు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామని, ఏ విద్యార్థి కూడా నేలపై కూర్చునే పరిస్థితి రానివ్వమని, ప్రతి ఒక్కరు బెంచీపై కూర్చునే పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖా ధికారి డాక్టర్ ఆర్ బాలాజీరావు తెలిపారు. పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై నెల్లూరులోని దర్గామిట్టలో ఉన్న జిల్లా పరీక్షల విభాగం కార్యాల యంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు డీఈవో మాటల్లోనే...

- నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి)

ఈనెల 17 నుంచి 31వతేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్నాహ్నం 12.45 గంటల వరకు జంబ్లింగ్ విధానంలో పరీక్షలు జరుగుతా యి. పరీక్ష సమయానికి అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. ప్రతీ విద్యార్థి బెంచీపై కూర్చునే పరీక్షలు రాసేలా అవసరమైతే బెంచీలను ఇతర పాఠశాలల నుంచి తెప్పించేలా అధికారుల కు ఆదేశాలు జారీ చేశాము. పరీక్ష సమయంలో విద్యుత్ సౌకర్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాది నూతన జిల్లా ప్రాతిపదికన 174 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాము. వీటి మూడు విభాగాలు చేశాము. ఏ కేటగిరిలో 95, బీ కేటగిరి 55, సీ కేటగిరిలో 24 సెంటర్లు ఉంటాయి. సీ సెంటర్లలో మాత్రం 24 మంది కస్టోడియన్లను నియమించి పరీక్ష సమయానికి ప్రశ్నపత్రాలు ఆయా కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశాము.

33,434 మంది విద్యార్థులు....



జిల్లావ్యాప్తంగా 16,250 మంది బాలురు, 17,184 మంది బాలికలు కలిపి మొత్తం 33,434 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 174 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 174 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 1968 మంది ఇన్విజిలేటర్లను నియమించాము. 24 సిట్టింగ్ స్క్వాడ్స్, 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తోపాటు ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలుంటాయన్నారు. ప్రశ్న పత్రాలను 15 రూట్స్ ద్వారా 48 స్టోరేజీ పాయింట్లలో భద్రపరిచాము. గ్రామీణ ప్రాంత విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తారు.

ఏడు అతి సమస్యాత్మకం

జిల్లాలో 16 సమస్యాత్మక కేంద్రాలను, వాటిలో ఏడు పాఠశాలలను అతి సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాము. ఈ కేంద్రాలపై గట్టి నిఘా ఏర్పాటు చేయడంతోపాటు సిట్టింగ్ స్క్వాడ్‌లు ఉంటాయి. సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేశాము. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమస్యలను టోల్ ఫ్రీ నెంబర్‌కు 8341408109 తెలియజేయవచ్చు. సమగ్రశిక్ష ఏఎస్‌పీడీ రవీంద్రనాథ్ రెడ్డి జిల్లాకు ప్రత్యేకాధికారిగా నియమితులయ్యారు. కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహిస్తాము.

'సర్వేపల్లి' కేసు..

వేగం పెంచిన 'సిట్'!

- గ్రావెల్ కేసుపై మొదలైన విచారణ
- ఒకేరోజు 12 మంది స్టేట్‌మెంట్ల రికార్డు

నెల్లూరు, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : సర్వేపల్లి రిజర్వాయర్‌లో అక్రమ గ్రావెల్ తవ్వకాలపై విచారణకు ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణలో వేగం పెంచింది. ఇప్పటికే గ్రావెల్ తవ్వకాలకు ఇచ్చిన పర్మిషన్లు, చెల్లించిన డీడీలు, ఇతర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్న సిట్.. తాజాగా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులను విచారించడం మొదలుపెట్టింది. తొలుత విచారణకు రావాలంటూ 14 మందికి నోటీసులు ఇచ్చింది. వీరిలో 12 మంది మంగళవారం విచారణకు హాజరైనట్లు తెలిసింది. విచారణాధికారి అయిన బాపట్ల డీఎస్పీ రామాంజనేయులు ఆయన కార్యాలయంలోనే ఈ విచారణ జరిగింది. వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టిన అప్పటి ఇరిగేషన్ డీఈఈ, ఏఈలతోపాటు సర్వేపల్లి రిజర్వాయర్ లస్కర్లు, స్థానిక వీఆర్వో, అప్పట్లో గ్రావెల్‌ను తరలించిన టిప్పర్ల యజమానులు విచారణకు హాజరైన వారిలో ఉన్నారు. వీరందరి స్టేట్‌మెంట్లను సిట్ రికార్డు చేసింది. గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసే అధికారం తమకు లేదని, ఉన్నతాధికారులు ఇచ్చిన అనుమతుల మేరకు తవ్వకాలు జరిపారా.. లేదా..? అన్నది తాము పరిశీలించామని ఇరిగేషన్ అధికారులు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అనుమతులకు మించి గ్రావెల్ తవ్వకాలు జరగడంతో నిబంధనల ప్రకారం అనుమతిదారులకు నోటీసులు ఇచ్చి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఇరిగేషన్ అధికారులు సిట్‌కు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక గ్రావెల్‌ను తరలించిన టిప్పర్ల యజమానులు మాత్రం.. అక్రమ తరలింపు విషయంలో మరింత స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. అప్పటి ఓ ప్రజాప్రతినిధికి సన్నిహితంగా ఉండే వ్యక్తి తమ వాహనాలను బాడుగకు తీసుకున్నారని, అనుమతులకు, తమకు ఎటువంటి సంబంధం లేదని చెప్పినట్లు సమాచారం. కాగా త్వరలోనే మరికొంత మందిని విచారణకు పిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. నాడు అనుమతులు మంజూరు చేసిన ఇరిగేషన్ ఉన్నతాధికారులతోపాటు కేసును విచారించిన పోలీసు అధికారులు, నాటి ప్రజాప్రతినిధి సన్నిహితుడిని విచారణకు పిలిచేందుకు సిట్ సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఈ కేసులో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

జాబిల్లిపై జనార్దనుడు

- రంగడికి చంద్రప్రభ వాహన సేవ



చంద్రప్రభ వాహనంలో శ్రీరంగనాథుడు

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : తల్పగిరి రంగనాథస్వామి బుధవారం రాత్రి చంద్రప్రభ వాహనంలో దర్శనమిచ్చి భక్తులను చల్లగా కరుణించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం విశేష పూజలు జరిగాయి. స్వామివారికి సింహ వాహనం అలంకారం జరిగింది. మూలవరులకు విశేష పుష్పాలంకారం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉభయకర్తలుగా దేవస్థానం, పోకూరు సుబ్బారావు కుటుంబం వ్యవహరించారు. ఆలయ చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ధర్మకర్తలు, ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

గరుడుడిపై ప్రసన్నుడి వైభోగం



గరుడ వాహనంపై విష్ణుమూర్తి అవతారంలో వేంకటేశ్వరస్వామి

బిట్రగుంట, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఓ పక్క నిండు చంద్రుడి వెలుగు.. మరో పక్క తరలివచ్చిన భక్తజనం నడుమ మహావిష్ణువు అలంకరణలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు గరుడ్మంతుడిపై కొలువుదీరి దర్శనమిచ్చారు. బిలకూటక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఉదయం మోహినీ అవతారంలో విహరించారు. ఈ ఉత్సవాల్లో పేద బ్రాహ్మణులు 30 మందికి సామూహిక ఉచిత ఉపనయనాల కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ దిగువ ప్రాంతంలో రెడ్డి సంక్షేమ సంఘం (కావలి) అన్న ప్రసాదన, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేసింది. రావి కుటుంబ సభ్యులు, బిట్రగుంట ద్వారకా నగర్ శేషసాయి మందిరంలో, తాళ్ళూరు, విశ్వనాధరావుపేట పంచాయతీల నడుమ అటవీ ప్రాంతంలోని శ్రీవారి నిజపాదాల వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాలు జరిగాయి. ఆ తర్వాత రాత్రి శ్రీవారు గరుడ వాహనంపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. విశాఖ నుంచి తమిళనాడు వరకు తీరప్రాంతాల్లో నివసిస్తున్న శంభుని కాపుల కుటుంబాలు తనలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది, పురిణి వెంకటేశ్వర్లు, శంభునిపాలెం వారు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కాగా, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, డీఎస్పీ వెంకటరమణ స్వామివారిని దర్శించుకున్నారు.

- కాంట్రాక్టర్లకు రూ.45 కోట్ల బకాయిలు
- 'బుడమేరు' బిల్లులూ పెండింగ్
- రూపాయి విదల్చని కార్పొరేషన్ అధికారులు
- నేటి కౌన్సిల్‌లో నిలయదీయనున్న కాంట్రాక్టర్లు
- ప్రజా సమస్యలపైనా కార్పొరేటర్ల గుర్రు

చేసిన పనులకు

డబ్బులివ్వండయ్యా..!



కార్పొరేషన్ కార్యాలయం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 9 నెలలు కాలం పూర్తవుతోంది. ప్రజల అవసరాలను గుర్తిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు నెల్లూరులో శరవేగంగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఇందులో సీసీరోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, సుందరీకరణ, చెత్తతరలింపు, చెత్తసేకరణ వాహనాల కేటాయింపులు ఉన్నాయి. ఇలా పూర్తయిన పనులకు అక్షరాల రూ.45 కోట్లు కార్పొరేషన్ నుంచి కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. కానీ అధికారులు ఒక్క రూపాయి కూడా విదల్చలేదు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో విజయవాడలోని బుడమేరు పొంగి అనేక ప్రాంతాలు జలమయమైయ్యాయి. అక్కడ భాధితులకు నెల్లూరు నుంచి రూ.1.35 కోట్లతో ఆహార ప్యాకెట్లు తయారుచేసి పంపారు. ఈ కాంట్రాక్టర్లకూ రూపాయి అందలేదు. ఇక ప్రజా సమస్యలను ప్రతి కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు ప్రస్తావిస్తున్నా, ప్రయోజనం మాత్రం లేదన్న అసంతృప్తి నెలకొంది. వీటన్నిటి నేపథ్యంలో గురువారం జరిగే నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఏ మాత్రం చర్చ జరుగుతుందో వేచి చూడాలి.

- నెల్లూరు (సిటీ), ఆంధ్రజ్యోతి)

రాష్ట్రం వేరు.. మేము వేరు అన్నట్టుగా ఉంది నెల్లూరు కార్పొరేషన్ తీరు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన అనేక అభివృద్ధి పనులకు వారాంతపు చెల్లింపులతో సర్కారు కాంట్రాక్టర్లకు ఆర్థిక లావాదేవీలు సమకూర్చుకురుస్తోంది. కానీ నెల్లూరులోని కార్పొరేషన్‌లో సీసీరోడ్లు, డ్రైన్లు, సుందరీకరణ పనులు, అల్లీపురం నుంచి దొంతాలికి, నివాసాల నుంచి అల్లీపురానికి చెత్తను తరలించే వాహనాలకు ఇప్పటివరకు చెల్లించా ల్సిన మొత్తం రూ.45 కోట్లకు చేరింది. సీఎఫ్‌ఎంఎస్‌లో అప్‌లోడైన మొత్తం రూ. 15 కోట్ల వరకు ఉండగా, అకౌంట్స్ విభాగంలో పరిశీలనార్థం ఉన్న ఫైల్స్ మరో రూ.20 కోట్లు వరకు ఉంది. ఇక కమిషనర్ లాగిన్‌లో రూ. 10 కోట్లు ఫైల్స్ పెండింగ్ ఉన్నట్లు సమాచారం. ఇవన్నీ పనులు పూర్తయి నెలలు గడుస్తున్నవే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలం నుంచి జరిగిన పనుల తాలుకా లెక్కే రూ.45 కోట్లు వరకు ఉంది. ఇక జరుగుతున్న పనులు పొద్దు రూ.కోట్లలోనే ఉంది.

సమస్యలు ప్రస్తావించినా...

కార్పొరేషన్‌లో ప్రతిసారి ప్రజల సమస్యలపై గళమెత్తినా అధికారుల నుంచి ఆశించిన ఫలితం ఉండటం లేదని కార్పొరేటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ డివిజన్లలో పారిశుధ్యలేమి, కుక్కల బెడద, పందుల విహారం, డ్రైన్లలో పూడికతీత, దోమల వ్యాప్తితో రోగాలు విజృం భణ, వీధిలైట్ల ఏర్పాటు వంటి సమస్యలను ప్రతి కౌన్సిల్ సమావేశంలో చర్చకు తీసుకువస్తున్నా అధికారులు ఆ రోజుకు సరేనని ఆపై వదిలేస్తున్నారంటూ కార్పొరేటర్లు మండిపడు తున్నారు. కాగ గురువారం నేడు జరుగు సర్వసభ్య సమావేశంలో కార్పొరేటర్లు ఎంత మాత్రం ప్రజసమస్యలపై గళమెత్తుతారో ఆసక్తికరంగా మారింది. తమ డివిజన్లలో పనులు మంజూరు చేయించుకున్నా వాటిని పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని, ఈ అంశంపై నేటి కౌన్సిల్లో నిలదీస్తామంటూ కొందరు సభ్యులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు.

బెంబేలెత్తిపోతున్న కాంట్రాక్టర్లు

కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు బెంబేలెత్తిపోతున్నారు. రూ.కోట్లు ఖర్చు పెట్టి పనులు పూర్తి చేస్తే చెల్లింపులు మాత్రం ఉండటం లేదని అధికారులపై కాంట్రాక్టర్లు గుర్రుమంటున్నారు. అధికారికంగా టెండర్ల ద్వారా పనులు దక్కించుకుని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసినా అధికారులు రూపాయి కూడా విడుదల చేయడం లేదని వాపోతున్నారు. పనులు చేసినా వైసీపీ సర్కారు హయాంలో నగదు చెల్లింపులుండవన్న కారణంతో తామే పనులు చేపట్టలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా వారాంతపు చెల్లింపులు చేస్తూ మిగిలిన ప్రాంతాలలో బ్రహ్మాండంగా నిధులు మంజూరు అవుతున్నాయని, ప్రత్యేకించి నెల్లూరు కార్పొరేషన్‌లోనే రూపాయి మంజూరు చేయకుండా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'బుడమేరు' ఆహార ఖర్చూ అంతే!

విజయవాడలోని బుడమేరు భాధితులకు ఆహారం పంపిణీ చేసి సుమారుగా రూ.1.35 కోట్లు ఖర్చు చేశారు. ఈ మొత్తాన్ని అప్పట్లో ఏ రోజుకు ఆ రోజు చెల్లిస్తామని అధికారులు ప్రకటించారు. పైగా ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో తామంతా ముందుకు వచ్చి రూ.లక్షలు ఖర్చు చేసి ప్రత్యేక వాహనాల్లో బాధితులకు ఆహార ప్యాకెట్లు తరలించామని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. కానీ నెలలు గడిచినా కార్పొరేషన్ అధికారులు నేటికీ రూపాయి మంజూరు చేయలేదని వాపోతున్నారు.

16న మండల పరిషత్ సమావేశం

అల్లూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రజనీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో ప్రధానంగా తాగునీరు, ప్రజారోగ్యం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్లకు అదనపు నిధులు

అల్లూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో గృహనిర్మాణాలు చేపట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసిందని హౌసింగ్ ఏఈ సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ రూ.1.80 లక్షలతో మంజూరైన గృహనిర్మాణాలలో అర్థాంతరంగా ఆగిపోయిన వాటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.75వేలు, బీసీలకు రూ.50వేలు చొప్పున అదనపు నిధులు మంజూరయ్యాయన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తమ పరిధిలోని లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ మంజూరు చేసేలా సహకరించి జూన్ మొదటి వారంలోపు నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రైతు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కావలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి) : కావలి పట్టణంలోని ఉమాచంద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కావలి రూరల్ మండలం తాళ్లపాలెంకు చెందిన రైతు శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి లక్ష్మీకాంతమ్మలను బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పరామర్శించారు. పొలం వివాదంలో వైసీపీ నేత అభిషేక్‌రెడ్డి వేధింపులను తట్టుకోలేక మంగళవారం శివప్రసాద్‌రెడ్డి ఆయన సతీమణి పొలంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. వారిని కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉమాచంద్ ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి బుధవారం సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. డాక్టర్‌ను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సోమశిల ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టీడీపీ నేతలు ఉన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

కావలిటౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముసునూరులో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసం వద్దనున్న క్యాప్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం వైసీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించి నేతలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆయుష్ వైద్యశిబిరం

బిట్రగుంట, మార్చి 12(ఆంధ్రజ్యోతి): బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆయుష్ శాఖ వైద్యులు బుధవారం ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు కొర్రా చంద్రశేఖర్, షేక్. హలిమౌలాలి, కే.కృష్ణయ్య, రాజనరసింహ, శ్రీరేఖలు బ్రహ్మోత్సవాలకు వచ్చిన 375 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. రెండు రోజుల పాటు ఈ వైద్యశిబిరం నిర్వహిస్తామని వైదులు తెలిపారు.

వీఎస్‌యూ పీజీ కళాశాలలో విచారణ వాయిదా

కావలిటౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి పీజీ కళాశాలలో చోటుచేసుకున్న పలు సంఘటనలకు సంబంధించిన ఆరోపణలపై బుధవారం జరగాల్సిన త్రిసభ్య కమిటీ విచారణ వాయిదా పడింది. త్రిసభ్య కమిటీలో సభ్యులు అందుబాటులో లేనందున విచారణ వాయిదా పడిందని, మరో వారం లోపల యూనివర్శిటీ అధికారులు విచారణ తేదీని ప్రకటిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.

అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

- ఇరుకు గదుల్లో చిన్నారుల అవస్థలు

వలేటివారిపాలెం, మార్చి (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో చిన్నారులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారు. మండలంలో మొత్తం 53 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 21 అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. మిగిలినవి అద్దె భవనాల్లో, శిథిల పాఠశాలల్లో ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న కేంద్రాలకు ప్రభుత్వం ప్రతి నెలా వేల రూపాయలు అద్దెలు చెల్లిస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం నాడు - నేడు రెండవ విడత కింద మండలంలోని లింగపాలెం, బంగారక్కపాలెం గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు ప్రారంభించింది. అయితే అవి ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి సారించి నిర్మాణ పనులు పూర్తిచేసి చిన్నారుల అవస్థలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



బంగారక్కపాలెంలో అర్థాంతరంగా నిలిచిన అంగన్‌వాడీ భవనం



లింగపాలెంలో గోడల దశలోనే నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం

సింహ వాహనంపై శ్రీహరి చిద్విలాసం

కావలిటౌన్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కచ్చేరిమిట్టలో వెలసివున్న వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకులు బుర్రా శేషాచార్యులు, అర్చక బృందం బుధవారం ఉదయం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీవారు సింహ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు తిరివీధి బ్రహ్మయ్య, తిరివీధి ప్రసాద్, అన్నవరం హనుమకుమార్, నరహరి తదితరులు పాల్గొన్నారు.



సింహ వాహనంపై ఊరేగుతున్న శ్రీవారు

విభేదాలు వీడి టీడీపీ నేతల నవ్వుల హరివిల్లు

కావలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు కుమార్తె హరిప్రియ వివాహ వేడుకలో టీడీపీ అగ్రనేతల నవ్వుల హరివిల్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిల మధ్యలో కావలి నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు కూర్చుని ఉండగా వారి పక్కన ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు కూర్చున్నారు. తొలుత బీద రవిచంద్ర, క్రిష్ణారెడ్డిలు పక్కపక్కనే కూర్చుని ఉండగా కొంత సేపటికి మాలేపాటి సుబ్బానాయుడు అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆయనను ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఆహ్వానించి వారి మధ్యలో కూర్చోపెట్టుకున్నారు. అయితే అంతవరకు బాగానే ఉన్నా ఆ తర్వాత వారు ముగ్గురు ఆనందంగా నవ్వుకోవడం దానిని బొల్లినేని ఆస్వాదించడం వివాహ వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అయితే వారు ఏమి మాట్లాడుకున్నారో...ఎందుకు నవ్వుకున్నారో ఎవరికీ తెలియదు కానీ ఎడమోహం, పెడ మొహంగా ఉండిన క్రిష్ణారెడ్డి, మాలేపాటిలు ఆనందంగా నవ్వుకోవడం మాత్రం టీడీపీ శ్రేణులలో ఉత్సాహాన్ని నింపింది. అయితే ఆ నవ్వులు అంత వరకేనా.. పూర్తిగా కొనసాగుతాయా అనేది రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది.



బీద రవిచంద్ర, కావ్య క్రిష్ణారెడ్డి మధ్యలో మాలేపాటిల నవ్వుల హరివిల్లు

నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి మండలి సమావేశాలు

- మాజీ ఎమ్మెల్యే దివి శివరాం


కందుకూరు, మార్చి 12(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి మండలి కార్యకలాపాలను విస్తరించటం లక్ష్యంగా గ్రామగ్రామానా సమావేశాల నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, మండలి అధ్యక్షుడు దివి శివరాం తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని కోర్టు భవనాల సముదాయంలో బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులతో సమావేశం ఏర్పాటుచేశారు. న్యాయవాదులు అధికసంఖ్యలో పాల్గొన్న ఈ సమావేశంలో శివరాం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలన్న లక్ష్యంతోనే ఈ అభివృద్ధి మండలి ఏర్పడిందని, అన్నివర్గాల ప్రజలను ఇందులో భాగస్వామ్యం చేయడం ద్వారా తగిన సలహాలు, సూచనల కోసం సమావేశాలు నిర్వహిస్తున్నామని, న్యాయవాదులూ కలిసిరావాలని విజ్ఞప్తిచేశారు. దీంతో వారు అంగీకరించారు. ఈ సందర్భంగా అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో గత కొద్దినెలలుగా వివిధ సమస్యల పరిష్కారం కోసం, ప్రజావ్యతిరేక నిర్ణయాలను వ్యతిరేకిస్తూ చేసిన పోరాటాలను శివరాం వివరించారు. ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారి కొల్లూరి కొండయ్య, న్యాయవాదులు వీవీ సుబ్బారావు, పి సంపత్‌కుమార్, బెజవాడ కృష్ణయ్యచౌదరి, సీహెచ్ హరికృష్ణ, శ్రీధర్ నాయుడు, బీవీ మురళీకృష్ణ, ప్రసాదరెడ్డి, అభివృద్ధి మండలి ప్రతినిధులు పాలేటి కోటేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, చింతరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో న్యాయవాదులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివి శివరాం తదితరులు

రక్షిత మంచినీటి పైప్‌లైన్ లీకేజీ

- వృథా అవుతున్న మంచినీరు



చుండి బస్టాండు సెంటరులో వృథాగా పోతున్న మంచినీరు

వలేటివారిపాలెం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చుండి బస్టాండు సెంటరులో చుండి - చెర్లోపాలెం రక్షిత మంచినీటి పైప్‌లైన్ లీకేజీతో గత నాలుగైదు నెలల నుండి తాగునీరు వృథాగా పోతున్నా పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. పైప్‌లైన్ లీకేజీతో వృథాగా పోతున్న తాగునీరు బస్టాండు సెంటరులో నిల్వ ఉండి చిన్న నీటి కుంటను తలపిస్తోంది. దోమలు పెరిగి దుర్గంధం వెదజల్లుతోంది. వాహనాల రాకపోకల సమయాలలో మురుగునీరు పాదచారులపై పడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా దిగువనున్న గ్రామాలకు తాగునీరు పూర్తిస్థాయిలో సరఫరా కావడం లేదు. దీంతో గ్రామస్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు తరలిరండి

కొండాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఈనెల 14వ తేదీన తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరగనున్న జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆపార్టీ మండల ఉపాధ్యక్షుడు కాకుటూరు రాఘవేంద్ర, భీమవరప్పాడు జనసేన నాయకుడు తిప్పినేని రమేష్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ మేరకు బుధవారం కొండాపురంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అధ్యక్షతన జరగనున్న సభకు మండలంలోని అన్ని గ్రామాల జనసేన నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.మహేంద్ర, టి.మాల్యాద్రి, కిషోర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



పవన్‌కళ్యాణ్ ఉన్న పోస్టరును విడుదల చేస్తున్న జనసేన నాయకులు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు

- సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

వలేటివారిపాలెం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ తెలిపారు. ఆ భూమి మాది కాదు... అబ్బే మాది కాదు.. అని మార్చి 2వ తేదీన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ స్పందించారు. మండలంలోని అయ్యవారిపల్లెలో జాతీయ రహదారి పక్కన ఆక్రమణలకు గురైన సర్వే నెంబర్ 4, సర్వేనెంబర్ 118లోని ప్రభుత్వ భూములను బుధవారం ఆమె పరిశీలించారు. ఆసర్వే నెంబర్లలోని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను జాయింట్ సర్వే నిర్వహించాలని సూచించారు. అంతేగాకుండా ప్రభుత్వ భూముల్లో ఏర్పాటుచేసిన ఇటుక బట్టీలను తక్షణమే తొలగించాలని, లేదంటే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోట్లాది రూపాయలు విలువ కలిగిన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నా యని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె తెలిపారు. వీఆర్వోలు, సర్వేయర్లు స్థానికంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ అబ్దుల్ అమీద్, సర్వేయర్ సింగయ్య, వీఆర్వో నారాయణ ఉన్నారు.



అయ్యవారిపల్లెలో ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ

10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

కొండాపురం, మార్చి 12(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం పరీక్ష సామగ్రిని అందచేశారు. ఎస్ఎంసీ చైర్మన్ పొదిలి లక్షణ్ సౌజన్యంతో మండల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పోలినేని చంద్రబాబునాయుడు చేతుల మీదుగా 32 మంది విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెహమాన్, పొదిలి రాము, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందచేస్తున్న నాయకులు

సోమశిలలో నిపుణుల కమిటీ పరిశీలన

అనంతసాగరం మార్చి 12 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయాన్ని నిపుణుల కమిటీ సభ్యులు బుధవారం పరిశీలించారు. డ్యాం క్రస్ట్‌గేట్లు అధ్వానంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో కృష్ణ రివర్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు బీఎం రాయ్‌పూర్, ఎస్ఈ వెంకట రమణారెడ్డి ఇతర అధికారులు గేట్లు, కంట్రోల్ గది, కండలేరు, ఉత్తర, దక్షిణ కాలువ గేట్ల పటిష్టతను పరిశీలించారు. నీటి నిల్వ, సరఫరా వివరాలు స్థానిక ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వేలూరు కేశవ చౌదరి, ఈఈ, దశరథ రామిరెడ్డి జేఈలో పాల్గొన్నారు. కాగా, సోమశిల జలాశయంలో బుధవారం నాటికి 56.030 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డెల్టాకు 1,150, ఉత్తర కాలువకు 550, దక్షిణ కాలువకు 350, కండలేరుకు 200 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

లింగసముద్రం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం లింగసముద్రంలో ఆ పార్టీ మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ నాయకులు, సర్పంచులు డి మల్లికార్జున, పులి రాఘవులు, కోఆప్షన్ సభ్యులు షేక్ షఫి, జి చెంచురామయ్య, ఎంపీటీసీ దగ్గు వెంకటేశ్వర్లు, జి మహేంద్ర, కె ప్రసాద్, చీమల శ్రీనివాసులు, కె పోతులూరయ్య తదితరులు పాల్గొన్నారు.

బుడంగుంటలో సమస్యల తిష్ఠ!

- పూడికతీతకు నోచుకోని మురుగు నీటి కాలువలు
- కుళాయిల్లో మొక్కుబడిగా మంచినీటి సరఫరా
- ప్రజలకు తప్పని ఇక్కట్లు

కావలి రూరల్, మార్చి 12(ఆంధ్రజ్యోతి): కావలి పట్టణ పరిధిలోని బుడంగుంట కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణానికి కూతవేటు దూరంలో పేదలు నివశించే ఈ కాలనీలో ఏళ్ల తరబడి మురుగు నీటి కాలువలు పూడికతీతకు నోచుకోక పోవడంతో కాలువలు మట్టి, పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. దీంతో మురుగు నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వేసవి రాక ముందే నీళ్ల కష్టాలు తప్ప డం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో కుళా యిలు ఏర్పాటు చేసినప్పటికి రోజు మార్చి రోజు అరకొరగా నీటి సరఫరా జరుగుతుండడం, ఒక్కో ఇంటికి 10 బిందెలు కూడా నీరు రాకపోవడంతో కుళాయిల వద్ద మహిళలు నిత్యం గొడవలు పడుతున్నారు. వేసవి రాకముందే తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందని అధికారులు, పాలకులు స్పందించి కాలనీలో ఇబ్బందులు తొలగించటంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



పిచ్చి మొక్కలతో కనిపించని మురుగునీటి కాలువ



తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరీక్షిస్తున్న మహిళలు

కాలువలు పూడి పోయాయి

నివాసాలల్లోని మురుగు నీరు పోయేందుకు మార్గం లేదు. ఏడాదికి ఒక్కసారి కూడా కాలువలు పూడిక తీత చేపట్టక పోవటంతో కాలువలు పూడి పోయాయి. వీధులు కూడా శుభ్రపర్చక పోవటంతో కాలనీలో చెత్తాచెదారాలతో కంపుకొడుతున్నాయి.



- దేవరకొండ పద్మమ్మ

నీటి కోసం కొట్టుకుంటున్నారు

కాలనీలోని కుళాయిల్లో అర కొరగా తాగునీటి సరఫరా జరుగు తుంది. ఒక్కో ఇంటికి 10 బిందెలు కూడా రాకపోవటంతో పాటు కుళాయిల్లో నీరు సన్నగా వస్తుండటంతో గంటల కొద్ది కుళాయిల వద్ద నిరీక్షించాల్సి వస్తుంది. దీని కోసం మహిళలు కొట్టుకుంటున్నారు.



- మల్లవరపు భవాని

జమ్మలపాలెం నుడా లేఔట్‌లో అదనపు భూసేకరణ

- కావలి ఆర్డీవో వంశీకృష్ణ

జలదంకి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని జమ్మలపాలెం నుడా ఎంఐజీ లేఔట్ విస్తరణలో భాగంగా అదనపు భూసేకరణ చేయనున్నట్లు కావలి ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. ఈ భూసేకరణకు సంబంధించి బుదవారం ఆయన స్థానిక తహసీల్దారు కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమీక్షించారు. అనంతరం గతంలో ఇదే లేఔట్‌కు భూసేకరణ చేయగా పలు కారణాలతో 23మంది లబ్ధిదారులకు భూపరిహారం అందక పోవడంపై చర్చించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరుపున జమ్మలపాలెం మాజీసర్పంచు నక్కా మాధవరావు పలు సమస్యలను ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ గతంలో నుడా లేఔట్‌లో భూములు కోల్పోయిన భూయజమానులకు కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరింపజేసి పరిహారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దారు ప్రమీల, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కావలి ఆర్డీవో వంశీకృష్ణ

రాళ్లపాడు ప్రాజెక్టు కార్యాలయాలు ఎప్పుడు తెరుచుకుంటాయో!

- పిచ్చిమొక్కలతో నిండిన కార్యాలయ ఆవరణ

లింగసముద్రం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రాళ్లపాడు ప్రాజెక్టుకు చెందిన కార్యాలయాలు అప్పుడప్పుడు మాత్రమే తెరుచుకుంటున్నాయని, కార్యాలయ ఆవరణ పిచ్చిమొక్కలతో నిండిపోయినా పట్టించుకునే నాథుడే లేడన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెంట్రాల పంచాయతీలో రాళ్లపాడు క్వార్టర్స్ వద్ద శిథిలస్థితిలో ఉన్న ప్రాజెక్టు సబ్ డివిజన్-1, సబ్ డివిజన్-2 కార్యాలయాలను తొలగించి, అధికారులు, 2012వ సంవత్సరంలో జైకా నిధులతో నూతన భవనాలను నిర్మించారు. ఈ కార్యాలయాలలో జూనియర్ అసిస్టెంట్, అటెండరు విధులు నిర్వహిం చాల్సి ఉంది. మొదట్లో వీరు విధులకు సక్రమంగా హాజరయ్యే వారు. అయితే రాను రాను ఈ కార్యాల యాలకు సిబ్బంది రావడమే మానేశారు. అప్పుడప్పుడు జూనియర్ అసిస్టెంటు వచ్చి వెళుతున్నారు. వీరు ఎక్కువగా కందుకూరు ఇరిగేషన్ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. కాగా, కార్యాలయం ఆవరణ పిచ్చిమొక్కలతో నిండి పోయిందని అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మూతపడి ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టు కార్యాలయం

స్వర్ణాంధ్ర - 2047

ప్రణాళిక తయారీపై శ్రద్ధ పెట్టండి

• వర్క్‌షాప్‌లో కలెక్టర్ ఆనంద్



వర్క్‌షాపులో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

నెల్లూరు (హరనాథపురం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : స్వర్ణాంధ్ర - 2047 ప్రణాళిక తయారీలో ప్రత్యేక అధికారులు అత్యంత శ్రద్ధ తీసుకోవా లని కలెక్టర్ ఓ ఆనంద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తిక్కన భవన్‌లో స్వర్ణాంధ్ర -2047 యాక్షన్ ప్లాన్‌ను నియోజకవర్గ స్థాయిలో తయారు చేసేందుకు సీపీవో నరసింహులు ఆధ్వర్యంలో వర్క్ షాపు జరిగింది. ఇందులో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 15 శాతం వృద్ధి లక్ష్యాన్ని సాధించేలా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, ఆనందం, సంపద సృష్టితో పాటు స్థిరమైన వృద్ధి రేటే లక్ష్యమని చెప్పారు. నియోజక వర్గానికి ప్రత్యేకంగా అధికారుల వ్యవస్థ లేనందున మండల, జిల్లా స్థాయి విజన్ ప్లాన్ రూపొం దించినట్లుగానే నియోజక వర్గాలకూ ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. ముఖ్యంగా మౌలిక వసతుల అభివృద్ధిలో భాగం గా ప్రాంతీయ రహదారుల విస్తరణ, రవాణా వ్యవస్థ మెరుగు దల, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన నీరు అందించడం, గ్రామీ ణ, పట్టణ విద్యుత్ సరఫరా మెరుగుపర్చడం, వంద శాతం విద్యుద్దీకరణ లక్ష్యంగా ఉండాలన్నారు. స్థానిక పరిశ్రమలను, ఎంఎస్‌ఎంఈ లను ప్రోత్సహించాల న్నారు. ప్రతి గ్రామంలో పాఠశా లలు, స్మార్ట్ క్లాసులు, డిజిట ల్ విద్య, ఈలెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటర్నే షనల్ స్థాయిలో పరిశో ధన సంస్థల ఏర్పాటును ప్రోత్సహించా లని దిశానిర్దేశం చేశారు. ఈ వర్క్ షాపులో నెల్లూరు మున్సిపల్ కమి షనర్ సూర్యతేజ, నెల్లూరు, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు అనూష, పావని, వంశీకృష్ణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్టాటిస్టికల్, సర్వే సొసైటీని ప్రారంభించిన కలెక్టర్

నెల్లూరు (హరనాథపురం), (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్ ఆవరణలోని గోల్డెన్ జూబ్లీ హాల్లో బుధవారం నెల్లూరు జిల్లా రెవెన్యూ, స్టాటిస్టికల్, సర్వే ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్‌ను కలెక్టర్ ఓ ఆనంద్ ప్రారంభించారు. కార్యక్ర మంలో డీఆర్వో ఉదయభాస్కర్‌రావు, సొసైటీ అధ్యక్షుడు చొప్పా రవీంద్ర బాబు, గౌరవ సలహాదారు దూబగుంట మధుసూదన శర్మ, కార్యదర్శి శేషయ్య, కోశాధికారి ఆర్ శ్రీనివాసులు, డైరెక్టర్ వై నాగశేఖర్, శ్యామ్ కుమార్, సూర్యనారాయణ, జయజయరావు, సతీష్‌కుమార్, ఈశ్వరమ్మ, రిటైర్డ్ రెవెన్యూ, స్టాటిస్టిక్స్ సర్వే ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాచలం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో బుధవారం జరిగిన బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు 72 మంది గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలకు 965 మంది విద్యార్థులకు 893 మంది హాజరయ్యారని పేర్కొన్నారు.

బీఈడీ పరీక్షలకు 72 మంది గైర్హాజరు

డిగ్రీ పరీక్షలకు 449 మంది..

విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలో బుధవారం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్, 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలకు 449 మంది గైర్హాజరైనట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వాహణాధికారి డాక్టర్ ఆర్ మధుమతి తెలిపారు. ఉదయం జరిగిన డిగ్రీ 6వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలకు 55 మందికి గాను 47 మంది హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. మధ్యాహ్నం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలకు 7,573 మంది విద్యార్థులకు 7132 మంది హాజరు కాగా 441 మంది గైర్హాజరయ్యారన్నారు.

తాళం వేసిన ఇంట్లో పట్టపగలు చోరీ

• 25 సవర్ల బంగారం, రూ.30వేల అపహరణ

కావలి రూరల్, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): కావలి పట్టణం తుమ్మల పెంట రోడ్డులోని ఒక లేఅవుట్‌లో తాళం వేసిన ఇంట్లో పట్టపగలు దుండగుడు జొరబడి చోరీకి పాల్పడ్డారు. బాధితులు, పోలీసుల కథనం మేరకు... ఈ లేఅవుట్‌లో నివాసం ఉండే తన్నీరు వసంతరావు గుడ్లూరు మండలం చినలాటరపీ పాఠశాలలో ఉపాధ్యాయుడు, ఆయన సతీమణి అంజనీదేవి బోగోలు మండలం జువ్వలదిన్నెలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. బుధవారం ఉదయం 8 గంటల కు ఇద్దరూ ఇంటికి తాళం వేసుకుని పాఠశాలలకు వెళ్లారు. 10 గంటల ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి పక్క ఇంట్లో నివాసముండే ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ఇంటి గోడ దూకిపోతుండటం గుర్తించిన స్థానికులు అతనిని వెంబడించడంతో దుండగుడు పరార య్యాడు. ఈ విషయాన్ని స్థానికులు ప్రవీణ్ కుమార్‌కు తెలపడంతో వెంటనే ఆయన పాఠశాల నుంచి వచ్చి ఇంటి పరిసరాలు పరిశీలించుకుని తమ ఇంటి పక్కనే ఉన్న వసంతరావు ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి బాధితులకు సమాచారం ఇచ్చారు. వారు పాఠశాల నుంచి వచ్చి చూసుకోగా ఇంటి మెయిన్ డోర్ పక్కన ఉన్న సర్వీస్ డోర్, దాని గ్రిల్ తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవే శించిన దుండగుడు బెడ్ రూంలో బీరువా పగలగొట్టి 25 సవర్ల బంగారు ఆభరణాలతో పాటు, రూ.30 వేల అపహరించుకు పోయినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీ సులకు ఫిర్యాదు చేయగా 1వ పట్టణ ఎస్‌ఐ సుమన్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నెల్లూరు నుంచి క్లూస్ టీం బృందం వచ్చి వేలిము ద్రలు సేకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీఎస్‌యూ పీజీ కళాశాలలో విచారణ వాయిదా

కావలిటౌన్, (ఆంధ్రజ్యోతి): విక్రమ సింహపురి యూనివర్శిటీ కావలి పీజీ క ళాశాలలో చోటుచేసుకున్న పలు సంఘటనలకు సంబంధించిన ఆరోపణలపై బుధవారం జరగాల్సిన త్రిసభ్య కమిటీ విచారణ వాయిదా పడింది. కమిటీ సభ్యులు అందుబాటులో లేనందున విచారణ వాయిదా వేశారు. వారం రోజుల్లో యూనివర్శిటీ అధికారులు విచారణ తేదీని ప్రకటిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనండి

• కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(విద్య), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో యువత పాల్గొనాలని కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం యూత్ పార్లమెంట్‌కు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. 18 నుంచి 25 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు మైభారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. భారత్‌పై మీ ఆలోచనలు ఏమిటో ఒక నిమిషం వీడియోను చిత్రీకరించి యూత్‌పార్లమెంట్ నెల్లూరు నోడల్ డిస్ట్రిక్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 150 మందిని ఎంపికచేసి జిల్లా స్థాయిలో మౌఖికంగా వన్ నేషన్ - వన్ ఎలక్షన్ అనే అంశంపై మాట్లాడే అవకాశం కల్పిస్తారని చెప్పారు. వారిలో పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర యూత్ పార్లమెంట్‌కు పంపిస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన ముగ్గురిని జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ్‌శంకర్ అల్లం, ఎన్‌వైకే యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ మహేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింహపురి ప్రీమియం లీగ్‌కు సన్నాహాలు

• 20న క్రీడాకారుల వేలం

నెల్లూరు(విద్య), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, నెల్లూరు జిల్లా క్రికెట్ సంఘం సహకారంతో సింహపురి ప్రీమియర్ లీగ్ టీ-20 క్రికెట్ నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు టోర్నీ నిర్వాహ కుడు వంశీధర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుజ బుజ నెల్లూరులోని సీఏప క్రీడామైదానంలో ఏప్రిల్ 2 నుంచి 12వతేదీ వరకు జరిగే ఈ టోర్నీకి సంబంధించి జిల్లాలో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఔత్సాహికులైన యువతను మరిం త ప్రోత్సహించేందుకు, వారిలోని క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టోర్నీ ఎంతో ఉప యోగ పడుతుందని తెలిపారు. ఈ నెల 16వతేదీన సీఏప క్రికెట్ మైదానంలో ఉదయం 9 గంటలకు నెట్స్ ఎంపికలు జరుగుతాయని, 16 నుంచి 30 ఏళ్లలోపు యువత హాజరుకావచ్చని పేర్కొన్నారు. వారిలో ప్రతిభ చూపిన వారి జాబితాతో ఈనెల 20న వేలం నిర్వహిస్తారని, క్రీడాకారులను ఆయా జట్ల నిర్వా హకులు కొనుగోలు చేస్తారని తెలిపారు.

ధాన్యాన్ని మద్దతు ధరకు విక్రయించుకోండి

• కొనుగోలు కేంద్రం పరిశీలించిన కలెక్టర్ ఆనంద్



రేబాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ ఆనంద్

బుచ్చిరెడ్డిపాళెం, మార్చి 12 (ఆంధ్రజ్యోతి): రైతులు తమ ధాన్యాన్ని దళారులు, మిల్లర్లకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. బుధవారం ఆయన మండలం లోని రేబాల రైతు సేవా కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎదైనా సమస్యలుంటే కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయశాఖ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, సివిల్ సప్లైస్ అధికారులు, తహసీల్దారు, కోఆపరేటివ్ అధికారులను సంప్రదిస్తే పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లా లోని 38 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసి ధాన్యం సేకరిస్తున్నట్లు తెలిపారు. పలు చోట్ల ఎదురవుతున్న చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రైతాంగానికి 24 గంటల్లో నగదు బ్యాంకు ఖాతాకు జమ చేస్తున్నట్లు తెలిపారు. కాగా రైతుల అభ్యర్థన మేరకు జీపీఎస్ లేని వాహ నాలు తెచ్చుకున్నా వాటి ద్వారానే మిల్లుకు ధాన్యం రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల అధికారులను ఆదేశించారు. అనంతరం ఇస్కపాళెం రెవెన్యూ పరిదిలోని ఇస్కపాళెం పల్లాప్రోలు గ్రామ పరిధిలో చేపడుతున్న రీసర్వేని పరిశీలించారు. రీ సర్వేలో, సాదా బైనామాలో ఉన్న సమస్య లపై ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే తక్షణం పరిష్కరించాలని తహసీల్దార్‌కు సూచించారు. కలెక్టర్ వెంట డీసీవో గురప్ప, సివిల్ సప్లైస్ డీఎం అర్జున్‌రావు, పౌర సంబంధాల శాఖ డీడీ సదారావు, తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే ఏడీ నాగశేఖర్, డిప్యూటి సర్వే ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి, మండల వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, వవ్వేరు, బుచ్చి బ్యాంకుల సీఈవోలు ఎం.శ్రీనివాసులు, సురేష్‌రెడ్డి, మండల సర్వేయర్ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ హక్కుల రక్షణకు కృషి

• పశుసంవర్ధక శాఖ జేడీ రమేష్ నాయక్



జేడీ రమేష్ నాయక్‌ను సన్మానించి అభినందిస్తున్న పశువైద్య అధికారుల సంఘం నాయకులు

నెల్లూరు(వ్యవసాయం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు కల్పించిన హక్కులను కాపాడేందుకు తనవంతు కృషి చేస్తానని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కే రమేష్ నాయక్ పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా ఆఫీసర్స్ విభాగం నుంచి ఎన్నికైన సందర్భంగా జేడీని పశువైద్య అధికారుల సంఘం నాయకులు ఆయన కార్యాలయంలో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆ శాఖ డీడీలు ఎం నాగమణి, టీ సోమయ్య, కోవూరు డీఎల్‌డీఏ కార్యనిర్వహణాధికారి డీ శ్రీనివాసరావు, నెల్లూరు, తిరుపతి జిల్లాల పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులు ప్రసాద్, కృష్ణారావు, గజిటెడ్ ఆఫీసర్స్ నాయకుడు తిరుమలేశ్ పాల్గొన్నారు.



తవ్వకం అనంతరం పసుపు గొమ్ములను ఏరుతున్న కూలీలు

పసుపు.. పరేషాన్!

• తెగుళ్ల విజృంభణ.. దిగుబడిపై ప్రభావం
• గతేడాదికంటే సగానికి పడిపోయిన ధర
• లబోదిబోమంటున్న సాగుదారులు

భూమిలో విత్తనం వేసేటప్పుడు రైతు ఎన్నో కలలుకంటాడు. మొలకెత్తినప్పటి నుంచి పైరును కంటికి రెప్పలా కాపాడుకుంటాడు. అతివృష్టి, అనావృష్టి, చీడపీడల నుంచి పంటను కాపాడుకున్నా చివరకు ఆశించిన స్థాయిలో దిగుబడి, ధర ఉండదు. పసుపు రైతుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. గతేడాది దిగుబడి, ధర రికార్డుస్థాయిలో ఉండగా ఈ ఏడాది తలకిందుల య్యింది. కనీసం పెట్టుబడులు కూడా అందుతాయో లేదోనన్న దిగులు సాగుదారుల్లో నెలకొంది.

- ఉదయగిరి, (ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఎక్కడాలేని విధంగా ఉదయగిరి మండలంలో ఐదు దశాబ్దాల నుంచి రైతులు పసుపును సాగు చేస్తున్నారు. అలాగే వరికుంటపాడు, సీతారామపురం, వింజమూరు, అనంతసాగరం, ఇందుకూరుపేట తదితర మండలాల్లోనూ పసుపు సాగులో ఉంది. గతేడాది పసుపు ధర రికార్డు స్థాయిలో పలకడంతో ఈ ఏడాది సాగు మానిన రైతులు సైతం పంట సాగు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600 ఎకరాల్లో పసుపు సాగు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. తొమ్మిది నెలల కాలం కలిగిన ఎకరా పసుపు సాగుకు దున్నకం, ఎరు వులు, విత్తనం, ఇతరత్రా ఖర్చులు కలిపి సుమారు రూ.1.5 లక్షల ఖర్చువుతుందని రైతులు తెలుపుతున్నారు.

• దిగజారిన ధర, దిగుబడి

గత కొన్నేళ్లుగా మార్కెట్‌లో పసుపు దిగుబడులకు ఆశించిన ధరలు లేవు. గతేడాది రికార్డుస్థాయిలో క్వింటం పసుపు ధర రూ.15 వేలు పలి కింది. అయితే ఈ ఏడాది క్వింటం రూ.8-9 వేలకు దిగజారింది. దీనికి తోడు పంట కు దుంపకుళ్ల తెగులు విజృంభించడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరాకు 35 నుంచి 40 క్వింటాళ్ల దిగు బడి రావాల్సి ఉండగా 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తోందని రైతులు వాపోతున్నారు. ఈ దిగుబడి, ధరతో తీవ్ర నష్టం వాటి ల్లుతుందని రైతులు వాపో తున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో పసుపు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవా లని రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

పెట్టుబడులు కూడా కష్టమే



పసుపు పంటకు దుంపకుళ్ల తెగులు సోకడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపింది. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. కొంతమంది రైతులకు అదీ కూడా లేదు. గతేడాది క్వింటం పసుపు రూ.15 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.8 వేలు పలుకుతోంది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడులు కూడా రావు. ప్రభుత్వం స్పందించి పసుపు రైతులను ఆదుకోవాలి.

- కాకు వెంకటయ్య, రైతు, కృష్ణారెడ్డిపల్లి

మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తే చర్యలు

• ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో ఆర్‌జేడీ తనిఖీ



విద్యాశాఖ అధికారులతో సమావేశమైన గుంటూరు ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి

కావలి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని గుంటూరు ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి హెచ్చరించారు. కావలి పట్టణంలో జరుగుతున్న 5 పరీక్ష కేంద్రాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'అంతా ఓపెనే' అనే శీర్షికతో కావలిలో ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరుగుతున్న విషయం సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఆర్‌జేడీ కావలిలో తనిఖీలు చేపట్టారు. మాస్ కాపీయింగ్‌పై జిల్లా విద్యాశాఖాధికారి, స్థానిక విద్యాశాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పరీక్ష కేంద్రాల్లో సహజంగా ఉన్న సిటింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు కాకుండా అదనంగా స్థానికేతర అధికారులతో మరో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను బుధవారం నియమించారు. కావలి మండల ఉపవిద్యాశాఖాధికారి హరిప్రసాద్ డివిజన్‌లోని మరో నలుగురు ఎంఈవోలతో కలిపి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించేలా ఫైవ్ మ్యాన్ కమిటీని ఏర్పాటు చేశారు. కాగా బుధవారం ఆర్జేడీ కావలికి వస్తున్నారనే సమాచారం రావటంతో పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ముందుగా అప్రమత్తమయ్యారు. ముందుగా ఆయన ఆర్‌జేడీ ఉపవిద్యాశాఖా ధికారి కార్యాలయంలో ఉపవిద్యాశాఖాధికారి హరిప్రసాద్, ఎంఈవోలు గోవిందయ్య, వెంకటసుబ్బయ్యలతో సమావేశమయ్యారు. విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని చెప్పారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఎవరినీ వదిలేది లేదని హెచ్చరించారు.

'క్షయ' లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలి

• జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి



మాట్లాడుతున్న అదనపు జిల్లా వైద్యాధికారి ఖాదర్‌వలి

నెల్లూరు (వైద్యం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్షయవ్యాధి కేసుల గుర్తింపు, చికిత్స లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి ఆదేశించారు. బుధవారం ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల, నారాయణ వైద్య కళాశాలల్లో క్షయవ్యాధిపై కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. క్షయ వ్యాధిని పూర్తిగా నివారించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం అనేక సూచనలు చేసిందని, వాటిని తప్పక పాటించాలని తెలిపారు.

కిడ్నీ కలవరం!

• జిల్లాలో 82 వేల మందికిపైగా రోగులు
• 'ఎన్టీఆర్ వైద్యసేవ'తో 10 వేల మందికి డయాలసిస్
• 280కిపైగా కిడ్నీల మార్పిడి
• ఇప్పటికే 50 మంది మృతి
• నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయమే
• నేడు ప్రపంచ కిడ్నీ వ్యాధుల నివారణ దినం

పొదలకూరు మండలం ఊసరపల్లి గ్రామ జనాభాలో 60 శాతం మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులున్నారు. తూర్పుయడవల్లి, సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు, ఏఎస్‌పేట, తదితర మండలాల్లో కూడా వ్యాధిగ్రస్తుల సంఖ్య ఎక్కువే. నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండడంతో ఈ వ్యాధి ప్రబలుతోంది. ఫ్లోరిన్ కారణంగా నొప్పులు ఎక్కువగా ఉండటం, వాటి నివారణకు పెయిన్ కిల్లర్లు వాడటం, అవి కిడ్నీపై ప్రభావం చూపడంతో మూత్రపిండ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. ఫ్లోరైడ్ బాధితులే కాకుండా ఎవరూ కూడా వైద్యుల సూచనలేకుండా పెయిన్ కిల్లర్లు వాడొద్దని నిపుణులు సూచిస్తున్నారు.



నెల్లూరు (వైద్యం), మార్చి 12 (ఆంధ్రజ్యోతి) : మూత్రపిండాల వ్యాధులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత ఆహారపు అలవాట్లతోపాటు జీవనశైలిలో వస్తున్న అనేక మార్పుల వల్ల ఎంతో మంది కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారు. అవగాహన లేకపోవడం, ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో 82 వేలకు మందికిపైగా వ్యాధిగ్రస్తులు ఉన్నారు. వీరిలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా ఏటా 10 వేల మంది వరకు డయాలసిస్ చేయించుకుంటు న్నారు. ఆ పథకం కిందకు రాని మరో 3వేల మందికిపైగా రోగులు కూడా డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇదిలా ఉంటే రెండు కిడ్నీలు చెడిపోయి 50 మందికి వరకు మృత్యువాత పడ్డారు. చిన్నారుల్లోనూ 10 శాతం మంది కిడ్నీ వ్యాధులకు గురికావడం ఆందోళన కలిగించే అంశం. ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కిడ్నీ ఫౌండేషన్ ఏటా మార్చి 13వ తేదీన ప్రపంచ కిడ్నీవ్యాధుల నివారణ దినంగా జరుపుకోవాలని తీర్మానించింది.

• షుగర్.. బీపీ

మధుమేహం, రక్తపోటు కూడా కిడ్నీ వ్యాధులకు కారణమని వైద్యులు చెబుతున్నారు. అధిక చక్కెర శాతం కారణంగా మూత్రపిండాల్లో రక్తం వడపోత సామర్థ్యం తగ్గిపోతుందని, అలాగే ప్రొటీన్ల సంఖ్య విపరీతంగా తగ్గిపోయి క్రమేపి కిడ్నీలు విఫలమవుతాయని హెచ్చరిస్తున్నారు. మొత్తం వ్యాధిగ్రస్తుల్లో 40 శాతం మంది షుగర్, 30 శాతం మంది బీపీ వల్ల కిడ్నీ వ్యాధులకు గురవుతున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక వంశపారం పర్య కారణాలు, ఊబకాయం వల్ల కూడా కొందరు ఈ వ్యాధికి గురవుతున్నారు.



జీజీహెచ్‌లో కిడ్నీ డయాలసిస్ చేయించుకుంటున్న రోగులు

280 మందికి కిడ్నీ మార్పిడి

జిల్లాలో 280కి కిడ్నీల మార్పిడి చికిత్సలు జరిగాయి. నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, అపోలో‌తి, కిమ్స్, మెడికవర్ వంటి ఆసుపత్రుల్లో ఈ చికిత్సలు జరుగుతున్నాయి. కాగా, హృద్రోగుల్లో 40 శాతం మందికి కిడ్నీలు చెడిపోయే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. పూర్తిగా కిడ్నీ వ్యాధిని నివారించినా 10, 12 ఏళ్ల తరువాత మరలా వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా తప్పని సరిగా ఆరు నెలలకొకసారి చికిత్సలు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

ఇంటర్ పరీక్షలకు 23,907 మంది హాజరు

నెల్లూరు (విద్య), మార్చి 12 (ఆంధ్ర జ్యోతి) : ఇంటర్మీడి యట్ పరీక్షల్లో భాగంగా బుధ వారం ద్వితీయ సంవత్సరం విద్యా ర్థులకు ఫిజిక్స్-2, ఎకనామిక్స్-2, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 23,907 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆర్‌ఐవో డాక్టర్ ఏ శ్రీనివాసులు ఆరు, డీవీఈవో రెండు, డీఈసీ ఐదు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ 31 కేంద్రాలను పరిశీలించాయి.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	97
లేయర్ లైవ్	90
స్కిన్ చికెన్	180
స్కిన్‌లెస్	200
లేయర్	153

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.8307
వెండి కిలో ధర	రూ. 100,700
వెండి ఒక గ్రాము	రూ.103.70